WWW.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం, మార్చి 19, 2025 | సంపుటి - 21 | సంచిక 182 | వెల - 7 | పేజీలు -12 + 8

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## బీజేపీ నియంతృత్వ పోకడలను ప్రతిఘటించండి

### దక్షిణాదిపై బలవంతంగా హిందీని రుద్దుతున్న కేంద్రం

- యూజీసీ నూతన నిబంధనల రద్దు కోసం పోరాడండి
- హిందూదేశం ఏర్పాటుకు వ్యతిరేకంగా విశాల ప్రజా ఉద్యమాన్ని నిర్మించండి

వివరాలు 2లో..



## భౌవా సినిమాతో ప్రజల్లో ఆగ్రహావేశాలు

- చరిత్ర తెలుసుకోవడంతో ఔరంగజేబుపై ఆక్రోశం
- మహారాష్ట్ర అల్లర్లపై సీఎం దేవేంద్ర ఫడ్నవీస్
- ఔరంగ్ సమాధి తొలగింపునకు ప్రజల డిమాండ్
- నాగపూర్‌లో హింసాత్మక ఘటనలు
- పలు ప్రాంతాల్లో కర్ఫ్యూ అమలు

2



**ముంబై,మార్చి18(నినాదం):** నాగ్‌పూర్ అల్లర్ల, హింస నేపథ్యంలో మహారాష్ట్ర అసెంబ్లీలో 'ఛావా' సినిమాపై సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ కీలక వ్యాఖ్యలు చేశారు. మరాఠా ఛత్రపతి శంభాజీ మహారాజ్ చరిత్ర తెరపైకి వచ్చిందని, ఇది మొఘల్ పాలకుడు ఔరంగజేబుపై ఆగ్రహాన్ని రేకెత్తించిందని ఆయన అన్నారు. సోమవారం రాత్రి నాగ్‌పూర్‌లో జరిగిన అల్లర్ల నేపథ్యంలో అసెంబ్లీలో మాట్లాడుతూ, ఫడ్నవీస్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఛావా సినిమాను తాను నిందించాలని అనుకోవడం లేదని, ఛావా ఛత్రపతి శంభాజీ మహారాజ్ చరిత్రను ప్రజల ముందుకు తీసుకువచ్చిందని, దీంతో ప్రజల మనోభావాలు రగిలిపోయాయని చెప్పారు.

## నేడు అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న భట్టి

### అంతకు ముందే కేబినేట్‌లో చర్చించి ఆమోదం

2



**హైదరాబాద్,మార్చి18(నినాదం):** తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం.. 2025–26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను బుధవారం శాసనసభలో ప్రవేశపెట్టనుంది. రాష్ట్ర ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క శాసనసభలో బుధవారం ఉదయం 11.14 గంటలకు ప్రవేశపెట్టనున్నారు. బడ్జెట్‌ను ముందుగా కేబినేట్ ఆమోదించాల్సి ఉంటుంది.

# ఎస్సీ వర్గీకరణ బిల్లుకు శాసనసభ ఆమోదం

- ఆదినుంచి దళితులకు అండగా నిలిచింది మేమే...
- ముందు వరసలో నిలిపిందీ కాంగ్రెస్ పార్టీయే
- ఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చలో సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, మార్చి18(నినాదం):** ఎస్సీ వర్గీకరణ బిల్లుకు తెలంగాణ శాసనసభ ఆమోదం తెలిపింది. స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి దళితులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటోందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. పార్టీలో, ప్రభుత్వంలో ఎస్సీలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నో అవకాశాలు ఇచ్చిందన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. బాబూ జగ్జీవన్‌రామ్‌కు కేంద్రంలో వివిధ శాఖల బాధ్యతలు అప్పగించి గౌరవించింది. దేశంలోనే తొలి సారిగా ఎస్సీ వ్యక్తి దామోదరం సంజీవయ్యను సీఎంగా చేసింది..

▸▸తరువాయి 2లో

'స్వాతంత్య్ర వచ్చినప్పటినుంచి కాంగ్రెస్ పార్టీ దళితులకు అండగా ఉంటోంది. దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం జరుగుతోంది. ఎంతో మంది ప్రాణాలు అర్పించారు. బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించిన సభ్యులకు నా కృతజ్ఞతలు. నేను ముఖ్యమంత్రిగా ఉండగానే సమస్య పరిష్కారం కావటం సంతోషం' అని ఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

## భూములిచ్చిన మాకు.. కాలుష్యాన్ని రిటర్న్ గిఫ్టుగా ఇస్తారా

### ఉపాదిలడిగితే ఎన్టీపీసీ కాలం వెల్లదీస్తోంది

- ప్రభావిత మల్యాలపల్లికి న్యాయంచేయాలి
- లేకుంటే ప్రజాక్షేత్రంలో తేల్చుకుంటాం
- మాజీ కార్పొరేటర్ కోదాటి ప్రవీణ్



**పెద్దపల్లి /గోదావరిఖని మార్చి 18 (నినాదం):** సంస్థ నిర్మాణానికి తాము ప్రాణంగా భావించే భూములిస్తే రిటర్న్ గిఫ్టుగా కాలుష్యాన్నిస్తారా అని రామగుండం నగర మాజీ కార్పోరేటర్, బిజేపీ నేత కోదాటి ప్రవీణ్ ప్రశ్నించారు. దేశానికి వెలుగునిచ్చే కంపనీకదా సహకరిస్తే తమ బ్రతుకుల్ని బూడిదపాలు చేసారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మల్యాలపల్లి గ్రామంలో ఎన్టీపిసి వెదజల్లుతున్న కాలుష్యాన్ని వ్యతిరేకిస్తూ మంగళవారం బూడిద చెరువు గేటువద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ ప్రభావిత ప్రాంతాల వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించకుండా ఎన్టీపీసీ కాలం వెల్లదీస్తున్నదని ఆరోపించారు. సంస్థ ఒంటెద్దు వైఖరిపై న్యాయ క్షేత్రంలో పోరాడుతామని హెచ్చరించారు. ప్రభావిత గ్రామమైన మల్యాలపల్లికి న్యాయం చేయకుంటే ప్రజాక్షేత్రంలో ఉద్యమాల ద్వారా తేల్చుకుందామని ప్రవీణ్ సవాలు విసిరారు. మేకలు, గొర్రెలు, బర్రెలు తినడానికి కనీసం గడ్డి కూడా లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మల్యాలపల్లి గ్రామ ప్రజలు రోజు అన్నంతో పాటుగా బూడిద బుక్కుతున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో రాము,సంతోష్,విజయ్, రాహుల్ వేణు, మల్లెలపల్లి పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## చిన్నచిన్న కేసుల్లో బెయిల్ నిరాకరణలు

- ట్రయల్ కోర్టుల తీరుపై సుప్రీం అసహనం
- ప్రజాస్వామ్యంలో పోలీస్ రాజ్యం కారాదని వ్యాఖ్య

2



**న్యూఢిల్లీ, నినాదం:** ట్రయిల్ కోర్టుల తీరుపై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తంచేసింది. చాలా సాధారణ కేసుల్లో దర్యాప్తు పూర్తయినప్పటికీ బెయిల్ పిటిషన్లను తిరస్కరించడాన్ని అత్యున్నత న్యాయస్థానం తప్పు బట్టింది. ప్రజాస్వామ్య దేశం పోలీసుల రాజ్యంలా పని చేయకూడదని హితవు పలికింది. ఒక చిన్న కేసులో బెయిల్ కోసం దాఖలైన పిటిషన్ విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. ఒక ప్రజాస్వామ్య దేశం పోలీసుల రాజ్యంలా పని చేయకూడదు.

## కేఆర్‌ఎంబీకి కృష్ణానది ప్రాజెక్టుల అప్పగింత

- ఏపీ, తెలంగాణ పిటిషన్లపై సుప్రీం విచారణ
- రెండు వారాల్లో కౌంటర్ వేయాలని నోటీసులు




**న్యూఢిల్లీ, నినాదం:** కృష్ణానది ప్రాజెక్టులను కేఆర్‌ఎంబీకి అప్పగించాలని కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. 2021లో కేంద్రం జారీ చేసిన నోటిఫికేషన్‌ను తెలంగాణ ప్రభుత్వం సర్వోన్నత న్యాయస్థానంలో సవాల్ చేసింది. మరోవైపు అక్రమంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తూ తెలంగాణ నీటిని వాడుకుంటోందని ఏపీ ప్రభుత్వం సైతం సుప్రీంలో పిటిషన్ దాఖలు చేసింది. తెలంగాణ జారీ చేసిన జీవోను రద్దు చేయాలని పిటిషన్‌లో ఏపీ కోరింది. ఈ మేరకు ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. కేంద్రం ఇచ్చిన పిటిషన్‌పై స్టే ఇవ్వాలని తెలంగాణ మరో పిటిషన్ వేసింది.

▸▸ 2లో

## మూసీ పునరుజ్జీవనంపై వెనకడుగు లేదు

### ఈ ప్రాజెక్టును పూర్తి చేసి తీరుతాం



- పేదల కోసమే ప్రభుత్వం ఆలోచన
- ఎవరికైనా అపోహలుంటే నివృత్తి చేస్తాం
- మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

**హైదరాబాద్, నినాదం:** మూసీ నది పునరుజ్జీవన కార్యక్రమానికి ఎన్ని అడ్డంకులు ఎదురైనా వెనుకడుగు వేసే ప్రసక్తే లేదని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు విషయంలో ఎవరికైనా అపోహలుంటే నివృత్తి చేస్తామని చెప్పారు.

▸▸ 2లో

## రూ.కోటి జరిమానా

### పిటిషనర్ తప్పుదోవ పట్టించినందుకు..

### హైకోర్టు సంచలన తీర్పు

2



**హైదరాబాద్, నినాదం:** తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నగేశ్ భీమపాక సంచలన తీర్పు వెల్లడించారు. హైకోర్టును తప్పుదోవ పట్టించిన పిటిషనర్‌కు రూ.కోటి జరిమానా విధిస్తూ సంచలన తీర్పునిచ్చారు. ప్రభుత్వ భూములకు సంబంధించిన కేసు ఒకటి

## కాంగ్రెస్ ఎప్పుడూ బీసీల వైపే

- రిజర్వేషన్లపై చిత్తశుద్ధితో బిల్లు చేశాం..
- దుర్బుద్ది ఉన్నోళ్లు ఈ సర్వేలో పాల్గొనలేదు
- ఏ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినా కులగణన
- 50% మించొద్దని సుప్రీంకోర్టు చెప్పలేదు.. లెక్కలడిగింది
- 22 న ఢిల్లీ బీసీ సంఘాలు మీటింగ్‌కి రాహుల్ వచ్చేలా ప్రయత్నం చేస్తా
- రాహుల్ గాంధీకి అభినందన సభ పెట్టండి

### బీసీ సంఘాల నేతలతో భేటీలో సీఎం రేవంత్ రెడ్డి



కులగణన చేపట్టి బీసీల లెక్కలు తీసి గత ప్రభుత్వం మాదిరిగా తాము లాకర్లో దాచుకోలేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం అసెంబ్లీ కమిటీ హాలులో బీసీ సంఘాల నాయకులు ముఖ్యమంత్రిని కలిసి ధన్యవాదాలు తెలిపారు. బీసీ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టడంపై సంతోషం వ్యక్తం చేశారు.

**హైదరాబాద్, నినాదం:** సీఎం మాట్లాడుతూ తాము చాలా పకడ్బందీగా కులగణన సర్వే చేపట్టామని అన్నారు. కొంత మంది దుర్బుద్ధి ఉన్నోళ్లు సర్వేలో పాల్గొనలేదని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఏ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినా కులగణన నిర్వహించి.. రిజర్వేషన్లు పెంచుతామని రాహుల్ గాంధీ చెప్పారని, దానిని అమలు చేస్తామని అన్నారు. 50 శాతానికి మించి రిజర్వేషన్ల పెంపు కుదరదని సుప్రీంకోర్టు చెప్పలేదని సీఎం అన్నారు. కులగణనలో తీసిన లెక్కలను అడిగిందని అన్నారు. ఇందుకోసం తాము 8 పేజీల సెల్ఫ్ డిక్లరేషన్ సిద్ధం చేశామని చెప్పారు. బీసీ వర్గాలు ఓట్లు వేయడం వల్లే తాము అధికారంలోకి వచ్చామని వివరించారు. కుల గణన చేసి పూర్తి చేసిన ఫిబ్రవరి 4 ను సోషల్ జస్టిస్ డే గా ప్రకటించామని సీఎం తెలిపారు.

▸▸తరువాయి 2లో

## సునీత విజయాల పట్ల భారత్ గర్విస్తోంది

- నీవు క్షేమంగా తిరిగి రావాలని కోరుకుంటున్నాం
- భారత్‌లో పర్యటించాలని ఆకాంక్షిస్తున్నాం
- సునీతా విలియమ్స్‌కు మోడీ లేఖ



వివరాలు 2లో..

## బీఆర్ఎస్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిపై అట్రాసిటీ కేసు

2



**హైదరాబాద్, నినాదం:** బీఆర్ఎస్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిపై అట్రాసిటీ కేసు నమోదైంది. హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ మీద అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు ఆయనపై ఎస్సీ–ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు ఎల్బీనగర్ పోలీసులు. క్రైమ్ నంబర్ 254/2025, ఎస్సీ/ఎస్టీ యాక్ట్ 1989 కింద కేసు నమోదు చేశారు. కాగా, ఈ వివాదం ప్రోటోకాల్ దగ్గర మొదలైంది. మార్చి 12న మన్సూరాబాద్



## 11 మందిపై క్రిమినల్ కేసులు

- బెట్టింగ్ ఇన్‌ఫ్లూయెన్సర్లపై విచారణ చేసి చర్యలు తీసుకుంటాం
- సోషల్ మీడియా అకౌంట్లను తనిఖీ చేస్తున్నాం
- డీసీపీ విజయ్‌కుమార్

**హైదరాబాద్, నినాదం:** తెలుగు రాష్ట్రాల్లో సెలబ్రిటీలు, యూట్యూబ్ ఇన్‌ఫ్లూయెన్సర్లపై బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేయడంతో హైదరాబాద్ పంజాగుట్ట పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. విష్ణుప్రియ, సుప్రీత, ఇమ్రాన్ ఖాన్ (పరేషన్ బాయ్స్), హర్ష సాయి, రీతూ చౌదరి, టేస్టీ తేజతో సహా మొత్తం 11 మందిపై క్రిమినల్ కేసులు పెట్టారు. కాగా, దీనిపై వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్ తాజాగా మీడియా సమావేశం నిర్వహించి సంచలన విషయాలు వెల్లడించారు.

▸▸ 2లో

## పదేళ్లుగా దేవాదుల నిర్లక్ష్యం

- చర్చలు లేని రోజే కెసిఆర్ వచ్చి వెళతారు
- మామూలు రోజుల్లో సభను ఎదుర్కొనే ధైర్యం లేదు
- దేవాదుల పంపులను ప్రారంభించిన మంత్రులు

2

**వరంగల్, నినాదం:** గత పదేళ్లు దేవాదులను నిర్లక్ష్యం చేశారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. వైఎస్సార్ ఉన్నప్పుడే దేవాదుల ఫేజ్ 1 పూర్తయిందన్నారు. మూడో ఫేజ్ పనులను పూర్తి చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.



# కాంగ్రెస్ ఎప్పుడూ బీసీల వైపే

బీసీ కులగణనపై ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీకి సీనియర్ మంత్రైన ఉత్తమ్ రెడ్డి చైర్మన్ గా, మంత్రి పొన్నమ్ మెంబర్ గా నియమించామని చెప్పారు. అధికారులతో పనిచేయించే నేత కావాలనే ఉత్తమ్ కుమార్ రెడ్డిని చైర్మన్ గా నియమించినట్టు చెప్పారు. డెడికేషన్ కమిషన్ వద్దని అధికారులు చెబితే తాను ఒప్పుకోలేదని, బీసీ సామాజిక వర్గానికి చెందిన బూసాని వెంకటేశ్వరరావును చైర్మన్ గా నియమించినట్టు చెప్పారు. ఈ నెల 22న ఢిల్లీలో జరిగే బీసీ సంఘాల మీటింగ్ కు రాహుల్ గాంధీ వచ్చేలా ప్రయత్నం చేస్తానని సీఎం చెప్పారు. హైదరాబాద్ నుంచి ఢిల్లీ వెళ్లేందుకు ఒక రైలు ఏర్పాటు చేద్దామని, ఆ బాధ్యతను పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ చూస్తారని అన్నారు. రిజర్వేషన్లు పెంపు, జనగణన లో కుల గణన చేయాలని ప్రధాన డిమాండ్ పెట్టాలని అన్నారు. మనం ఒత్తిడి చేయకుంటే బీజేపీ సర్కారు కులగణన చేపట్టబోదని అన్నారు. బీసీ కుల గణను కార్యాచరణలో పెట్టేలా చేసిన ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీకి అభినందన సభ ఏర్పాటు చేయాలని కోరారు. అది సూర్యాపేటనా..? పరేడ్ గ్రౌండా అనేది డిసైడ్ చేయాలని బీసీ సంఘాల నేతలకు చెప్పారు. బీసీ కులగణన చేసిన ముఖ్యమంత్రికి బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ధన్యవాదాలు లెలిపారు. గత సీఎం బీసీలకు ఎన్నో ఇస్తామని ఇవ్వలేదన్నారు. బీసీకి పీసీసీ చీఫ్ పదవి ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ధన్యవాదాలు తెలిపారు. బీసీ ప్రధాని ఈ రిజర్వేషన్లను చట్టం చేస్తారా..? లేదా..? చూద్దామన్నారు. ఢిల్లీ కేంద్రంగా రాష్ట్ర ప్రభుత్వం చేయబోయే పోరాటానికి 29 రాష్ట్రాల బీసీ సంఘాల మద్దతు ఉంటుందని చెప్పారు. రిజర్వేషన్లు ఎప్పుడైనా కాంగ్రెస్ టైంలోనే వచ్చాయని మాజీ ఐఏఎస్ అధికారి చిరంజీవులు అన్నారు. పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కు, మంత్రి పొన్నం ప్రభాకర్ కు బీసీ సమాజం రుణపడి ఉంటుందని చెప్పారు. కేంద్రంతో 9వ షెడ్యూల్ లో రిజర్వేషన్ల పెంపు అంశం చేర్చితే కోర్టుల్లో వివాదాలు రాకుంటుండా ఉంటుందని అన్నారు.

## ఎస్సీ వర్గీకరణ బిల్లుకు శాసనసభ ఆమోదం

కాంగ్రెస్ పార్టీ. ఉమ్మడి రాష్ట్రంలోనూ ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం జరిగింది. దశాబ్దాలుగా సాగిన పోరాటంలో ఎంతో మంది ప్రాణాలు అర్పించారు. 2004లో ఉషా మెహ్రా కమిటీ– వేసి సమస్య పరిష్కరించడానికి కాంగ్రెస్ ప్రయత్నించింది. ఇన్నాళ్లకు నేను సీఎంగా ఉండగానే సమస్య పరిష్కారం కావటం సంతోషకరం. సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన గంటలోపే ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా నిర్ణయం ప్రకటించాం. వెంటనే ఉత్తమ్ నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘం నియమించాం. మంత్రివర్గ ఉపసంఘం సూచన మేరకు షమీమ్ అక్తర్ కమిషన్ నియమించాం. కమిషన్.. ప్రజల నుంచి 8,681 ప్రతిపాదనలు స్వీకరించింది. కమిషన్ నివేదికను ఏ మాత్రం మార్చకుండా ఆమోదించాం. 59 ఎస్సీ ఉప కులాలను 3 గ్రూపులుగా కమిషన్ విభజించింది. 59 కులాలు ఇప్పటివరకు పొందిన ప్రయోజనాల ఆధారంగా కమిషన్ సిఫార్సులు చేసిందని సీఎం వివరించారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించిన సభ్యులకు సీఎం కృతజ్ఞతలు తెలిపారు. దశాబ్దాలుగా జరుగుతున్న ఎస్సీ వర్గీకరణ పోరాటానికి గొప్ప విజయం లభించింది. బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో.. ఎస్సీ సామాజిక వర్గ ఎమ్మెల్యేలు సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్ షమీమ్ అక్తర్ ఏక సభ్య కమిషన్ సిఫార్సు చేసిన ప్రకారమే 3 గ్రూపులతో ఎస్సీ వర్గీకరణ బిల్లును రూపొందించింది. ఎస్సీల్లో అత్యంత వెనుకబడిన 15 కులాలను గ్రూప్ 1లో చేర్చారు. మొత్తం జనాభాలో వీరి జనాభా 3.288గా ఉంది. వీరికి 1 శాతం రిజర్వేషన్ కల్పించనున్నారు. మధ్యస్థంగా లబ్ధిపొందిన 18 కులాలను గ్రూప్ 2లో చేర్చారు. వీరి జనాభా 62.748గా ఉంది. వీరికి 9శాతం రిజర్వేషన్ కల్పించారు. కాస్త మెరుగైన ప్రయోజనాలు పొందిన 26 కులాలను గ్రూప్ 3లో వేశారు. వీరి జనాభా 33.963గా ఉంది. వీరికి 5 శాతం రిజర్వేషన్ కల్పించారు. ఏ,బీ,సీ,డీ, కేటగిరీలుగా ఎస్సీ వర్గీకరణను చేసే అవకాశం లేదని కమిషన్ స్పష్టం చేసింది. ప్రభుత్వం.. కమిషన్ సిఫార్సుతో పాటు– ఎపిరికల్ డేటాను దృష్టిలో పెట్టు–కుని న్యాయపర చిక్కులు రాకుండా ఉండేలా బిల్లును సిద్ధం చేసింది. 2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రంలో ఎస్సీ జనాభా 1,38,78,078. వీరిలో మాదిగలు 67,02,609 ఉండగా.. మాలలు 55,70,244 మంది ఉన్నారు. ఈ లెక్కల ప్రకారం మాలల జనాభా కంటే మాదిగల జనాభా 11.3 లక్షలు ఎక్కువ. ఎస్సీల్లో కేవలం ఈ రెండు కులాల జనాభానే 80 శాతం వరకు ఉంటు–దని ఓ అంచనా. అందరికీ కలిపి 15 శాతం రిజర్వేషన్లు ఉన్నాయి. ఈ మొత్తం కోటాలో మాలలే ఎక్కువ లాభం పొందుతున్నారనే గొడవ దశాబ్దాల క్రితమే మొదలైంది. 1972 నుంచి మాదిగ వర్గానికి చెందిన నేతలు ముఖ్యమంత్రుల్ని కలుస్తూ వినతి పత్రాలు ఇస్తూ వచ్చారు. మంద క్రిష్ణ మాదిగ కూడా దీనిపై ఎప్పటినుంచో మాట్లాడుతున్నారు..' 1996 నాటికి మాదిగలు 18 వేల ఉద్యోగాల్లో ఉండగా, వాటిలో 80–90 శాతం నాల్గో తరగతి ఉద్యోగాలే. మరోవైపు, మాలలు అన్ని రకాలవీ కలిపి 72 వేల ఉద్యోగాల్లో ఉన్నారని అన్నారు.

## నేడు అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న భట్టి

దీంతో ఉదయం 9.30 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం కానుంది. అసెంబ్లీ కమిటీ హాలులో మంత్రివర్గ సమావేశమై బడ్జెట్‌కు ఆమోదం తెలుపనుంది. అనంతరం బడ్జెట్ కాపీలతో భట్టి విక్రమార్క అసెంబ్లీకి చేరుకోనున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇది రెండో బడ్జెట్ కావడం విశేషం. బడ్జెట్‌లో ఎలాంటి నిర్ణయాలు ఉండబోతున్నాయని రాష్ట్ర ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో ఏ పథకానికి ఏ మేరకు కేటాయింపులు ఇవ్వబోతున్నదనేది ఆసక్తిగా మారింది. అలాగే ప్రభుత్వ ఉద్యోగులు, రాష్ట్రంలోని ప్రాజెక్టుల విషయంలో కీలక ప్రకటనలు ఉండే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# సుధీర్‌రెడ్డిపై అట్రాసిటీ కేసు

డివిజన్‌లో సుధీర్ రెడ్డి పలు డెవలప్‌మెంట్ వర్క్సకు శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి శంకుస్థాపన చేసిన అభివృద్ధి పనులకు మన్సూరాబాద్ బీజేపీ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి తిరిగి శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే చేసిన అనంతరం అవే పనులకు మళ్లీ కార్పొరేటర్ శంకుస్థాపన చేయడంపై బీఆర్ఎస్ కార్యకర్తలు సీరియస్ అయ్యారు. ఆ పనులను అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఆ తర్వాత అదే డివిజన్‌లో మరోచోట ఇలాగే శంకుస్థాపన చేసేందుకు ప్రయత్నించగా.. బీఆర్ఎస్ నేత జక్కిడి రఘువీర్ రెడ్డి నిరసన తెలిపారు. వాళ్లను అరెస్ట్ చేసిన పోలీసులు.. అబ్దుల్లాపూర్ మెట్ పీఎస్‌కు తరలించారు.

# కేఆర్ఎంబీకి కృష్ణానది ప్రాజెక్టుల అప్పగింత




స్టే ఇవ్వాలని తెలంగాణ వేసిన రిట్ పిటిషన్లపై 2 వారాల్లో కౌంటర్ వేయాలని కేంద్రం, ఏపీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఇరు ప్రభుత్వాలు కౌంటర్ దాఖలు చేసిన వారం రోజుల్లో రిజాయిండర్ ఫైల్ చేయాలని జస్టిస్ అభయ్ ఒకా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌ల ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. కృష్ణానది ప్రాజెక్టులపై కేంద్రం ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. కృష్ణా పరీవాహకంలోని ప్రాజెక్టుల నిర్వహణను కృష్ణానదీ యాజమాన్య బోర్డుకి అప్పగించాలని కేంద్రం జారీ నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. కేంద్రం ఇచ్చిన నోటిఫికేషన్‌పై స్టే ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం మరో పిటిషన్ వేసింది. స్టే ఇవ్వాలంటూ తెలంగాణ వేసిన రిట్ పిటిషన్లపై రెండువారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని కేంద్రం, ఏపీ ప్రభుత్వాలకు సర్వోన్నత న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. కౌంటర్ దాఖలు చేసిన వారంలోగా రిజాయిండర్ ఫైల్ చేయాలని కోర్టు ఆదేశించింది.

# 11 మందిపై క్రిమినల్ కేసులు

ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ.. ''బెట్టింగ్ యాప్స్‌పై ఓ సిటిజన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశాం. మ్పొత్తం 11 మంది ఇన్‌ఫ్యూ యెన్సర్లపై క్రిమినల్ కేసులు పెట్టాం. నిందితుల సోషల్ మీడియా అకౌంట్లను తనిఖీ చేస్తున్నాం. ఏఏ యాప్స్ ప్రమోట్ చేశారు, ఎలాంటి వీడియోలు పెట్టారనే అంశాలను పరిశీలిస్తున్నామని తెలిపారు. ముందుగా ఆధారాలను సేకరించి అనంతరం వారిపై తదుపరి చర్యలు తీసుకుంటాం. వీరంతా బెట్టింగ్ యాప్స్ ద్వారా అధికంగా డబ్బులు సంపాదించవచ్చంటూ నిరుద్యోగ యువతకు ఆశ చూపుతున్నారు. ఇల్లీగల్ బెట్టింగ్ యాప్స్ ఎవరూ ప్రమోట్ చేయవద్దు. ఇమ్రాన్ ఖాన్ అనే యూట్యూబర్ విలువలు లేకుండా గలీజ్ వీడియోలు చేస్తున్నాడు. తన వీడియోల కోసం చిన్నపిల్లలనూ వాడుకుంటున్నాడు. ఇమ్రాన్ లాంటి వ్యక్తులపై నిఘా పెం చాం. ఎవరైనా యువతను తప్పుదోవ పట్టించే విధంగా బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసి అమాయకుల జీవితాలతో ఆడుకుంటే కఠిన చర్యలు తీసుకుంటాం. బీజేపీ ఎంపీ డీకే అరుణ నివాసంలో చోరీ కేసులో నిందితుడిని అదుపులోకి తీసుకున్నాం. దొంగ ఢిల్లీకి చెందిన వ్యక్తిగా గుర్తించాం. అతన్ని ప్రస్తుతం విచారిస్తున్నాం. నిందితుడు ఢిల్లీలో 30కి పైగా ఇళ్లల్లో చోరీకి పాల్పడ్డాడు. హైదారాబాద్‌లో ఇది మొదటి చోరీ ప్రయత్నం. డీకే అరుణ ఇల్లు అని తెలియకుండా దొంగతనానికి వెళ్లాడు. పెద్ద ఇల్లు కాబట్టి ఎక్కువ నగదు దొరుకుతుందని భావించి చోరీకి యత్నించాడని'' చెప్పారు.



# పదేళ్లుగా దేవాదుల నిర్లక్ష్యం

దేవాదుల పంప్ హౌస్ ఫేజ్ 3 లో భాగంగా నిర్మించిన మోటార్లను మంత్రులు ఉత్తమ్, పొంగులేటి ఆన్ చేశారు. ఒక మోటార్ ఆన్ చేసి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన పొంగులేటి.. గత ప్రభుత్వం కమీషన్ల కోసమే తాపత్రయపడిరది కానీ.. ప్రాజెక్టును పట్టించుకోలేదన్నారు. సాగునీటి సమస్యకు గత ప్రభుత్వమే కారణమని విమర్శించారు. మిషన్ భగీరథ పేరుతో 39 వేల కోట్లు– ఖర్చు చేసినా ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. సమాధానం చెప్పాల్సి ఉంటది కాబట్టే కేసీఆర్ అసెంబ్లీకి రావట్లేదన్నారు. చర్చ లేనిరోజునే కేసీఆర్ అసెంబ్లీకి వస్తారని ఎద్దేవా వేశారు పొంగులేటి. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ అసెంబ్లీని ఫేజ్ చేసే దమ్ములేదు.. అందుకే చర్చ లేని సమయంలో.. బడ్జెట్ చదివే సమయంలో అసెంబ్లీకి వచ్చిపోతున్నారని మండిపడ్డారు. ఇవాళ రాష్ట్రంలో ఉన్న నీటి ఎద్దడికి కారణం కేసీఆరే.. కేసీఆర్ ప్రభుత్వం దేవాదుల ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసింది.. కమీషన్ల కోసం శిలా ఫలకాల కోసమే కొత్త ప్రాజెక్టులు తెచ్చారు.. దేవాదులను నిర్లక్ష్యం చేశారు ఆరోపించారు. ఇక, ఉమ్మడి వరంగల్ జిల్లాలో అనుకున్న దాని కంటే రైతులు ఎక్కువ సాగు చేశారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. రైతుల పంటల ఎండిపోకుండా కాపాడే ప్రయత్నం చేస్తున్నాం.. బడ్జెట్ సమావేశాల కంటే రైతుల సమస్యలే ముఖ్యమని వచ్చాం.. ఎంత పొద్దుపోయినా పంపు ఆన్ చేసి వెళతాం.. నాటి ప్రభుత్వం దేవాదుల పూర్తి చేసి ఉంటే ఈ స్థితి వచ్చేది కాదు అన్నారు. ఇక, అంచనా వ్యయం పెరగడానికి కూడా కేసీఆర్ నిర్లక్ష్యమే కారణం.. తాగునీరు, సాగునీరు సమస్యకు గత కేసీఆర్ సర్కారే కారణమని ఆరోపించారు. ఒక లిఫ్టుతో ఆపరేట్ చేసినా 60–70 వేల ఎకరాల ఆయకట్టు–కు ప్రయోజనం చేకూరేది.. యుద్ధ ప్రాతిపదికన పనులు చేస్తున్నామని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. దేవాదుల ఆయకట్టుకు నీరందించడం సంతోషంగా ఉందన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. స్టేషన్ ఘన్ పూర్, జనగామ,పాలకుర్తి,పరకాల, భూపాలపల్లి నియోజకవర్గాల్లోని ఆయకట్టుకు నీరందుతుందన్నారు. గత పదేళ్లుగా దేవాదుల ప్రాజెక్టును నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. మార్చి19 న దేవాదుల రావాలనుకున్నాం కానీ..బడ్జెట్ ఉండటంతో ఇవాళే వచ్చామన్నారు.

# మూసీ పునరుజ్జీవనంపై వెనకడుగు లేదు





మూసీ పునరుజ్జీవన కార్యక్రమంపై శాసనమండలిలో సభ్యులు మహేశ్ కుమార్ గౌడ్, టి.జీవన్ రెడ్డి, బల్మూరి వెంకట్ అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం చెప్పారు. మూసీ ఒడ్డున ఉంటున్న పేదలు, మధ్య తరగతి ప్రజల కోసమే ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. వాళ్లు ఇతరులను నమ్మి మోసపోయారని గుర్తించి వారికి ప్రత్యామ్నాయం ఏర్పాటు– చేస్తున్నం. తెలిసి తప్పు చేసిన వారిపై చర్యలు తప్పవు. తెలియకుండా ఇబ్బంది పడుతున్న వారికి తప్పకుండా న్యాయం జరిగేలా చూస్తామని అన్నారు. గంగానది, సబర్మతి నది పునరుజ్జీవం కార్యక్రమానికి ఇచ్చినట్లు– మూసీ నదికి కూడా నిధులు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఇప్పటికే అనేక సార్లు సీఎం కూడా కోరారని చెప్పారు. కానీ కేంద్ర ప్రభుత్వం గుజరాత్, యూపీలపై చూపిస్తున్న ప్రేమ తెలంగాణ రాష్ట్రంపై చూపించడం లేదని విమర్శించారు. ప్రజలకు కాలుష్యం లేని నీళ్లు, గాలి అందించేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. విపక్షాలు మంచి సలహాలు ఇస్తే స్వీకరిస్తామన్న మంత్రి, రాజకీయాలు చేయొద్దని సూచించారు.

# సునీత విజయాల పట్ల భారత్ గర్విస్తోంది

న్యూఢిల్లీ, నినాదం:



భారత సంతతికి చెందిన సునీతా విలియమ్స్ కొన్ని నెలల ఎదురుచూపుల తర్వాత పుడమికి తిరిగి వస్తున్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ స్పందించారు. మిమ్మల్ని భారత్‌లో చూసేందుకు ఎదురుచూస్తున్నాం అని సునీతకు లేఖ రాశారు. ఆమె సురక్షితంగా భూమిపైకి తిరిగిరావాలని, ఆరోగ్యంగా ఉండాలని మోదీ ఆకాంక్షించారు. సునీత సాధించిన విజయాల పట్ల 140 కోట్లమంది భారతీయులు గర్వంగా ఉన్నారని పేర్కొన్నారు. యూఎస్ పర్యటనకు వెళ్లినప్పుడు.. మీ గురించి అడిగి తెలుసుకున్నాను. మీరు వేలాది కి.మీ.దూరంలో ఉన్నప్పటికీ.. మా హృదయాలకు దగ్గరగా ఉన్నారు. మీ అంతరిక్షయాత్ర విజయం సాధించాలని మేమంతా కోరుకుంటున్నాం. మీరు తిరిగి వచ్చిన తర్వాత మిమ్మల్ని భారత్‌లో చూసేందుకు ఎదురుచూస్తున్నాం. తన కుమార్తెలకు ఆతిథ్యం ఇవ్వడం పట్ల భారత్ సంతోషంగా ఉంటుందని మోదీ తన లేఖలో పేర్కొన్నారు. మార్చి ఒకటిన రాసిన లేఖను కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. ఈ లేఖ పట్ల సునీత సంతోషం వ్యక్తంచేశారు. దేశ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. సునీతా విలియమ్స్, వ్యోమగామి బుచ్ విల్మోర్, మరో ఇద్దరు ఆస్ట్రోనాట్‌లతో కలిసి వారు భారత కాలమానం ప్రకారం బుధవారం తెల్లవారుజామున 3.27 గంటలకు పుడమికి చేరుకుంటారని అమెరికా అంతరిక్ష సంస్థ నాసా ప్రకటించిన విషయం తెలిసిందే. 2024 జూన్ 5న ప్రయోగించిన బోయింగ్ వ్యోమనౌక 'స్టార్‌లైనర్'లో సునీత, విల్మోర్‌లు ఐఎస్ఎస్‌కు చేరుకున్నారు. వారం రోజులకే తిరిగి భూమిని చేరుకోవాల్సి ఉంది. అయితే, స్టార్‌లైనర్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో వ్యోమగాములు లేకుండానే అది భూమికి తిరిగొచ్చింది. నాటినుంచి సునీత, విల్మోర్‌లు ఐఎస్ఎస్‌లోనే చిక్కుకుపోయారు. ఎట్టకేలకు వీరిరువురు తిరిగి భూమికి వస్తున్నారు. బుధవారం తెల్లావరుజామున వీళ్లు భూమ్మీదకు రానున్నారు. ఈ సందర్భంగా సునీత విలియమ్స్‌కు ప్రధాని నరేంద్ర మోదీ లేఖ రాశారు. సునీత విలియమ్స్ సురక్షితంగా భూమ్మీదకు రావాలని మొత్తం ప్రపంచం ఎదురుచూస్తోందని..మోదీ పేర్కొన్నారు. ఆమె ఆరోగ్యం బాగుండాలని దేశ ప్రజలు ప్రార్థిస్తున్నారని అన్నారు. తను అమెరికా పర్యటనకు వెళ్లినప్పుడు ట్రంప్‌ని కలిసినా.. లేదా బైడన్‌ని కలిసినా.. ఆమె ఆరోగ్యం గురించి విచారించినట్లు పేర్కొన్నారు. 140 కోట్ల భారతీయులు ఆమె సాధించిన ఘనతకు గర్వపడుతున్నారని తెలిపారు. ఆమె భర్త మైఖెల్ విలియమ్స్‌కి సునీతతో పాటు బుచ్ విల్‌మోర్‌కి కూడా ఆయన బెస్ట్ విషెస్ తెలియజేశారు.

# బీజేపీ నియంతృత్వ పోకడలను ప్రతిఘటించండి

న్యూఢిల్లీ, నినాదం:

జాతీయ విద్యావిధానం–2020ని అమలు చేయాలనే పేరుతో బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు ఆర్ఎస్ఎస్–బీజేపీ కేంద్ర ప్రభుత్వం హిందీయేతర రాష్ట్రాల్లో ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల్లో హిందీని బలవంతంగా రుద్దడానికి పూనుకుందని,జాతీయ విద్యావిధానంలో భాగంగా త్రిభాషా సూత్రాన్ని అమలుచేసే పేరుతో హిందీయేతర రాష్ట్రాలపై ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల్లో పాఠశాల విద్యలో మూడోభాషగా హిందీని తప్పనిసరిగా బోధించాలని కేంద్రప్రభుత్వం ఒత్తిడి కి పోరాడుతూ విశాల ప్రజా ఉద్యమాన్ని నిర్మించాలని మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ ప్రజలకు పిలుపునిచ్చారు. త్రిభాషా సూత్రాన్ని అంగీకరించి అమలు చేయాలని తమిళనాడు ప్రభుత్వాన్ని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఒత్తిడి తేవడం ప్రజాస్వామికమని ఆయన తన ప్రకటనలు తెలిపారు. 'దోపిడీ వర్గాలు తమ ప్రయోజనాల పరిరక్షణ కోసమే భారత రాజ్యాంగాన్ని రూపొందించుకున్నాయనే వాస్తవాన్ని, దోపిడీవర్గ రాజకీయ పార్టీలు ఏవైనా ప్రజల సమస్యలపై వీధుల్లోకి వచ్చినా అవి తమ రాజకీయ లబ్ధికోసమేననే వాస్తవాన్ని మరువకూడదని ప్రజలకు గుర్తింపచేస్తున్నాం. వాటిని నమ్మి తమ పోరాటాన్ని మధ్యలో వదిలిపెట్టకుండా లక్ష్యసాధన కోసం దీర్ఘకాలిక పోరాటాలకు సిద్ధం కావాలని, నూతన ప్రజాస్వామిక విప్లవ విజయం కోసం పోరాడాలని ప్రజలకు పిలుపునిస్తున్నాం. త్రిభాషా సూత్రం పేరుతో దక్షిణాది రాష్ట్రాలపై హిందీని రుద్దడానికి వ్యతిరేకంగా, యూజీసీ నూతన నిబంధనలకు వ్యతిరేకంగా నిరసన తెలియజేస్తున్న దక్షిణాది రాష్ట్రప్రభుత్వాల, వాటి పార్టీల వైఖరిని సమర్థిస్తున్నాం. ఇదే సందర్భంగా బీజేపీయేతర పార్టీలన్నింటికి, ప్రభుత్వాలన్నింటికి మేము ఒక విషయాన్ని స్పష్టం చేస్తున్నాం. కేవలం హిందీని వ్యతిరేకించే, యూజీసీ నిబంధనలను వ్యతిరేకించే, డీలిమిటేషన్ ను వ్యతిరేకించే మేరకే తమ నిరసనల్ని పరిమితం చేయకుండా ఆర్ఎస్ఎస్–బీజేపీల దుష్ట లక్ష్యమైన 'విపక్ష్ ముక్త్' (ప్రతిపక్షరహిత) భారత్ నిర్మాణానికి– 'హిందూరాష్ట్ర ఏర్పాటుకు వ్యతిరేకంగా ప్రజలతో కలిసి ఉద్యమించాలని పిలుపునిస్తున్నాం. 'మావోయిస్ట్ ముక్త్ భారత్' పేరుతో బీజేపీ కేంద్రప్రభుత్వం కొనసాగిస్తున్న 'కగార్' దాడి అక్కడికే ఆగదు. అది, కార్పొరేటీకరణ–సైనికీకరణ–హిందుత్వ విధానాలను వ్యతిరేకించే ప్రతిపక్ష పార్టీలన్నింటిని ఆర్ఎస్ఎస్–బీజేపీలు అర్బన్ నక్సల్స్ గా, దేశద్రోహులుగా చిత్రీకరించి దాడిచేసి విపక్ష్ ముక్త్ భారత్ ను–హిందూరాష్ట్రను ఏర్పాటు చేసే వరకు కొనసాగుతుంది. అందుకే 'కగార్' దాడులను వ్యతిరేకించాల్సిందిగా కోరుతున్నామై'ని భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ పేర్కొన్నారు.

# 'ఛావా'తో ప్రజల్లో ఆగ్రహావేశాలు



ఈ నేపథ్యంలోనే ఔరంగజేబుపై ప్రజల్లో ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయని చెప్పారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని, శాంతిభద్రతలను కాపాడుకోవాలని, ప్రతీ ఒక్కరూ ఓపికతో ఉండాలని, ఎవరైనా అల్లర్లు చేస్తే కులం, మతం అనే తేడా లేకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. విక్కీ కౌశల్ లీడ్‌రోల్‌లో లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వంలో వచ్చిన బాలీవుడ్ సినిమా 'ఛావా' సంచలనం క్రియేట్ చేసింది. ఛత్రపతి శంభాజీ మహారాజ్ జీవితం ఆధారంగా తెరకెక్కిన చిత్రం రికార్డ్ కలెక్షన్లను రాబట్టింది. మొఘల్ పాలకుడు ఔరంగజేబుకి, మరాఠా రాజ్యాధినేతకు జరిగిన యుద్ధాలు, వెన్నుపోటును ఈ సినిమాలో చూపించారు. 40 రోజులకు పైగా శంభాజీని హింసించిన సన్నివేశాలు ప్రేక్షకుల చేత కంటతడి పెట్టించాయి. ఈ సినిమా తర్వాత నుంచి మహారాష్ట్రలోని ప్రస్తుతం ఛత్రపతి శంభాజీనగర్‌లో ఉన్న ఔరంగాజేబు సమాధిని తొలగించాలని డిమాండ్లు వస్తున్నాయి. మహారాష్ట్ర నుండి ఔరంగజేబు సమాధిని తొలగించాలని డిమాండ్ చేస్తూ వీహెచ్‌పీ, బజరంగ్ దళ్ నిరసన నిర్వహించిన కొన్ని గంటల తర్వాత హింస చెలరేగింది. మతపరమైన పవిత్ర వ్యాఖ్యలు ఉన్న వస్త్రాన్ని తగులబెట్టారనే పుకార్లు రావడంతో, ముస్లింమూక దాడులకు పాల్పడింది. నిర్దిష్ట వర్గానికి చెందిన ఇళ్లను, వారి వాహనాలను లక్ష్యంగా చేసుకుంటూ దాడులు నిర్వహించారు. ఈ దాడుల్ని సీఎం దేవేంద్ర ఫడ్నవీస్‌తో పాటు– డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండే ముందస్తు కుట్రతో చేసిన దాడులుగా అభివర్ణించారు.

# బెయిల్ నిరాకరణలు



ఇక్కడ నిజాలతో సంబంధం లేకుండా చట్టం అమలుచేసే సంస్థలు కొందరు వ్యక్తులను నిర్బంధించేందుకు ఏకపక్ష ధోరణితో వ్యవహరిస్తారు. అలా చేయడం ఆమోదయోగ్యం కాదు. రెండు దశాబ్దాల క్రితం.. చిన్న కేసుల్లో బెయిల్ పిటిషన్లు హైకోర్టు, సుప్రీం కోర్టులకు చాలా అరుదుగా వచ్చేవి. ట్రయిల్ కోర్టు స్థాయిలో పరిష్కారం కావాల్సిన కేసులకు సంబంధించి బెయిల్ పిటిషన్ల విషయంలో అత్యున్నత న్యాయస్థానం తీర్పు ఇవ్వడమనేది దిగ్భ్రాంతి కలిగిస్తోంది. అనవసరంగా వ్యవస్థపై భారం పడుతోందని జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. ఒక చిన్న కేసులో రెండేళ్లకు పైగా కస్టడీలో ఉన్న నిందితుడికి బెంచ్ బెయిల్ మంజూరుచేసింది. దర్యాప్తు పూర్తయి ఛార్జిషీట్ దాఖలు చేసినప్పటికీ నిందితుడి బెయిల్ పిటిషన్‌ను ట్రయల్ కోర్టు, గుజరాత్ హైకోర్టు తిరస్కరించాయి. మేజిస్ట్రేట్లు విచారించగలిగే కేసుల్లో బెయిల్ విషయాలను సుప్రీంకోర్టు ముందుకుతీసుకురావడం దురదృష్టకరమని అభయ్ ఎస్ ఓకా అసహనం వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు ఈ అంశాన్ని గురించి ప్రస్తావించడం ఇదే తొలిసారి కాదు. చిన్నచిన్న నేరాలకు సంబంధించిన కేసుల్లోను బెయిల్ మంజూరుచేయడంలో ట్రయల్ కోర్టులు, హైకోర్టులు మరింత ఉదారవాద వైఖరితో వ్యవహరించాలని సూచించింది.

# రూ.కోటి జరిమానా



హైకోర్టు వద్ద పెండిరగ్‌లో ఉంది. అయితే ఆ విషయాన్ని దాచిన పిటిషనర్ మరో బెంచ్ వద్ద కొత్త పిటిషన్ వేసి ఆర్డర్ తీసుకున్నాడు. ఈ విషయం ధర్మాసనం దృష్టికి రావడంతో జస్టిస్ నగేశ్ ఆగ్రహించారు. ఉన్నత న్యాయస్థానాన్నే తప్పుదోవ పట్టించడంపై మండిపడ్డారు. ఓ పిటిషన్ పెండిరగ్‌లో ఉండగా మరో బెంచ్ వద్ద రిట్ పిటిషన్ ఎలా వేస్తారంటూ ధ్వజమెత్తారు. ఈ మేరకు పిటిషనర్‌కు రూ.కోటి జరిమానా విధించారు. కాగా, ప్రభుత్వ భూముల కబ్జాకు పాల్పడే వారికి ఈ తీర్పు ఓ చెంపపెట్టు లాంటిదని పలువురు చర్చించుకుంటున్నారు. మరోవైపు జస్టిస్ నగేశ్ ఇచ్చిన తీర్పు ఇప్పుడు సంచలనంగా మారింది.



# సమస్యలపై స్పష్టత లేని విపక్షాలు !

పార్లమెంట్ సమావేశాల్లో ప్రజలకు సంబంధించిన అంశాలపై చర్చ సాగడం లేదు. ఈ విషయంలో ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ ఘోరంగా విఫలం అవుతోంది. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చకు తేవడం లో ఆ పార్టీ గత కొంత కాలంగా పార్లమెంటులో విఫలం అవుతోంది. ఎంతసేపు కేవలం బిజెపిని లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేస్తోందే తప్ప..సమస్యలను ఆధారంగా చేసుకుని బిజెపిని విమర్శలు చేయడం లేదు. పార్లమెంట్ ఇప్పుడు కాంగ్రెస్, బిజెపిల మధ్య వ్యక్తిగత ఎజెండాగా మారింది. మిగతా విపక్షాలు కూడా అలాగే ఉన్నాయి. పార్లమెంట్ సమావేశాల్లో గతంలో చక్కటి చర్చ జరిగేది. ప్రభుత్వం కూడా చర్చలకు అవకాశం ఇచ్చేది. ఇప్పుడా పరిస్థితి లేదు. సాదాసీదాగా పార్లమెంట్ సమావేశాలు సాగుతు న్నాయి. ఏ పార్టీ ఎజెండా దానికి ఉంది. దాని ప్రాకరమే సాగుతున్నారు. డిఎంకె హిందీవ్యతిరేకత, డీలిమిటేషన్‌పై పోరాడుతోంది. ఆ అంశాలను ప్రస్తావించి హడావిడి చేసింది. విలువలతో కూడాని రాజకీయాలు నెరిపే బిజెపికి ఇప్పుడు అసత్యాలు మాట్లడడమే అలవాటుగా చేసుకుంది. ఈ పార్టీలో అన్నీ అవలక్షణాలు చోటు చేసుకున్నాయి. కేవలం ఇద్దరి చేతుల్లోనే పార్టీ ఉంది. వారిద్దరే అన్ని నిర్ణయాలు తీసుకుంటున్నారు. కార్పోరేట్ల సలహాలతో వారు చెప్పిన రీతిలోనే పాలన సాగుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. తాము చెప్పిందే వేదం అన్న రీతిలో పార్టీని నడుపుతూ పోతున్నారు. అన్నీ ఘనతలు సాధించామని, భారత్ ఉజ్వలంగా ఉందని గొప్పలకు పోతున్నారు. ఇలాంటి వారికి ఎదుటి వారు చెప్పే నిజాలు చేదుమాత్రగానే ఉంటుంది. దేశంలో నిరుద్యోగం గరిష్ఠానికి చేరింది. సమస్యలపై గొంతు చించుకుని అరిచినా వినిపించుకునే స్థాయిని మోడీ దాటిపోయారు. నిరుద్యోగం పెరిగిందని, ఏటా రెండుకోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయని నిలదీస్తున్నా సమాధానం ఇచ్చే ధైర్యం మోడీకి లేదు. విపక్ష పార్టీలు నిజాలు అడిగినంతనే బిజెపి అగ్గిమీద గుగ్గిలం కావడం దాని అసహనాన్ని వెల్లడిస్తోంది. ఉద్యోగ కల్పనలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విఫలమయ్యారని గణాంకాలే వెల్లడిస్తున్నా ఒప్పుకునే ధైర్యం చేయడం లేదు. దీనికితోడు ఉన్నప్రభుత్వరంగ సంస్థలను నిస్సిగ్గుగా అమ్ముతున్నా..గట్టిగా నిలదీసే నేతలు బిజెపిలో కూడా లేరు. అంతెందుకు పార్లమెంటులో ఏ సమస్యపైనా చర్చించే ధైర్యం కూడా మోడీ చేయడం లేదు. అసలు తమను పట్టించుకున్న పాపాన పోవడం లేదని అన్ని వర్గాలు వాదిస్తున్నా పట్టించు కోవడం లేదు. ఎన్నికల ముందు, పార్లమెంటు సమావేశాల సందర్భంగా నీతి వాక్యాలు చెప్పడంతప్ప సమస్యల కోణంలో చూడడం లేదు. కేంద్రంలో తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఏయే రంగాల్లో ఎలాంటి సానుకూల మార్పులు తీసుకు వచ్చిందీ చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో సమస్యలను తెలుసు కోవడం లేదు. రాష్ట్రాలకు ఒరగబెట్టిందీ ఏమీ లేకున్నా గణాంకాలతో వివరించేందుకు పదేపదే ప్రయత్నాలు చేయడంతప్ప మరేమీ లేదు. యోడీ తీసుకుంటున్న నిర్ణయాలు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను దెబ్బ తీసింది. చాయ్ అమ్మానని గొప్పుల చెప్పే ప్రధాని మోడీ,గ్రామాల్లో చాయ్ అమ్మేవాళ్లకు కూడా కష్టకాలం తీసుకుని వచ్చారు. ఎంతోమంది ఆర్థిక వేత్తలు, ఆర్థిక నిపుణులు జిఎస్‌టి వల్ల కలిగిన విపరిణామాలను ఏకరువు పెట్టినా పట్టించుకోలేదు. పలు స్వతంత్ర నివేదికలు ఇప్పటికే ఈ విషయాన్ని కుండబద్దలు కొట్టాయి. నిజానికి ఇది ప్రతి నిరుద్యోగి చేస్తున్న ఆక్రందన. దేశంలో ఉద్యోగాలు రావు. వస్తూత్పత్తి పెరిగినా అనుబంధ రంగాలు బలపడలేదు. వ్యవసాయం దివాళా తీసింది. పండిరచిన పంటలకు మద్దతు ధరలు రావడం లేదు. పండిరచిన పంటలను అమ్ముకునే పరిస్థితి లేదు. బలమైన మార్కెటింగ్ వ్యవస్థ లేకుండా పోయింది. ఇందుకు ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని పత్తి, మిర్చి, పసుపు, వరి పండిరచిన రైతులే నిదర్శనం. వ్యయసాయానుబంధ పరిశ్రమలను పెద్ద ఎత్తున ప్రోత్సహించి ఉంటే నిరుద్యోగాన్ని తగ్గించుకునే అవకాశం ఉంది. ఉద్యోగాలు కల్పిస్తానని, మేకిన్ ఇండియా అంటూ ఊదరగొట్టడం తప్ప క్షేత్రస్థాయిలో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. దేశంలో నిరుద్యోగ సమస్య తీర్చే ప్రయత్నాలు జరిగివుంటే పరిస్థితి ఎందుకింత దారుణంగా ఉంటుంది. దీనికితోడు రూపాయి విలువ పడిపోతూ, ద్రవ్యోల్బణం పెరుగుతూ పోతుందే తప్ప అభివృద్ది గణాంకాలు ముందుకు సాగడం లేదు. పాలనలో కొత్త ఒరవడి తీసుకుని వచ్చి,ప్రజలకు ఆసరాగా అండగా, దేశానికి మంచి చేసేలా చేస్తారని మోడీని నమ్మిన ప్రజలు ఇప్పుడు చేష్టలు ఉడిగి చూస్తున్నారు. దీనిపై బిజెపి పెద్దలు ఆత్మవిమర్శ చేసుకుంటే పార్టీకి, దేశానికి మంచిది. దేశవ్యాప్తంగా ఉపాధి అవకాశాలు ఎలా సన్నగిల్లాయో లెక్కలుచూస్తే తెలుస్తుంది. దేశంలోని పట్టణ ప్రాంతాల్లో 7.8శాతం, గ్రామీణ ప్రాంతాల్లో 5.3శాతం చొప్పున నిరుద్యోగిత ఉందని, సగటున 6శాతం పైనేనని గణాంకాలు తెలుపుతున్నాయి. తీవ్రమైన ఉపాధి లేమి కారణంగా మొన్నటి ఎన్నికల్లో మోదీ విజయావకాశాలను దెబ్బతీసిందని చాలా మంది అంచనాలు వేశారు. అయితే మోడీ మేనేజ్‌మెంట్‌తో ఎన్నికల్లో గెలవడంతో ఇక తమకు తిరుగులేదన్న ధోరణిలో ఉన్నారు. స్వతంత్ర సంస్థల నోరుకట్టేసి, ప్రభుత్వ సంస్థల నివేదికలను దాచేసి, ఎన్నో అద్భుతాలను సాధించామని చెప్పుకున్నంత మాత్రాన ప్రజలు నమ్ముతారనుకోవడం అవివేకం. అధికారంలోకి వచ్చేముందు కోట్లాది ఉద్యోగ ఉపాధి అవకాశాలు సృష్టిస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తరువాత కొంతకాలం అవే మాటలతో మేకిన్ ఇండియా పాట కూడా పాడారు. నిజంగానే ఇదే సాకారం కావాలంటే స్వయం ఉపాధి రంగాలను ప్రోత్సహించాలి. పంటల కొనుగోలుకు ప్రత్యేక వ్యవస్థ ఏర్పడాలి. వ్యవసాయాధారిత పరిశ్రమలను పెద్ద ఎత్తున ప్రోత్సహించాలి. చైనా ఈ రకమైన విజయాలతోనే ఆర్థికంగా విజయం సాధించిందని వేరుగా చెప్పనక్కరలేదు.

# ఉనికిని కోల్పోతున్న బిఎస్పీ



### ఆత్మపరిశీలనచేసుకోని మాయావతి
### బిజెపిలో బిసిలకు పెరుగుతున్న ఆదరణ


న్యూఢిల్లీ :

ఒకప్పుడు యూపీ రాజకీయాలను శాసించిన బీఎస్పీ నామావశిష్టంగా మారిపోవడం విషాదం. బడుగు వర్గాలకు అండగా నిలిచిన పార్టీ మట్టి కరచి పోవడం దేశంలో బడుగులకు గొడుగు లేకుండా పోయింది. దీనికి తోడు మాయావతి నాయకత్వం కూడా ప్రభావవంతంగా లేదు. ఇలాంటి సందర్భంలో ఇప్పుడు అన్ని పార్టీలు బిసి జపం చేస్తున్నాయి. ఒకప్పుడు యూపిని ఏలడంతో పాటు, బడుగులకు ఆశాజ్యోతిగా ఉన్న బిఎస్పీ ఇప్పుడు ఉనికి కోల్పోవడం చూస్తుంటే..బడుగులకు కూడా ఆశలు సన్నగిల్లాయా అన్న అనుమానాలు వస్తున్నారు. అంతేగగాకుండా యూపిలో అధికార పీఠానికి దూరంగానే మిగిలిపోయింది. సంక్లిష్ట కుల, ప్రాంత సమీకరణలతో బహుముఖ పోటీ ఉండే యూపీ లాంటి రాష్ట్రం కేవలం బీజేపీ, ఎస్పీల ద్విముఖ పోరుగా మారిపోవడం గమనించాలి. ఈ పోరుతో బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ)తో పాటు కాంగ్రెస్ కూడా నలిగిపోయింది. దశాబ్దాలుగా లేని విధంగా యూపీలో అధికార పక్షాన్నే రెండోసారీ పీఠమెక్కించాయి. గతంలో బిజెపి మద్దతుతో లేదా ఎస్పీ మద్దతుతో అధికారం నడిపిన మాయావతి ఎందుకనో నిస్తేజం గగా మారారు. తాజా రాజకీయాల్లో నామమాత్ర పాత్రకే పరిమితం అయ్యారు. బిఎస్పీ తన పూర్వ ప్రాభవాన్ని పూర్తిగా కోల్పోయింది. ఓటు బ్యాంకును కూడా కోల్పోవడం మాయావతి నాయకత్వ వైఫల్యం తప్ప మరోటి కాదు. కాన్షీరామ్ లాంటి బలమైన నేత ఇప్పుడు బిఎస్పీకి రావాలి.

### బడుగు బలహీనవర్గాలకు అండగా ఉన్నారన్న ప్రభావం చూపాలి.

ధరల పెరుగుదల, ఉపాధి లేమి, రైతు ఉద్యమాలు, మధ్యతరగతి కష్టాలు, అధికారపక్షానికి సాధారణంగా ఎదురయ్యే వ్యతిరేకత లాంటివేవీ బీజేపీ గెలుపును ఆపలేక పోయాయి. భావోద్వేగాలను ప్రేరేపించే అంశాలే ఎన్నికల్లో ప్రతిఫలిస్తున్నాయి. నిజానికి బిఎస్పీ, కాంగ్రెస్ పార్టీల్లోనే బడుగు బలహీన వర్గగాలకు పెద్దపీట దక్కుతుంది. అలాంటిది ఈ రెండు పార్టీలు ఈ ఎన్నికలతో తమ మూలాలను కోల్పోయాయి. బీజేపీ, మోదీ ప్రభంజనాలకు ఇప్పటికైతే తిరుగులేదనే భావనను కలిగించాయి .విభిన్న సమీకరణాల ఎన్నికల రాజకీయాల నిర్వహణలో ప్రస్తుతం దేశంలో మరే పార్టీ దానికి పోటీలో లేవని నిరూపితం అయ్యింది. దీనికితోడు బిజెపిలో ఇప్పుడు బిసిలు,ఎస్సీలకుకూడా తగు ప్రాధాన్యత దక్కుతోంది. కులాల గురించి పోరాడుతున్న వారు సైతం బిజెపి గొడుగుకిందకు చేరుతున్నారు. ఈ ఫలితాలతో బిఎస్పీ ఆత్మపరిశీలన చేసుకోవాలి. నిజానికి బిఎస్పీలో కూడా మాయావతి తిరుగేలని నియంతలా వ్యవహరించారన్న ఆరోపణలు ఉన్నాయి. ఓ రకంగా చెప్పాలంటే బిఎస్పీ, కాంగ్రెస్ ఓటు బ్యాంక్ బిజెపికి మళ్లుతోందని గుర్తించాలి. అదే సందర్భంలో పర్మినెంట్ ఓటు బ్యాంక్ కూడా ఇక ఉండబోదన్న సంకేతాలను గుర్తించాలి. కొత్త ఓటర్ల రాక,యువత ఆలోచనలు మారడం లాంటివి కూడా సంప్రదాయ ఓటుబ్యాంక్‌ను దెబ్బతీస్తున్నాయి. మోదీ పాపులారిటీకి యువత ఆకర్శితులు అవుతున్నారు. ఒక రకంగా ఇది కాంగ్రెస్‌కు,బిఎస్పీలకు మేలుకొలుపు లాంటిది. ఇప్పటికైనా నాయకత్వ లోపాలను సరిదిద్దుకోకపోతే కాంగ్రెస్‌కు భవిష్యత్తు కష్టమే. ఒక్క కాంగ్రెస్‌కే కాదు... ఇతర ప్రతిపక్షాలకూ తాజా రాకీయపరిణామాలు పాఠం నేర్పాయి.

# సుదీర్ఘ రాజకీయ అనుభవశాలి కృపలానీ




### మార్చి 19...
### ఆచార్య కృపలానీ వర్ధంతి

ఆచార్య జె. బి. కృపలానీ (1888–1982) సుప్రసిద్ధ భారతీయ రాజకీయ నాయకుడు, గాంధేయవాది, సోషలిస్టు, పర్యావరణవేత్త , స్వాతంత్ర్య సమరయోధుడు, చరిత్రకారుడు, పండితుడు, ఉపాధ్యాయుడు, రచయిత, మహాత్మా గాంధీ తొలి సహచరులు. గాంధీకి అత్యంత సన్నిహితులలో ఒకనిగా పేరు గాంచారు. 1947 భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చినపుడు భారత జాతీయ కాంగ్రెసు అధ్యక్షునిగా ఉన్నారు. 1951, 1957, 1963, 1967 లో లోక్ సభ సభ్యులుగా ఎన్నికయ్యారు. కృపలానీ ఆపద్ధర్మ భారత ప్రభుత్వము (1946–1947) లోనూ, భారత రాజ్యాంగ సభలోనూ పని చేశారు.

ఆచార్య కృపాలనీ నాటి సింధు (నేటి పాకిస్తాన్) ప్రాంతంలోని హైదరాబాదులో 1888లో జన్మించారు. అతని పూర్వీకులు గుజరాతీ , సింధీ సంతతులకు చెందినవారు. కరాచి డి.జె.సైన్సు కళాశాలలో, ఆయన రాజకీయాలలో చురుగ్గా పాల్గొంటున్నందుకు కళాశాల నుంచి బహిష్కరించారు.

కృపలానీ పూణేలోని ఫెర్గూసన్ కాలేజీ నుండి చరిత్ర, ఆర్థిక శాస్త్రంలో మాస్టర్స్ డిగ్రీ చేసి 1912 లో బోధన ప్రారంభించారు.గాంధీ దక్షిణ ఆఫ్రికా నుండి వచ్చిన తరువాత స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారు.

ఉపాధ్యాయులుగా ఉన్న సమయంలోనే ఆయనకు మొదటి సారి గాంధీని కలిశారు. గాంధీని కలిసిన తరువాత కృపాలని కాంగ్రెస్ పార్టీలో చేరారు. గుజరాత్, మహారాష్ట్ర, బీహార్లలో గాంధీ ఆశ్రమాలలో పని చేశారు.

కృపలానీ 1920వ దశకపు తొలి నాళ్ళలో సహాయ నిరాకరణ ఉద్యమంలో పాల్గొన్నారు. గుజరాత్, మహా రాష్ట్ర లోని గాంధీ ఆశ్రమాలలో సంఘ సంస్కరణ , విద్యా సంబంధ విషయాలపై కృషి చేశారు. ఆ తరువాత ఉత్తర భారత దేశంలోని బీహార్ , సంయుక్త రాష్ట్రాలలో అదే తరహా ఆశ్రమాలు స్థాపించి బోధించడానికి వెళ్ళారు. పౌర నిరసనోద్యమం లోనూ , ఇతర అనేక చిన్న సందర్భాలలోనూ బ్రిటీషు పాలనకు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శనలను నిర్వహించిన, ఉద్రేక పూరిత సాహిత్యాన్ని ప్రచురించిన అనేక సందర్భాలలో కృపలానీ జైలుకు వెళ్ళారు.

**1922 నుండి 1927 వరకు గాంధీ స్థాపించిన అహ్మదాబాద్‌లోని గుజరాత్ విద్యాపీఠ్ ప్రిన్సిపాల్‌గా పని చేశారు. ఆచార్య అనే బిరుదును పొందారు.**

కృపలానీ అఖిల భారత కాంగ్రేసు కమిటీలో చేరి 1928–29లో దాని ప్రధాన కార్యదర్శి అయ్యాడు. ఒక దశాబ్దము పైగా కాంగ్రెస్ పార్టీ అత్యున్నత స్థాయి కార్య కలాపాలలో చురుగ్గా పాల్గొన్నారు. ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమ నిర్వహణలో ప్రధానపాత్ర పోషించారు.

**1934-1935 మధ్య కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా కూడా పని చేశారు. తరువాత 1946 లో పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.**

సైద్ధాంతికంగా వల్లభ్ భాయి పటేల్‌తోనూ, జవహర్ లాల్ నెహ్రూ తోనూ విరుద్ధముగా ఉన్నప్పటికీ, కృపలానీ 1947లో భారత స్వాతంత్ర్యానికి అటునిటు క్లిష్టమైన సంవత్సరాలలో జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. 1948 జనవరిలో గాంధీ హత్య తర్వాత, అన్ని ప్రభుత్వ నిర్ణయాలలో పార్టీ యొక్క అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలన్న కృపలానీ కోరికను నెహ్రూ తోసిరాజన్నారు. నెహ్రూ, పటేల్ మద్దతును కూడగట్టుకొని, "పార్టీకి విస్తృతమైన మార్గ దర్శకాలు, మూల సూత్రాలను నిర్దేశించే అధికారము కలిగి ఉన్నా, ప్రభుత్వ దైనందిన వ్యవహారాలలో కలుగజేసుకొనే అధికారాన్ని పార్టీకి ఇవ్వలేమని" కృపలానీకి సమాధాన మిచ్చారు. సదరు పూర్వ ప్రమాణమే ఆ తర్వాత దశాబ్దాలలో ప్రభుత్వము , పాలక పార్టీ యొక్క సంబంధానికి కేంద్ర హేతువు అయ్యింది.

కృపలానీ తన రాజకీయ శేష జీవితమంతా ప్రతిపక్షము.లోనే గడిపారు. 1938 నుండి ఆయన భార్య సుచేతా కృపలానీ, కాంగ్రెసు పార్టీలో అంచెలంచెలుగా ఎదిగి కేంద్ర మంత్రివర్గములో అనేక మార్లు మంత్రి పదవులతో సహా అనేక ఉన్నత పదవులు పొందారు. ఆమె దేశము లోనే మొట్టమొదటి మహిళా ముఖ్యమంత్రిగా ఉత్తర ప్రదేశ్ లో ప్రమాణ స్వీకారం చేశారు.

**కృపలానీ 1963 ఆగస్టులో భారత - చైనా యుద్ధం ముగియగానే నెహ్రూ ప్రభుత్వముపై లోక్ సభలో మొట్ట మొదటి అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశ పెట్టారు.**

సమాజిక , పర్యావరణ విషయాలపై పనిచేస్తూ కృపలానీ జీవితాంతము నెహ్రూ, ఇందిరల పాలనా, విధానాల విమర్శకునిగా మిగిలి పోయారు.

క్రియాశీలక ఎన్నికల రాజకీయాల్లో కొనసాగుతూనే, కృపలానీ క్రమేణ రాజకీయ నాయకుడిగా కంటే కమ్యూనిస్టుల ఆధ్యాత్మిక గురువుగా పరిణతి చెందారు. ముఖ్యంగా వినోబా భావేతో పాటు కృపలానీని అంతరించి పోతున్న గాంధేయ వాదుల వర్గానికి నాయకులుగా భావిస్తారు. 1970 లలో వినోభా భావేతో పాటు ఈయన అనేక పరిరక్షణ , సంరక్షణా కార్యకలాపాల్లో క్రియాశీలకంగా పనిచేశారు. జవహర్‌లాల్ నెహ్రూ, ఆయన కూతురు ఇందిరా గాంధీ పాలనలను విమర్శించారు. ఆయా పాలనకు గ్రామీణ గణతంత్రాల, గాంధేయ ఆదర్శానికి విరుద్ధంగా ఉందని భావించారు.

జయప్రకాష్ నారాయణ్‌తో పాటు, 1972–73లో ఇందిరా గాంధీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా అహింసాత్మక నిరసన, శాసనోల్లంఘనను కోరుతూ కృపాలాని భారతదేశంలో పర్యటించారు. 1975లో అత్యయిక పరిస్థితిని విధించినప్పుడు పెద్ద ఎత్తున నిరసన రేపడానికి కారకులు అయినారనే నెపంతో, జూన్ 26, 1975 రాత్రి అరెస్టు చేయబడిన మొట్ట మొదటి ప్రతిపక్ష నాయకుల్లో 80 యేళ్ళు పైబడిన కృపలానీ ఒకరు. ఎమర్జెన్సీ అంతం కావడం, 1977 ఎన్నికల్లో జనతా పార్టీ గెలుపొంది స్వాతంత్ర్యానంతరం మొట్ట మొదటి సారిగా ఒక కాంగ్రెసేతర ప్రభుత్వం నెలకొల్పటం చూడటానికి కృపలానీ జీవించే ఉన్నారు.


**లోహియా గాంధేయ తత్వ శాస్త్రాలపై కొన్ని పుస్తకాలు కూడా రాశారు; "అహింసా విప్లవం", "గాంధేయ వే", "ది ఇండియన్ నేషనల్ కాంగ్రెస్", "ది ఫేట్ఫుల్ ఇయర్స్", "ది పాలిటిక్స్ ఆఫ్ చక్ర", "ది ఫాదర్ ఆఫ్ ది కాంగ్రెస్", "గాంధేయ విమర్శ" ముఖ్యమైనవి. కృపలానీ 94 యేళ్ళ వయసులో 1982, మార్చి 19న మరణించారు.**

రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# ప్రేమ మధురమైన అనుభూతి !



భగవద్గీతలోని 'భక్తియోగం' భక్తి తత్త్వాన్నీ, లక్షణాల్నీ భాగవతం విపులంగా తెలిపింది. శ్రీమద్భాగవతం భగవద్భక్తుల లక్షణాలను, భక్తి స్వరూపాన్నీ సవిస్తరంగా ఆవిష్కరించింది. మానవునికి క్రోధం, శోకం లాంటి ఎన్నెన్నో అనుభూతులు ఉన్నా ప్రేమ లాంటి మధురమైన అనుభూతి మరేదీ లేదు! ప్రేమ పొందడం కన్నా ప్రేమించడం ఇంకా మధురం. మానవునికి స్వతహాగా ప్రేమించే లక్షణం ఉన్నా... ఆ ప్రేమ ఒక వ్యక్తికో, ఒక వస్తువుకో మాత్రమే పరిమితమవుతుంది. అప్పుడప్పుడు మాత్రమే కనిపిస్తూ, స్వార్థభావంతో కలుషితమౌతూ, విచ్ఛిన్నమైపోతూ ఉంటుంది. దీనినుంచి బయటపడి ప్రేమతత్వాన్ని అలవర్చుకుంటే భగవంతుడు వశమవుతాడని పురాణాలు చెబుతున్నాయి. భగవంతుడు ఎల్లవేళలా తనయందు భక్తి ఉండాలని కోరుకుంటాడు. భక్తితో తనను శరుణు వేడుకున్న వారికి అండగా ఉంటానని చెబుతాడు. మన పురాణాలు, ఉపనిశత్తులు, అన్నీ ఇదే చెబుతున్నాయి. పురాణాలు, ఇతిహాసాల్లో ప్రహ్లాదాదులంతా ఇలాగే భక్తిని చాటారు. భగవంతుడు వారికి అండగా నిలిచాడు. అంటే భక్తికి భగవంతుడు వశమవుతాడన్నది సత్యం. ప్రతిఫలాపేక్ష లేకుండా తనను కొలువుమని గీతాచార్యుడు చెప్పాడు. ఆధునిక కాలంలోనూ ఇదే పద్ధి కొనసాగుతోంది. గుడికి వెళ్లడం భక్తితో చేయాలని అంటారు. భగవంతుని మీద పరిపూర్ణమైన ప్రేమ కలిగి ఉండడమే భక్తి. అది అమృతానంద స్వరూపం. త్యాగరూపమైనది అయి ఏ కోర్కెలూ లేని స్థితిలో ఉండాలి. అదే మోక్ష అని నారద భక్తి సూత్రాలు చెబుతున్నాయి. నిష్కామంగా ప్రేమించడాన్ని సాధన చెయ్యాలి. ఈ జగత్తులో భగవంతుడు సర్వవ్యాప్తి. సమష్టి రూపమైన భగవంతుని పట్ల... సాధకులు చేసే 'నిష్కామప్రేమ' అనే ఈ ఉపాసనాక్రమానికి కూడా 'భక్తి' అనేదే వ్యవహార నామం. భక్తి సార్వజనీనం, భేదరహితం కావడంవల్ల నిజమైన భక్తిలో లోపాలు ఉండవు. అనంతమైన భగవత్తత్వానికి అనంతమైన కళ్యాణ గుణాలు, రూపాలు, నామాలు ఉన్నాయి! వాటిలో రాముడు, కృష్ణుడు, శివుడు, లలిత తదితర సంపూర్ణ దేవతామూర్తుల్ని ఉపాసనా సౌలభ్యం కోసం వేద, పురాణాలు మనకు అందించాయి. భక్తులు తమకు ఇష్టమైన ఒక దేవతా మూర్తిని స్వీకరించి, సమస్త దేవతలనూ, సమస్త జగత్తునూ ఆ మూర్తిలోనే ఉన్నట్టు భావించి, పరదేవతగా ఉపాసించడం ద్వారా భక్తిని కలిగి ఉండాలి. మనసు మరే ఇతర విషయాల మీద, ఇతర దేవతా రూపాల మీద కాకుండా... ఆ ఇష్టదేవతామూర్తి పైనే నిరంతరం లగ్నం కావాలి. ఇందులో ఏ దేవుడు గొప్ప అన్నది లేదు. అంతా



సమానమే. అంతేకాని విష్ణువు, శివుడు వేరని మాత్రం కాదు. ఒకే భగవంతుడు అనేక విభూతులలో, అనేక కార్యాలు చేస్తూ, వేర్వేరు పేర్లతో, వేర్వేరు రూపాలతో, వేర్వేరు తత్త్వాలుగా కనిపిస్తాడు. మనం ఏ రూపంలో భక్తితో కొలిస్తే భగవంతుడు ఆ రూపంలో మనకు సాక్షాత్కరిస్తాడు.

# ఉత్తర తెలంగాణలో ఎండల తీవ్రత

### - అప్పుడే ఉక్కపోతలతో ఉక్కిరిబిక్కిరి

ఉత్తర తెలంగాణలో మళ్లీ ఎండలు ఠారెత్తిస్తున్నాయి. గత రెండుమూడు రోజలులుగా ఎండవేడిమికి తోడు ఉక్కపోతలు మొదలయ్యాయి. ఇన్నాళ్లూ చలితో వణికిపోయిన ప్రజలు తాజాగా ముదురుతున్న ఎండలు చెమటలు పట్టిస్తున్నాయి. జిల్లాల్లో పగటిపూట ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరుగుతుండడంతో ప్రజలు ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లోనే జనాలు రోడ్లపైకి వస్తున్నారు. మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎండతీవ్రత ఎక్కువగా ఉండడంతో ప్రజలు బయటకు రావడంలేదు.రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పెరగడంతో భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయి. దీంతో తాగునీటికి, సాగునీటికి ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితి నెలకొంది. ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పెరిగిపోవడంతో ఉక్కపోత ఎక్కు వైంది. మధ్యాహ్నం సమయంలో ఇళ్లల్లో ఉండడమే కష్టమవుతోంది. ఎప్పుడూ ఏప్రిల్ నెలలో ఎండల తీవ్రత పెరిగేది. కానీ ఈసారి ముందుగానే ఎండలు మొదలయ్యాయి. ఉత్తర తెలంగాణలో నిజామబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లో ఎండల తీవ్రత అప్పుడే పెరిగింది. గరిష్ఠం 38 డిగ్రీలుగా నమోదు అవుతోంది. ఈ స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదైతే రాబోయే ఏప్రిల్, మేలో పరిస్థితులు ఎలా ఉంటాయోనని జనం బెంబేలెత్తిపోతున్నారు. వేసవి సీజన్ ప్రారంభం కావడంతో వ్యాపారాలు ఊపందుకుంటున్నాయి. ఇప్పటికే శీతల పానియాల కేంద్రాలు సిద్ధమవుతుండడంతో కూలర్ల తయారీలో వ్యాపారులు నిమగ్నమయ్యారు. ఎండల తీవ్రతకు ముందే ముందస్తుగా కూలర్లను కొనుగోలు చేసేందుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. సీజన్ ఊపందుకుంటే ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ముఖ్య వ్యాపార కేంద్రాలతో పాటు ఇతర ప్రాంతాల్లోనూ వేసవి సీజన్‌లో జ్యూస్ వ్యాపారం పెరిగింది. ఎండలు మండుతుండడంతో.. ద్రాక్ష, పైనాఫిల్, అరటి, బత్తాయి, సపోట, పుచ్చకాయ,నిమ్మ, ఆపిల్ పండ్లకు మార్కెట్‌లో గిరాకీ పెరిగింది.

# పిల్లలను కాలువలో తోసేసి తండ్రి అదృశ్యం

- కూతురు మృతి.. ప్రాణాలతో బయటపడ్డ కుమారుడు
- తప్పించుకున్న ఫైనాన్స్ రాజు కోసం గాలింపు

**కోనసీమ, మార్చి18(నినాదం న్యూస్):** ఇద్దరు పిల్లలను కాలువలోకి తోసేసి తండ్రి అదృశ్యమైన ఘటనతో అంబేద్కర్ కోనసీమ జిల్లా రాయవరం మండలం వెంటూరు గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. తండ్రి పిల్లి రాజు గ్రామంలో రెండు కోట్ల రూపాయలు మేరకు అప్పులు కావడంతో ఆర్థిక ఇబ్బందులు తాళలేక అదృశ్యం అయ్యాడు. పిల్లలు సందీప్, కారుణ్యలను రామచంద్రపురం మండలం తొగరువారి సావరం కాలువలో తోసివేసి.. ఆపై అదృశ్యమయ్యాడు. బాలుడు ఎలాగోలా ఒడ్డుకు చేరినా.. ఏడేళ్ల కారుణ్య ప్రాణాలు కోల్పోయింది. మృతదేహాన్ని చూసి తల్లి విజయ శోకంలో మునిగిపోయారు. ఆర్థిక సమస్యలుంటే పరిష్కార మార్గాలు ఉంటాయని.. ఇలా చిన్నారులను తండ్రే ప్రాణాలు తీయాలనుకోవడం పట్ల వెంటూరు గ్రామంలో ఆవేదన వ్యక్తమవుతోంది. చెల్లెలు, తనను స్కూలు నుండి తీసుకుని వెళ్లి చనిపోదామని తండ్రి రాజు చెప్పాడని అంటున్నాడు ఈ ఘటనలో ప్రాణాలతో బయటపడిన కుమారుడు సందీప్. మొదట తనను, తర్వాత చెల్లిని కాలువలోకి తోసివేశాడని చెబుతున్నాడు. తాను కాలువలో ఊస పట్టుకొని ప్రాణాలతో బయటపడ్డానని, చెల్లి కాలువలో మునిగిపోయి చనిపోయిందని చెప్పాడు. ఒక వ్యక్తిని లిఫ్ట్ అడిగి ద్రాక్షారామం పోలీస్ స్టేషన్లో విషయం చెప్పినట్లు సందీప్ తెలిపాడు. గ్రామస్తుల నుండి రెండు కోట్ల రూపాయలకు అప్పులు చేసి.. తీర్చలేక ఆర్థిక ఇబ్బందులతో పిల్లి రాజు అదృశ్యం అయ్యాడని గ్రామస్తులు వాపోతున్నారు. కుమార్తెను చంపివేయటం దారుణమని ఆవేదన చెందుతున్నారు. కూలినాలీ చేసుకుంటూ కష్టపడిన సొమ్ములు దాచుకుంటే.. ఫైనాన్స్ వ్యాపారి రాజు ఈ విధంగా చేశాడని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనలో అదృశ్యమైన ఫైనాన్స్ వ్యాపారి పిల్లి రాజు ఏమైపోయాడనేది మిస్టరీగా మారింది. గ్రామస్తులు నుండి అప్పులు తీసుకున్న రెండు కోట్ల రూపాయలు రాజు ఏం చేశాడు, రాజు ఎక్కడున్నాడు? ఎలా ఉన్నాడనే ఆచూకీ తెలియాల్సి ఉంది. ఈ ఘటనపై ద్రాక్షారామం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అదృశ్యమైన పిల్లి రాజు కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

# లక్ష్మీ తిరుపతమ్మ తిరుణాలలో వైకాపా దాడులు

- దాడులకు తెగబడ్డ వారిపై కేసులు నమోదు చేయండి
- సిపికి ఆదేశాలు ఇచ్చిన హోంమంత్రి అనిత



**అమరావతి, మార్చి18(నినాదం న్యూస్):** ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు లక్ష్మీ తిరుపతమ్మ తిరుణాలలో జరిగిన గొడవపై హోంమంత్రి వంగలపూడి అనిత సీరియస్ అయ్యారు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు పోలీసులపై రెచ్చిపోయి రాళ్లతో దాడిచేయడం పట్ల ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. వాటర్ పాకెట్లు, బాటిళ్లు, రాళ్లు విసిరిన ఘటనలో పోలీసులకు, భక్తులకు గాయాలయ్యాయి. ఈ దాడి ఘటనకు కారణమైన వారందరిపై కేసులు నమోదు చేయాలని విజయవాడ సీపీ రాజశేఖర్ బాబుకు హోంమంత్రి ఆదేశించారు. జగ్గయ్యపేట సీఐ వెంకటేశ్వర్లుకు తీవ్రగాయాలవడంపై అతని పరిస్థితిపై ఆరా తీశారు. నందిగామ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు మెరుగైన వైద్యసేవలందించేలా చూడాలని ఆమె ఆదేశించారు. అదుపు చేసి రక్షించాలనుకున్న పోలీసులని చూడకుండా దాడికి దిగితే సహించబోమని హోంమంత్రి అనిత తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. ఎన్టీఆర్ జిల్లా, పెనుగంచిప్రోలు తిరుణాలలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు రెచ్చిపోయారు. అడ్డుకున్న పోలీసుసిబ్బందిపై రాళ్లతో దాడులు చేశారు. ఈ ఘటనలో పోలీసులకు గాయాలయ్యాయి. లక్ష్మీ తిరుపతమ్మ చిన్న తిరుణాలలో తెలుగుదేశం , జనసేన, వైఎస్సార్‌సీపీ నేతల ఆధ్వర్యంలో ప్రభల ఊరేగింపు జరిగింది. టీడీపీకి చెందిన ప్రభ సెంటర్లో ఉండగా, వైఎస్సార్‌సీపీకి చెందిన ప్రభ వర్గం రెచ్చగొట్టే చర్యలకు దిగింది. వాటర్ ప్యాకెట్లు బాటిళ్లు రాళ్లు విసిరారు. ఇది గమనించిన పోలీసులు పరిస్థితిని అదుపు చేసేందుకు వెళ్లారు. దీంతో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు పోలీసులపైనా రాళ్లు, వాటర్ ప్యాకెట్‌లు విసిరారు. ఈ ఘటనలో నలుగురు పోలీసు సిబ్బంది, ప్రజలకు గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించిన పోలీసులు.. రెచ్చగొట్టేలా దాడులు చేసిన వారిపై కేసు నమోదు చేశారు. కాగా వైఎస్సార్‌సీపీ శ్రేణులు ముందస్తు ప్రణాళికతోనే రెచ్చగొట్టే చర్యలకు దిగి.. పోలీసులపై రాళ్ల దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో జగ్గయ్యపేట సీఐ వెంకటేశ్వర్లు తలకు బలమైన గాయాలు అయ్యాయి. ఈ దాడిలో తెలుగుదేశం కార్యకర్తలు కూడా గాయపడ్డారు.

# అసెంబ్లీ ఆవరణలో అరకు కాఫీ స్టాల్

- రుచి చూసిన స్పీకర్, సీఎం తదితరులు





**అమరావతి, మార్చి18(నినాదం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ప్రాంగణంలో రెండు అరకు కాఫీ స్టాళ్లను ఏర్పాటు చేశారు. వీటిని స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి గుమ్మడి సంధ్యారాణి, తదితరులు పాల్గొన్నారు. స్పీకర్ అయ్యన్న, డిప్యూటీ స్పీకర్ రఘురామ, పవన్‌కల్యాణ్‌కు చంద్రబాబు కాఫీ అందించారు. సీఎం సహా వారంతా కాఫీ రుచి చూశారు. శాసనమండలి ప్రాంగణంలో మరో కాఫీ స్టాల్‌ను ఛైర్మన్ మోషేను రాజు ప్రారంభించారు. కాఫీ రుచి బాగుందని వీరంతా కితాబునిచ్చారు. అరకు కాఫీని మరింత ఉధృతంగా ప్రమోట్ చేయాల్సి ఉందని వీరు అభిప్రాయపడ్డారు.

# వల్లభనేని వంశీకి మరోషాక్

- ఆత్మకూరు కేసులో గన్నవరం కోర్టు రిమాండ్



**విజయవాడ, మార్చి18(నినాదం న్యూస్):** గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత వల్లభనేని వంశీ కి మరోషాక్ తగిలింది.. ఇప్పటికే సత్యవర్ధన్ కిడ్నాప్, బెదిరింపుల కేసులో ఈ నెల 28వ తేదీ వరకు రిమాండ్ ఖైదీగా వల్లభనేని వంశీ ఉన్నారు.. అయితే, ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌లో నమోదైన కబ్జా కేసులో వల్లభనేని వంశీకి ఏప్రిల్ 1వ తేదీ వరకు గన్నవరం కోర్టు రిమాండ్ విధించింది. కాగా, కబ్జా కేసులో వల్లభనేని వంశీ మోహన్‌పై నమోదైన కేసులో కోర్టు పీటీ- వారెంట్‌కు అనుమతి ఇవ్వటంతో గన్నవరం కోర్టులో వంశీని పోలీసులు హాజరుపరిచారు.. విజయవాడ సబ్‌జైలులో వల్లభనేని వంశీని అదుపులోకి తీసుకుని.. గన్నవరం తరలించిన ఆత్మకూరు పోలీసులు.. గన్నవరం కోర్టులో వల్లభనేని వంశీ మోహన్‌ను హాజరుపరిచారు.. అయితే, ఆత్మకూరు పీఎస్‌లో నమోదైన భూ కబ్జా కేసులో వల్లభనేని వంశీకి ఏప్రిల్ 1వ తేదీ వరకు రిమాండ్ విధించింది గన్నవరం కోర్టు.. అనంతరం తిరిగి విజయవాడ సబ్ జైలుకు వంశీని తరలించారు పోలీసులు.. ఇప్పటికే సత్య వర్ధన్ కిడ్నాప్ కేసులో ఈ నెల 28వ తేదీ వరకు రిమాండ్‌లో ఉన్న వల్లభనేని వంశీకి.. తాజా రిమాండ్‌తో బిగ్ షాక్ తగిలినట్టు- అయ్యింది.. అంటే.. రిమాండ్‌లో ఉండగానే.. మరో రిమాండ్ ఎదుర్కోవాల్సిన పరిస్థితి వచ్చింది..

# విశాఖలో ఏఐ, స్పోర్ట్స్ యూనివర్సిటీల ఏర్పాటు

- ఎన్‌సిసీకి సంబంధించి ప్రత్యేక డైరెక్టరేట్ ఏర్పాటు
- ప్రైవేట్ విశ్వవిద్యాలయాల సవరణ బిల్లు చర్చలో లోకేశ్



**అమరావతి, మార్చి18(నినాదం న్యూస్):**
విశాఖలో ఏఐ, స్పోర్ట్స్ యూనివర్సిటీలు ఏర్పాటు చేసే యోచనలో ఉన్నామని మంత్రి నారా లోకేష్ తెలిపారు. 2016లో ప్రైవేట్ యూనివర్సిటీల బిల్లు తీసుకొచ్చామని, అందులోని లోపాలు సరిదిద్ది కొత్త చట్టం తెస్తామన్నారు. ఎన్‌సిసికి సంబంధించి ప్రత్యేక డైరెక్టరేట్ ఏర్పాటుపై కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో చర్చించామన్నారు. యువగళం పాదయాత్రలో చేనేతలో కష్టాలు ప్రత్యక్షంగా చూశానని, చేనేత కళాకారులకు ఉచిత విద్యుత్‌కు క్యాబినెట్ ఆమోదం సంతోషాన్నిచ్చిందని మంత్రి పేర్కొన్నారు. ఏపీ అసెంబ్లీలో ప్రైవేట్ విశ్వవిద్యాలయాల సవరణ బిల్లు 2025ను మంత్రి లోకేష్ సభలో ప్రవేశపెట్టారు. బిట్స్ ప్రాంగణాన్ని అమరావతిలో ఏర్పాటు కోసం 70 ఎకరాలను కేటాయిస్తూ నిన్న కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నాం. డీప్ టెక్ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు- చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రణాళిక చేస్తున్నారు. విశాఖలో ఏఐ, స్పోర్ట్స్ యూనివర్సిటీలు ఏర్పాటు- చేసే చేయాలని పఎ÷-లాన్ చేస్తున్నాం. 2016లో ప్రైవేట్ యూనివర్సిటీ- బిల్లును తీసుకొచ్చాం. అందులో కొన్ని లోపాలు ఉన్నాయి, వాటిని సరిదిద్ది సరికొత్త చట్టాలను తెస్తాం' అని మంత్రి నారా లోకేష్ చెప్పారు.స్కూళ్లలో ఎన్సీసీతో పాటు- ప్లే గ్రౌండ్స్, ప్రైవేట్ స్కూళ్లలో మౌలిక వసతులపై సభ్యుల ప్రశ్నలకు అసెంబ్లీలో మంత్రి నారా లోకేష్ సమాధానాలు ఇచ్చారు. ఎన్సీసీకి సంబంధించి ప్రత్యేక డైరెక్టరేట్ ఏర్పాటు-పై కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో చర్చించామని, త్వరలో ఈ అంశానికి సంబంధించి నిర్ణయం తీసుకుంటామన్నారు. ప్రైవేట్ స్కూళ్లలో మౌలిక వసతులు, ఇతర అంశాలపై మానిటరింగ్ జరుగుతోందని మంత్రి లోకేష్ బదులిచ్చారు. విద్యకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. గతంలో విశాఖలో సెంచూరియన్ యూనివర్సిటీ ఏర్పాటు అయ్యిందన్నారు. ప్రైవేటు యూనివర్సిటీల సంస్థాగత మార్పులకు ఉద్దేశించి ఈ సవరణ బిల్లును తీసుకువచ్చామన్నారు. రాష్ట్రంలో విదేశీ విశ్వవిద్యాలయాల క్యాంపస్‌ల ఏర్పాటు- కోసం కూడా ప్రయత్నం చేస్తామని మంత్రి తెలిపారు. ప్రతిష్ఠాత్మక బిట్స్ పిలానీ సంస్థకు అమరావతిలో 70 ఎకరాలు కేటాయించా మని.. టాటా లాంటి సంస్థలు కూడా వస్తున్నాయని వివరించారు. డీప్‌టెక్ యూనివర్సిటీ కూడా రాష్ట్రంలో ఏర్పాటు- చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. విశాఖలో ఏఐ, స్పోర్ట్స్ యూనివర్సిటీ- రావాల్సి ఉందన్నారు. దేశంలోని అత్యుత్తమ విశ్వవిద్యాలయాల క్యాంపస్‌లు ఏపీలో ఏర్పాటయ్యేలా చర్యలు తీసుకుంటామని మంత్రి వివరించారు. ప్రైవేటు- విశ్వవిద్యాలయాల స్థాపన, క్రమబద్ధీకరణ చట్ట సవరణ బిల్లుకు ఏపీ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. విద్యార్థులు ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా రాష్ట్రంలోనే నాణ్యమైన విద్యను అందించేలా సంస్థలను తీసుకురావాలని ఎమ్మెల్యేలు కోరారు. దీనిపై స్పందించిన మంత్రి లోకేశ్.. దేశంలోనే అత్యుత్తమ విశ్వవిద్యాలయాల క్యాంపస్‌లు రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు అయ్యేలా చర్యలు చేపడతామన్నారు.

# ప్రజాప్రతినిధులకు.. లడ్డూలాంటి వార్త

- ఆదివారం కూడా వీఐపి బ్రేక్ దర్శనాలకు అనుమతి



**తిరుమల, మార్చి18(నినాదం న్యూస్):** ఏపీ ప్రజాప్రతినిధులకు కూడా టీటీడీ లడ్డూలాంటి కబురు పంపింది. ఇప్పటివరకు సోమవారం నుంచి గురువారం వరకు మాత్రమే వారి సిఫార్సులేఖలపై బ్రేక్ దర్శనాలు జారీ చేస్తుండగా.. ఇకపై ఆదివారం రోజు కూడా వారి సిఫార్సులేఖలపై బ్రేక్ దర్శనాలు జారీ చేసేందుకు టీటీడీ అంగీకరించింది. మొత్తంగా ఈప్రకటనతో ప్రజాప్రతినిధులకు ఊరట కలిగిందని చెప్పుకోవచ్చు. తెలంగాణ ప్రజా ప్రతినిధులకు ఇప్పటికే టీటీడీ శుభవార్త అందించింది. ఈ నెల 24వ తేదీ నుంచి తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫార్సులేఖల స్వీకరణ ప్రారంభించేందుకు ఏర్పాట్లు- చేస్తుంది. సోమ, మంగళవారాలలో విఐపి బ్రేక్ దర్శనాలు.. బుధ, గురువారాలలో 300 రూపాయల ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్లను తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫార్సు లేఖలపై జారీ చేయనుంది. ఇదే సమయంలో మరోవైపు ఏపీ ప్రజా ప్రతినిధులకు కూడా తీపి కబురు చెప్పింది.. ఇప్పటి వరకు వారానికి నాలుగు రోజులు మాత్రమే సిఫార్సు లేఖలు పరిగణలోకి తీసుకుంటున్న టిటిడి ఇకపై ఏపీ ప్రజా ప్రతినిధులకు సంబంధించిన సిఫార్సులేఖలపై ఆదివారం కూడా వీఐపీ బ్రేక్ దర్శనాలు జారీ చేయనుంది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తమ ప్రజా ప్రతినిధుల సిఫార్సులేఖలను తిరుమలలో పరిగణలోకి తీసుకోవాలంటూ ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకు వెళ్లడం.. వెంటనే ఏపీ సీఎం సానుకూలంగా స్పందిస్తూ తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సులేఖలపై వారానికి రెండు రోజులు బ్రేక్ దర్శనాలు.. మరో రెండు రోజులు విఐపి బ్రేక్ దర్శనాలు జారీ చేయాలంటూ టీటీడీని ఆదేశించడం.. అదే విషయాన్ని తెలంగాణ సీఎంకు తెలియజేయడంతో తెలంగాణ ప్రభుత్వం హర్షం వ్యక్తం చేసింది. మరోవైపు తెలంగాణ ప్రభుత్వం కూడా తిరుమలలో తమ ప్రతినిధిని ఓఎస్డీగా నియమించింది. రెండు రోజుల క్రితం శ్రీవారి దర్శనానికి విచ్చేసిన బీజేపీ ఎంపీ రఘునందన్ రావు అయితే ఏకంగా అటురాష్ట్ర ప్రభుత్వానికి ఇటు టీటీడీకి అల్టిమేటం ఇచ్చేశారు. రానున్న వేసవిలో తమ సిఫార్సు లేఖలు తెలంగాణ ప్రజలకు జారీ చేస్తున్నామని వాటిని పరిగణలోకి తీసుకోకపోతే తెలంగాణ ప్రజాప్రతినిధులు అందరూ తిరుమలకు చేరుకొని టీటీడీతో తేల్చుకుంటామంటూ హెచ్చరిక జారీ చేశారు. ఇదే అంశం రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి వెళ్లడం రెండు రోజుల క్రితం రాష్ట్ర రాజధాని అమరావతిలో జరిగిన శ్రీనివాస కళ్యాణం సందర్భంగా టిటిడి అధికారులకు సీఎం చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సులేఖల స్వీకరణను 24వ తేదీ నుంచి ప్రారంభిస్తున్నట్లు టిటిడి పత్రిక ప్రకటన విడుదల చేసింది.మరోవైపు సామాన్య భక్తులకు ఇబ్బంది కలగకుండా ఈ వీఐపీ బ్రేక్ దర్శనాలను టీటీడీ ఎలా సర్దుబాటు చేస్తుంది అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# బ్యాంక్ రుణాల అవకతవకలపై ఆందోళన

**రాజవొమ్మంగి, మార్చి18(నినాదం న్యూస్):** బ్యాంకు రుణాలు అవకతవకలపై స్థానిక వెలుగు కార్యాలయం వద్ద మహిళలు మంగళవారం ఆందోళన చేపట్టారు. మండలంలోని తంటికొండ పంచాయతీ వట్టిగడ్డ గ్రామానికి చెందిన డ్వాక్రా మహిళలకు రాజవొమ్మంగి యూనియన్ బ్యాంకులో 33 డ్వాక్రా సంఘాలు ఉండగా అందులో 15 డ్వాక్రా సంఘాలలో సంఘ సభ్యులు అనుమతులు, ఎటువంటి సమాచారం లేకుండా డ్వాక్రా రుణాలు మంజూరు చేసి బ్యాంకు ఖాతాలో జమ చేసి తిరిగి బ్యాంకు వారే తీసుకున్నారంటూ వట్టిగడ్డ గ్రామానికి చెందిన గ్రూపులకు చెందిన సుమారు వందమంది డ్వాక్రా మహిళలు రాజవొమ్మంగి వెలుగు ఆఫీస్ వద్ద ఆందోళన చేపట్టారు. తమకు రుణాలు మంజూరైనట్లు గాని డబ్బులు వేసినట్టుగాని తీసినట్లు- గాని ఏటువంటి విషయాలు తెలియదని మాకు తెలియకుండా బ్యాంకులో లావాదేవీలు ఎలా జరిగాయంటూ ఏపిఎం రామాంజనేయులు, ఎంఎంఎస్ సభ్యులను నిలదీశారు. ఈనేపథ్యంలో వెలుగు ఏపీఎం రామాంజనేయులు, ఎంఎంఎస్ లీడర్లు స్పందించి బుధవారం తమ ఒట్టిగడ్డ గ్రామంలో సమావేశం ఏర్పాటు- చేసి సమస్యలను తెలుసుకుని చర్యలు చేపడతామని డ్వాక్రా మహిళలకు హామీ ఇవ్వడంతో మహిళలు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో దూసరపాము ఎంపీటీసీ నల్ల సత్యనారాయణ, ఒట్టిగెడ్డ గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలకు అనుగుణంగా రుణాలు

- బ్యాంకర్లను కోరిన కలెక్టర్



**అమలాపురం, మార్చి18(నినాదం న్యూస్):** బ్యాంకు రుణంతో ముడిపడి ఉన్న సంక్షేమ పథకాల లక్ష్యాలకు అనుగుణంగా రుణాల కల్పన జరగాలని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ బ్యాంకర్లను కోరారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లో లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో కలెక్టర్ అధ్యక్షతన నాలుగవ త్రైమాసానికి సంబంధించి జిల్లా సంప్ర దింపు లు కమిటీ- జిల్లా స్థాయి సమీక్ష కమిటీ- సమావేశాలు సంయు క్తంగా నిర్వహించారు. 2024-25 సంవత్సరానికి జిల్లా వార్షిక ప్రణాళిక అమలులో భాగంగా సాధించిన ప్రగతి లక్ష్య సాధన పురోగతిపై సమీక్షించారు. కౌలు రైతులకు పంట రుణాలను తప్పనిసరిగా అందించాల్సిన బాధ్యత బ్యాంకర్లపై ఉందన్నారు. రూ.10 కోట్ల లోపు నిర్మాణ వ్యయంతో నిర్మించే వంతెనలకు బ్యాంకు రుణం అందించేందుకు యోచన చేయాలన్నారు. ఆ యొక్క రుణాన్ని టోల్ రూపంలో వసూల్ చేసి తిరిగి చెల్లిస్తారన్నారు. విదేశాలకు ఉద్యో గరీత్యా వెళ్లే వారికి అన్ని ప్రామాణిక అనుమతులను ఇప్పిస్తారన్నారు. విదేశాలకు వెళ్లే నిరుద్యోగ యువత కు ప్రాథమిక దశలో ఖర్చుల నిమిత్తం కనీసం రూ.3 లేదా రూ.4లక్షలు ఖర్చవుతుందన్నారు. ఈ యొక్క ఖర్చును రుణంగా ఇప్పించేందుకు బ్యాంకులు యోచన చేయాలని ఆయన సూచించారు. విదేశాల్లో స్థిరపడిన అనంతరం రుణాన్ని తిరిగి చెల్లిస్తార న్నారు. ఆర్థిక ప్రగతే లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు అమలు చేస్తున్న ప్రాయోజిత పథకాలను సఫలీకృతం చేయడంలో బ్యాంకర్ల పాత్ర కీలకమ న్నారు. రుణ ప్రణాళిక కింద నిర్దేశిరచిన లక్ష్యాలను పూర్తిస్థాయిలో చేరుకో నేందుకు కృషి చేయాలని కలెక్టర్ బ్యాంకర్లను కోరారు. ఈ ఆర్థిక సంవత్సరం వార్షిక రుణ ప్రణాళిక కింద డిసెంబరు 2024 నాటిక పురోగతిని చూస్తే వ్యవసాయ రంగానికి సంబంధించి 94.53 శాతం లక్ష్యాన్ని సాధించినట్లు- ఎంఎస్ఎంఇ నిర్దేశిత లక్ష్యసాధనలో 103.91 శాతం సాధించినట్లు- తెలిపారు ప్రాధా న్యతా రంగానికి సంబంధించి నిర్దేశిత లక్ష్యాలలో 97.63 శాతాన్ని సాధించిన ట్లు- తెలిపారు. మొత్తం నిర్దేశితే లక్ష్యాలలో 99.69 శాతం రుణ లక్ష్యాలను సాధించినట్లు- తెలిపారు. వివిధ పథకాల కింద ప్రతిపా దించిన యూనిట్లకు సభ్యుల అనుమతితో ఆమోదించారు. జిల్లాలో కొబ్బరి ముడిసరుకు ఆధారిత పరిశ్రమ స్థాపన-కై- ఇతోధి కంగా రుణాలు వివిధ పథకాల ద్వారా కల్పించి కోనసీమ ప్రజానీకం జీవనోపా దులను మెరు గుపరిచే దిశగా అధికా రులు బ్యాం కర్లు పూర్తి సమన్వయం వహించాలన్నారు. తీర ప్రాంత ఆవా సాలకు ప్రధాన మంత్రి సూర్యఘర్ పథకం ద్వారా ఒక్కొక్క ఆవాసానికి ఒక్కొక్క సూర్య ఘర్ యూనిట్ యుపిఎస్తో ఏర్పాటు- చేసేందుకు నాబార్డ్ ద్వారా ఏర్పాటు-కు ప్రతిపాదిం చాలన్నారు. అదేవిధంగా యూనిట్ల ఏర్పాటు-కు ఏపీ ట్రాన్స్కో అధికారులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ప్రధాన మంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం, స్టాండప్ ఇండియా, ప్రధానమంత్రి ముద్రా యోజన, పీఎం స్వానిధి, ఎపి టిడ్కో పిఎంఎవై, రుణాల కల్పన ఆర్థిక అక్షరాస్యత పెంపుదల తదితరాలపైనా సమా వేశంలో సమీక్షించారు. బ్యాంకింగ్ రంగ సేవల ద్వారా ఆర్థిక చేయూత అన్ని రంగా లకు అందిం చాలన్నారు. దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం లేకుండా చూడాలని సూచించారు. జిల్లాలోని అన్ని బ్యాంకులకు నిర్దేశిరచిన పలురకాల రుణ లక్ష్యాలు, సాధిం చిన ప్రగతిని ఆయా బ్యాంకుల ప్రతినిధుల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. అర్హులైన వివిధ కార్పొరే షన్ల లబ్ధిదారులకు చేనేతలకు, మత్స్య కారులకు రుణాలు అందించి ఆర్థికంగా చేయూ తనివ్వాలన్నారు. అంతేకాకుండా ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వాలు అమలు చేస్తున్న అన్ని రకాల సంక్షేమ పథకాలపె దృష్టి సారించాలని బ్యాంకు అధికారులకు సూచించారు. ఎంఎస్ఎంఇ రుణాల ను కేంద్రం సులభతరం చేసిందని జీవన నాణ్యత పెంచ డానికి దేశ ఆర్థిక అభివృద్ధికి వెన్నె ము-కై-న ఎంఎస్ఎంఇలు మరిన్ని నెలకొల్పితే ఉపాధి, వ్యాపార అవకాశాలు సష్టించి ఆర్థిక అభివృద్ధికి చేయూతని స్తాయన్నారు. చివరిగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అంధుల కొరకు బ్రెయిలీ లిపితో రూ పొందించిన ఆర్థిక అక్షరాస్యత పుస్తకాన్ని ఆవిష్కరించారు. తొలుతగా జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ కేశవ వర్మ డిసిసి, డిఎల్ఆర్‌సి సమావేశానికి సంబంధించిన గత సమావేశపు యూనిట్లపై తీసుకున్న చర్యలను అజెండా, వివరాలను తెలియజేశారు. కార్యక్రమంలో ఆర్‌బిఐ మేనేజర్ నవీన్ లీడ్ బ్యాంక్ కన్వీనర్ సాయి మనోహర్, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ పి.కేశవవర్మ, డిఆర్‌డిఎ పీడీ శివశంకర ప్రసాద్, వ్యవసాయ అధికారి బోసు బాబు, ట్రాన్స్‌కో ఎస్ఇ ఎస్.రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

# 50 ఏళ్లకే పెన్షన్ ప్రతిపాదన ఆలోచిస్తాం

- కేవలం మరణించిన వారి పెన్షన్లు మాత్రమే తొలగించాం
- మండలిలో పెన్షన్లపై సభ్యుల ప్రశ్నలకు మంత్రి సమాధానం



**అమరావతి, మార్చి18(నినాదం న్యూస్):** 50 ఏళ్లకు పెన్షన్లు ఇచ్చేందుకు పరిశీలన చేస్తు న్నామని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు యాభై ఏళ్లకే పెన్షన్లు ఇచ్చేందుకు ప్రణాళికలు రూపొం దిస్తున్నాం. గత ప్రభుత్వం వెయ్యి రూపాయలు పెంచటానికి ఐదేళ్ల సమయం తీసుకుంది. మేము రాగానే వెంటనే ఒక వెయ్యి పెంచాం అని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మండలిలో పలువురు సభ్యుల ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తొలిసారి పెన్షన్లు మొదలుపెట్టారు. 2014లో పెన్షన్ వెయ్యి నుంచి రెండు వేలకు టీడీపీ ప్రభుత్వం పెంచింది. వృద్ధాప్య పెన్షన్లతో పాటు మత్స్యకార, ట్రాన్స్ జెండర్ పెన్షన్లు కూడా ఇస్తున్నాం. కేవలం మరణించిన వారి పెన్షన్లు మాత్రమే తొలగించాం అని వివరించారు. ఏపీ శాసనమండలిలో పెన్షన్లపై వైసీపీ సభ్యులు ప్రశ్నలు సంధించారు. వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అయ్యే సమయానికి 53 లక్షల మందికి పెన్షన్‌లు ఉన్నాయని, కూటమి అధికారంలోకి వచ్చే సమయానికి 65 లక్షలకు పెన్షన్లు పెరిగాయని వైసీపీ ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పేర్కొన్నారు. ఇప్పుడు పెన్షన్లు ఎన్ని తొలగించారని ప్రశ్నించారు. కూటమి అధికారంలోకి వచ్చాక 1.89 లక్షల మందికి తగ్గించారని, బడ్జెట్‌లో ఉన్న పెన్షన్లకి సరిపడా కేటాయింపులు చేయలేదని వైసీపీ ఎమ్మెల్సీ ఇజ్రాయేల్ ఫైర్ అయ్యారు. వైసీపీ సభ్యుల ప్రశ్నలకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సమాధానం ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో ఇబ్బడిముబ్బడిగా పెన్షన్లు మంజూరు చేసింది. కూటమి అధికారంలోకి వచ్చాక 1.89 లక్షల మందికి తగ్గించారు. బడ్జెట్‌లో ఉన్న పెన్షన్లకి సరిపడా కేటాయింపులు చేయలేదు. మీరు 50 ఏళ్లకే ఇస్తామన్న పెన్షన్లు ఇస్తారా? లేదా?. పెన్షన్ల పరిశీలన అంటూ తగ్గిస్తూ వెళ్తున్నారు. కూటమి నేతలు హామీ ఇచ్చిన విధంగా అర్హులకు పెన్షన్లు ఇవ్వాలని వైసీపీ ఎమ్మెల్సీ ఇజ్రాయేల్ డిమాండ్ చేశారు. 'జగన్ ముఖ్యమంత్రి అయ్యే సమయానికి 53 లక్షల మందికి పెన్షన్లు ఉన్నాయి. కూటమి అధికారంలోకి వచ్చే సమయానికి 65 లక్షలకు పెన్షన్లు పెరిగాయి. ఇప్పుడు పెన్షన్లు తొలగిస్తే ఎన్ని తొలగించారు?' అని ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ ప్రశ్నించారు. 'యాభై ఏళ్లకే పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చారు. కొత్త ప్రభుత్వం వచ్చి 10 నెలలు గడుస్తున్నా ఇంతవరకూ ఏ ప్రతిపాదన చేయలేదని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పేరొన్నారు.

# థర్డ్ డిగ్రీ ప్రయోగించారా?

- పోసానికి న్యాయమూర్తి ప్రశ్న



**గుంటూరు, మార్చి18 (నినాదం న్యూస్):** థర్డ్ డిగ్రీ ప్రయోగించారా అంటూ సినీ నటుడు పోసాని కృష్ణ మురళిని గుంటూరు కోర్టు న్యాయమూర్తి ప్రశ్నిం చారు. సీఐడీ విచారణపై పోసానిని గుంటూరు కోర్టు జడ్జి ప్రశ్నించారు.. విచారణ సక్రమంగా జరిగిందా? థర్డ్ డిగ్రీ వాడారా? అని ప్రశ్నించగా.. జడ్జి ప్రశ్నలకు సమాధానమిచ్చిన పోసాని.. థర్డ్ డిగ్రీ ఉపయోగించలేదు, లాయర్ల సమక్షంలోనే విచారణ జరిగిందని తెలిపారు.. ఇక, గుంటూరు కోర్టులో విచారణ ముగిసిన తర్వాత.. గుంటూరు సబ్ జైల్‌కు పోసాని కృష్ణమురళిని తరలించారు. పోసాని కృష్ణ మురళిని సీఐడీ పోలీసులు ప్రశ్నించారు.. నాలుగు గంటలపాటు- పోసానిని విచారించారు పోలీసులు.. విచారణలో అనేక అంశాలపై పోసాని ప్రశ్నించారు.. అయితే, సమయం సరిపోకపోవడంతో మరోసారి పోలీసుల విచారణకు అడిగే అవకాశం ఉందంటున్నారు.. మరోవైపు, పోసాని కృష్ణమురళి పై సీఐడీ పోలీసులు నమోదు చేసిన కేసులో బెయిల్ పిటిషన్‌పై విచారణ రేపటికి వాయిదా పడింది.. అయితే, సీఐడీ పోలీసుల విచారణ అనంతరం మరో సారి గుంటూరు జీజీహెచ్‌కు పోసాని కృష్ణ మురళిని తరలించారు వైద్య పరీక్షలు నిర్వహించారు.. వైద్య పరీక్షలు అనంతరం పోసానిని గుంటూరు జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కోర్టులో హాజరు పరిచారు సీఐడీ పోలీసులు..

# తిరుమలలో 25,30 విఐపి దర్శనాలు రద్దు

**తిరుమల, మార్చి18(నినాదం న్యూస్):** మార్చి 25, 30న తిరుమలలో వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేస్తున్నట్లు- టిటిడి అధికారులు తెలిపారు. మార్చి 25న శ్రీవారి కోయిల్ అల్వార్ తిరుమంజనం, మార్చి 30 ఉగాదిన శ్రీవారి ఆస్థానం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు- అధికారులు వెల్లడించింది. ఈ సందర్భంగా వీఐపీ బ్రేక్ దర్శనాలను రద్దు చేస్తున్నట్లు- వెల్లడించారు. అలాగే శ్రీవారి ఆలయంలో నిర్వహించే అష్టదళ పాదపద్మారాధన సేవ సైతం రద్దు చేస్తున్నట్లు- స్పష్టం చేశారు. ఈ షెడ్యూల్ ప్రకారం వీఐపీ భక్తులు తిరుమల శ్రీవారి దర్శన ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులు సూచించారు.

## మిల్లర్ల దోపిడీ నుంచి రైతాంగాన్ని కాపాడాలి



**కోదాడ, మార్చి 18(నినాదం న్యూస్):** వరి కోతలు మొదలయ్యాయని, తక్షణమే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మిల్లర్ల దోపిడీ నుండి రైతాంగాన్ని కాపాడాలని తెలుగు రైతు సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు డిమాండ్ చేసారు. మంగళవారం కోదాడ రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో ఆర్డీఓ సూర్యనారాయణకు రైస్ మిలర్లు, కమీషన్ ఏజెంట్లు మద్దతు ధర చెల్లించకుండా తరుగు పేరుతో తూకాన్ని తగ్గిస్తూ రైతాంగాన్ని దోపిడీ చేస్తున్న తీరును వివరించారు. ఈ దోపిడీని అరికట్టాలంటే తక్షణమే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ ఆర్డీఓకు వినతి పత్రాన్ని అందజేశారు. అఖిలపక్ష రైతు సంఘాల ప్రతినిధుల సమక్షంలో రైస్ మిలర్స్ అసోసియేషన్, కమీషన్ ఏజెంట్స్ అసోసియేషన్ సభ్యులతో ఆర్డీవో ఒక సమావేశాన్ని నిర్వహించి ప్రభుత్వ నిబంధనలను తూచ తప్పకుండా పాటించాలని, పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకొంటామని హెచ్చరించాలని కోరారు. అలా చేయని పక్షంలో మిల్లర్ల దోపిడీకి గురై అమాయక రైతాంగం తీవ్రంగా నష్టపోతుందని ఆవేదన వ్యక్తం చేసారు.

## శాసనసభలో చారిత్రాత్మక బిల్లులు ప్రవేశపెట్టిన ప్రభుత్వం

### -ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం తమ చిత్తుద్ధిని చాటుకుంది

### -తెలంగాణ మలిదశ ఉద్యమకారులు కాంగ్రెస్ నాయకులు రాయపూడి వెంకటనారాయణ



**కోదాడ,మార్చి 18 (నినాదం న్యూస్):** బీసీలకు 42% రిజర్వేషన్ , ఎస్సీ వర్గీకరణ బిల్లులు అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదింప చేయడంతో కాంగ్రెస్ ప్రభుత్వం తమ చిత్తశుద్ధిని చాటుకుందని కాంగ్రెస్ నాయకులు తెలంగాణ మలిదశ ఉద్యమకారుల రాయపూడి వెంకటనారాయణ పేర్కొన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ... అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్రలో ఇచ్చిన మాట ప్రకారం ఈ బిల్లులను రేవంత్ ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. ఈ బిల్లులను పార్లమెంట్లో ఆమోదింప చేసినందుకు కేంద్ర ప్రభుత్వం ముందుకు రావాలని, కేంద్రంపై రాష్ట్ర బిజెపి నాయకులు ఒత్తిడి తీసుకురావాలని అన్నారు. బీసీ కులగనన ఎస్సీ వర్గీకరణ లో సబ్ కమిటీ చైర్మన్గా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పాత్ర చరిత్రలో నిలిచిపోతుందని, రెండు బిల్లులు అసెంబ్లీలో ఆమోదింప చేయడంలో ఆయన కీలకపాత్ర పోషించారని గుర్తు చేశారు.

## అక్రమ అరెస్ట్లు అప్రజాస్వామికం

### -తెలంగాణ ఉద్యమ కారుడు, బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు ఇమ్రాన్ ఖాన్



**కోదాడ, మార్చి 18(నినాదం న్యూస్):** కొలువులు ఇవ్వడానికి చాతగాని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థి, యువజన సంఘాలను అక్రమంగా అరెస్టులు చేసి అడ్డుకుంటుందని బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు ఇమ్రాన్ ఖాన్ అన్నారు. మంగళవారం కోదాడలో టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం విద్యార్థుల నాయకులను అరెస్టు చేయడం ఇది అప్రజా స్వామికం, నిరంకుశ పాలనకు, ప్రభుత్వ, పాలకుల చేతగాని తనానికి నిదర్శనం అని ఆయన అన్నారు. అక్రమ అరెస్టులను, ప్రభుత్వ మరియు పాలకుల వైఖరిని, ఖండిస్తున్నాము అన్నారు. ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించకుండా , ఉద్యోగాలు భర్త చేయకుండా కాలయాపన చేస్తుందని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని తెలిపారు. అక్రమ అరెస్టుతో, ఉద్యమాన్ని ఆపలేరని తెలిపారు. అరెస్ట్ అయిన వారిలోఆసిఫ్,నసీర్,రాహుల్,వంశీ,ప్రభు,హేమంత్ గాని తదితరులు వున్నారు

## ట్రినిటీ హై స్కూల్ కిడ్స్ జోన్లో జంగిల్ సఫారీ




**చౌటుప్పల్, మార్చి18(నినాదం న్యూస్):** పట్టణ కేంద్రంలోని ట్రినిటీ హై స్కూల్ కిడ్స్ జోన్లో మంగళవారం చిన్నపిల్లలకు జంగిల్ సఫారీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ట్రినిటీ స్కూల్ డైరెక్టర్ కం ప్రిన్సిపాల్ ఉజ్జిని మంజుల పాల్గొని మాట్లాడుతూ కిడ్స్ జోన్ ఎల్కేజీ యూకేజీ విద్యార్థులకు అడవిలో ఉన్న జంతువుల పేర్లను , జంతువులు చూడగానే గుర్తించగలిగే మేధస్సు ఉంటుందన్నారు. అడవిలో ఉన్న వివిధ రకాల వృక్షాల ఉపయోగాలు పిల్లలకు తెలియజేశారు .అలాగే ప్రకృతి కాపాడాలని , నీటిని వృధా చేయవద్దని విద్యార్థులకు సూచిచారు. ఈ కార్యక్రమంలో ట్రినిటీ స్కూల్ చైర్మన్ కే వి బి కృష్ణారావు ,కిడ్స్ జోన్ ఇంచార్జ్ లోవ కుమారి, స్వరూప ,సుమలత ,భార్గవి ,ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల పాలాభిషేకం

### -బీసీ బిల్లు చారిత్రాత్మకం



**భీమదేవరపల్లి మార్చ్ 18 (నినాదం న్యూస్):** హుస్నాబాద్ నియోజకవర్గంలోని భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో మంగళవారం సాయంత్రం కాంగ్రెస్ నాయకులు చారిత్రాత్మక బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చేందుకు తెలంగాణ అసెంబ్లీ చట్టం చేసినందుకు స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్రం బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్టంపల్లి ఐలయ్య, మాజీ మండల అధ్యక్షుడు ఊస కోయిల ప్రకాష్, కొత్తకొండ దేవస్థానం చైర్మన్ చంద్రశేఖర్ గుప్తా,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జక్కుల అనిల్ గణవేని కొమరయ్య, గజ్జల రమేష్, పొన్నాల మురళి, డాక్టర్ ఎదులపురం తిరుపతి, బొల్లంపల్లి రమేష్, జైపాల్ రెడ్డి, హరికృష్ణ, పూర్ణచందర్, గుడిగందుల రాజు, ప్రశాంత్, మహేందర్, రంగు మణిదీప్ అరవింద్ గౌడ్ వేణు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పాలన అస్తవ్యస్తం...

- -సారూ... జర గ్రామాల ప్రజల్ని పట్టించుకోండి
- -దోమలకు ఆవాసంగా డ్రైనేజీ కాలువలు
- -ప్రజలకు కరువైన జవాబుదారితనం
- -ప్రజల ఆరోగ్యంపై నిర్లక్ష్య ధోరణిలో అధికారులు







**సుల్తానాబాద్, మార్చి 18 (నినాదం న్యూస్):** సుల్తానాబాద్ మండలం చిన్నకల్వల గ్రామంలో మురుగు కాల్వలు శుభ్రం చేయక నీటి నిల్వలు ఉండడంతో దోమలు విపరీతంగా పెరిగి రాత్రి పగలు తేడా లేకుండా ప్రజలను కుడుతున్నాయి. దీంతో జనం సాయంత్రం అయిందంటే చాలు ఇంటి ముందు నిలబడడానికి జంకు తున్నారు. ఇంతజరుగుతున్న పాలకవర్గం లేక దోమల నివా రణ పై మాట్లాడే వారే కరువయ్యారు. ప్రత్యేక అధికారుల పాలనలో పారిశుద్ధంపై శ్రద్ధ వహించక పోవడంతో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్న ట్టుంది. సర్పంచుల పదవీ కాలం ముగియడంలో ప్రత్యే కాధికారుల పాలనకొనసాగుతున్నాయి.మండలం లోని గ్రామ పంచాయతీలను ప్రత్యే కాధికారులు పట్టించుకోక పోవడంతో పారిశుభ్ర్యం అధ్వానం గా తయారైంది. పంచాయతీల నిర్వహణకు ఖ ర్చు విషయంలో ప్రత్యేకాధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దీంతో భారమంతా ఆయా గ్రామాల కార్యదర్శులపైనేపడుతోంది. ప్రత్యేక పా లనతో ప్రత్యేక అధికారులు గ్రామ పంచాయతీలో నిధులు లేక, ప్రజల సమస్యలు పరిష్కారం కావ డం లేదని చేతులు దులుపుకుంటున్నారు. ప్రభు త్వం పరిపాలన సౌల భ్యం కొరకు, గ్రామానికి, మండలానికి ప్రత్యేక అధికారి లను నియమించి నప్పటికీ పాలన గ్రామీణ ప్రాంతంలో అస్తవ్యస్తంగా తయారయింది. ఏ గ్రామంలో చూసినా పారి శుధ్యం లోపం కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది కనీస సౌకర్యాలు లేక గ్రామాల్లో ప్రజల సమ స్యలతో ఇబ్బందులు గురవు తున్నారు. ప్రజారోగ్యం పై ప్రభుత్వ అధికారుల పనితీరు రోడ్డుమీద సున్నం లాగే ఉంటుందని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా గ్రామాలలో పారిశుధ్యం పై శ్రద్ధ వహించా లని, దోమల నివారణకు చర్యలు చేపట్టాలని ప్ర జలు కోరుతున్నారు.

# రసమయి ఒళ్ళు దగ్గర పెట్టుకో

### -ఎమ్మెల్యే కవ్వంపల్లిపై నిరాధారమైన ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోం

### -జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్ సవాల్



**కరీంనగర్, మార్చి 18(నినాదం న్యూస్) :** మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పై మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ చేసిన ఆరోపణలను కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్ తీవ్రంగా ఖండించారు.కరీంనగర్ లో జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రసమయి బాలకిషన్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పై నిరాధారమైన ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమని తగిన శాస్తి చేయవలసి ఉంటుందని హెచ్చరించారు. రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా పనిచేసిన వ్యక్తి పీహెచ్డీ చదివిన వ్యక్తికి ఎల్వోసీ మీద సీఎంఆర్ఎఫ్ మీద కనీస విషయ పరిజ్ఞానం లేకపోవడం బాధాకరమని, అసలు ఎల్వోసీలు ఏ ఆసుపత్రులకు ఇస్తారో తెలియని వ్యక్తి రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఏ విధంగా పని చేశారో అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులకు, ముఖ్యంగా నిమ్స్ లాంటి ఆసుపత్రులకు ఇచ్చే ఎల్ఓసి లలో ఎవరి ప్రమేయం ఉండదని నేరుగా ప్రభుత్వం నుండి ఆసుపత్రికి డబ్బులు వెళతాయి అన్న కనీస పరిజ్ఞానం లేని వ్యక్తి రసమయి బాలకిషన్ అని ఆయన అన్నారు. ఉన్నత విద్యావంతుడు డాక్టర్ అయిన కవంపల్లి సత్యనారాయణ మానకొండూరు ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటినుండి ఒక ఆరోగ్య ప్రదాతగా మారి కుల మతాలకతీతంగా వేల మందికి ఆసుపత్రి ఖర్చులకు ఎల్ఓసిలు, సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఇప్పిస్తుంటే అది చూసి ఓర్వలేని రసమయి బాలకిషన్ వాటిలో కోట్ల రూపాయల కుంభకోణం జరుగుతుందని నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని, వారు చేస్తున్న ఆరోపణలపై కాంగ్రెస్ పార్టీ పక్షాన బహిరంగ చర్చకు సిద్ధమని, రసమయి బాలకిషన్ కు దమ్ముంటే పూర్తి ఆధారాలతో సహా అలుగునూర్ చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ విగ్రహం దగ్గరికి వచ్చి ఆయన ఎమ్మెల్యే పై చేసిన ఆరోపణలను నిరూపించాలని సవాల్ విసిరారు. లేనిపక్షంలో అదే అంబేద్కర్ విగ్రహం దగ్గర ముక్కు నేలకు రాసి ఎమ్మెల్యే కి మానకొండూరు నియోజకవర్గం ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు జీడి రమేష్, మీసాల సాయిలు,దండి రవీందర్, అస్తపురం రమేష్, దుబ్బాసి కుమార్,సముద్రాల అజయ్, బోయినపల్లి చంద్రయ్య, మెరుగు సంపత్, అందే పరశురాములు, తంగేళ్ల కిరణ్, గాలి అనిల్ కుమార్, బత్తుల రాజకుమార్, అక్కపల్లి మల్లేశం, దావ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కుంభమేళా ఓ అద్భుత కార్యక్రమం

### లోక్సభలో ప్రధాని మోడీ అభినందనలు



**న్యూఢిల్లీ,మార్చి18(నినాదం న్యూస్):** కుంభమేళా ద్వారా భారత వైభవాన్ని యావత్ ప్రపంచం వీక్షించిందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీఅన్నారు. ఎంతో పరమపవిత్రంగా ఈ క్రతువు జరిగిన తీరు ప్రపంచాన్ని కూడా అబ్బురపరచిందని అన్నారు. మంగళవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ లోక్సభలో కుంభమేళా గురించి ప్రస్తావించారు. ప్రయాగరాజ్లో కుంభమేళా విజయవంతంగా నిర్వహించడం సమిష్టి కృషికి అసల్కెన ఉదాహరణ అని వ్యాఖ్యానించారు. కుంభమేళా విజయవంతం చేసేందుకు ఎందరో తమ వంతు పాత్ర పోషించారు. ఆ కర్మ యోగులందరికీ నా ధన్యవాదాలని అన్నారు. భిన్నత్వంలో ఏకత్వానికి ఆలవాలమైన భారత సంస్కృతి కుంభమేళాలో ఆవిష్కృతమైందని ప్రధాని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా చెలరేగుతున్న యుద్ధాల కారణంగా దేశాల మధ్య ఎడం పెరుగుతున్న నేపథ్యంలో భారత దేశం.. భిన్నత్వంలో ఏకత్వమే తన ప్రత్యేకత అని కుంభమేళాతో గొప్పగా చాటుకుందని పేర్కొన్నారు. మహా కుంభమేళాలో యువతరం పెద్ద ఎత్తున పాల్గొనడంపై కూడా ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. సంప్రదాయాలను ఆధ్యాత్మికతను యువత సగర్వంగా అందిపుచ్చుకున్నదని వ్యాఖ్యానించారు.కుంభమేళాలో భారత వైభవాన్ని యావత్ ప్రపంచం చూసింది. ఈ మహాసంరంభంలో యావత్ దేశం ఉత్సాహంగా పాల్గొంది. భవిష్యత్తు తరాలకు ఈ సంరంభం స్ఫూర్తిగా నిలుస్తుంది. భారత్ శక్తి సామర్థ్యాలను ప్రశ్నించే వారికి కుంభమేళా విజయం తగిన జవాబు ఇచ్చింది. 144 ఏళ్లకోసారి వచ్చే మహాకుంభమేళా 45 రోజుల పాటు యావత్ ప్రపంచం ఆశ్చర్య పోయే రీతిలో జరిగిన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 26తో ముగిసిన ఈ మహా సంరంభంలో ఏకంగా 66 కోట్ల మంది పాల్గొన్నారు. ప్రయాగ్రాజ్లోని త్రివేణీ సంగమంలో పవిత్రస్నానం ఆచరించి ఆధ్యాత్మిక ఆనందాన్ని అనుభవించారు. ఇక ఫిబ్రవరి 5న ప్రధాని మోదీ కూడా స్వయంగా గంగా, యమున, సరస్వతీ నదుల సమాగమమైన త్రివేణీ సంగమంలో పుణ్య స్నానం చేశారు. గంగా నదికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుంభమేళాలో అక్కడక్కడా కొన్ని అపశృతులు చోటు- చేసుకున్నాయి. జనవరి 29న మౌని అమావాస్య సందర్భంగా తొక్కిసలాట జరిగింది. ఈ ప్రమాదంలో 30 మంది మరణించినట్టు యూపీ ప్రభుత్వం పేర్కొంది.

# కిలాడీ లేడీ అరెస్టు



**వరంగల్,మార్చి18(నినాదం న్యూస్):** కిలాడీ లేడీని పోలీసులు అరెస్టు చేశారు. గంజాయి, డ్రగ్స్ మత్తులో ఆ లేడీ చేసిన అరాచకాలకు పోలీసులే అవాక్కయ్యారు. కొద్ది రోజుల క్రితం ఓ మైనర్ బాలిక తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదుతో విచారణ చేపట్టిన పోలీసులకు సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. వరంగల్లో ఓ కిలేడీ అరాచకాలు ఒళ్లు గగుర్పొడిచేలా చేస్తున్నాయి. అమాయక ఆడపిల్లలే లక్ష్యంగా ఆమె చేసిన ఘోరాలు సినీ స్టోరీని తలపిస్తున్నాయి. మత్తు మందులకు అలవాటు పడి ముఠాగా ఏర్పడిన వారంతా చేసిన అకృత్యాలు పోలీసులనే అవాక్కయ్యేలా చేస్తున్నాయి. వారు చేసిన దారుణాలు తెలుసుకుంటే ఆడపిల్లలను పాఠశాలలకు పంపాలంటేనే భయం వేస్తుంది. హనుమకొండ జిల్లా దామెర మండలానికి చెందిన ఓ కిలాడీ లేడీ కొంతకాలంగా వరంగల్ మిల్స్ కాలనీలో నివాసం ఉంటోంది. డ్రగ్స్కు బానిసైన ఆ లేడీ తనతోపాటు డ్రగ్స్కు అలవాటు పడిన ఓ అమ్మాయి, నలుగురు యువకులతో కలిసి ముఠా ఏర్పడిరది. సోషల్ మీడియాలో అట్రాక్షన్ కోసం ఫోటోలతో పాటు వీడియోలు పెడుతూ పలువురుని ఈ ముఠా తమ వైపుకు తిప్పుకుంది. మైనర్ బాలికలే లక్ష్యంగా ఈ కిలాడీ లేడీ వరంగల్లోని సంపన్నుల కాలనీలు, కార్పొరేట్ పాఠశాలల వద్ద రెక్కీ నిర్వహించేవారు. వరంగల్ పరిధిలో పాఠశాలకు వెళ్లి వచ్చే సమయంలో ఎంపిక చేసుకున్న బాలికలతో మాటలు కలిపి.. వారికి దగ్గరవుతూ ఆ అమ్మాయిలను యువకులకు ఎరగా వేసి.. వచ్చే డబ్బులతో ఈ ముఠా జల్సాలు చేస్తున్నారు. అయితే కిలాడీ లేడీకి డబ్బులు ఇచ్చే మానవ మృగాలు బాలికలు మత్తులో ఉండగా వారిపై అత్యాచారాలు చేసేవారు. బాలికలు పూర్తిగా స్పృహలోకి రాగానే కిలాడీ లేడీ గ్యాంగ్ వారిని ఎక్కడి నుంచి తీసుకువచ్చారో అక్కడే వదిలేసి వెళతారు. ఈ ముఠా దాదాపు ఏడాదిన్నరగా ఇలాంటి పనులు చేస్తూ.. బాలికల జీవితాలను నాశనం చేసింది. కిడ్నాప్ చేసిన బాలికలను ఉమ్మడి వరంగల్ జిల్లాల్లోని పలు ప్రాంతాలతోపాటు పక్క జిల్లాలకు కూడా తరలించినట్లు సమాచారం. అయితే వరంగల్ మిల్స్ కాలనీ పోలీస స్టేషన్ పరిధిలో మూడు రోజుల క్రితం ఓ బాలిక మిస్సింగ్తో ఆమె తల్లిదండ్రులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలోనే ఇంటికి చేరుకున్న బాలికను ఆరా తీయగా తనను ఓ మహిళ కిడ్నాప్ చేసి తీసుకువెళ్లిందని, ఆ తర్వాత తనకు ఏం జరిగిందో తెలియదని, స్పృహలోకి వచ్చాక వదిలేసి వెళ్లారని చెప్పింది. బాలికకు వైద్య పరీక్షలు నిర్వహించగా ఆమెకు డ్రగ్స్ ఇచ్చినట్లు తేలినట్లు సమాచారం. ఆ బాలిక చెప్పిన వివరాలు, ఆనవాళ్లు ఆధారంగా దర్యాప్తు చేపట్టిన పోలీసులకు లేడీ గ్యాంగ్ చేస్తున్న అరాచకాలు తెలిసాయి. ఆమెతోపాటు మరో ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## ముత్యంపేట తుమ్మ చెరువులో అనుమానాస్పద శవం

**మల్యాల, మార్చి 18 (నినాదం న్యూస్):** మండలంలోని ముత్యంపేట గ్రామ శివారులోని కొండగట్టు దిగువ ప్రాంతాన గల తుమ్మ చెరువులో గుర్తుతెలియని శవం అనుమానాస్పదంగా లభించింది. మృతుడి వయసు (50 )సంవత్సరాల లోపు ఉంటుందని శవం పూర్తిగా కుళ్ళీ పోయి ఉండడంతో ఘటన స్థలంలో పూడ్చి పంచాయతీ కారోబార్ పైడిపల్లి రాజేశ్వర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై నరేష్ వివరించారు.

## ఫోర్త్ సిటీ కాదు..ఫోర్ బ్రదర్స్ సిటీ

### -శంభీపూర్ వ్యాఖ్యలపై మండిపడ్డ శ్రీధర్ బాబు

**హైదరాబాద్, మార్చి18(నినాదం న్యూస్):** బిఆర్ఎస్ ఎంఎల్సి శంబిపూర్ రాజు, మంత్రి శ్రీధర్ బాబు మధ్య మాటల యుద్ధం నెలకొంది. శాసన మండలిలో ఎంఎల్సి శంబిపూర్ వ్యాఖ్యలపై మంత్రి శ్రీధర్ బాబు మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం కడుతోంది ఫోర్త్ సిటీ కాదు అని, ఫోర్ బ్రదర్స్ సిటీ- అని శంభీపూర్ రాజు అనడంతో శ్రీధర్ బాబు ఊగిపోయారు. సభలో ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని బాబు హితువు పలికారు. శాసన సభలో ఇంతకంటే దారుణంగా మాట్లాడుతున్నారని శంబిపూర్ వివరణ ఇచ్చారు. వేరే సభ విషయాలు ఈ సభలో అనవసరమని ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అనడంతో ఈ అంశం సద్దుమణిగింది.

## ట్రిపుల్ఆర్తో హైదరాబాద్కు మహర్దశ

### -రోడ్ల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెల్లడి

**హైదరాబాద్, మార్చి18 (నినాదం న్యూస్):** ఆర్ఆర్ఆర్ దక్షిణభాగం అల్కెన్ మెంట్ చేసి కేంద్రానికి పంపుతామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ఆర్ఆర్ఆర్ గురించి కేంద్రమంత్రి గడ్కరీతో పలుమార్లు చర్చలు జరిపామని అన్నారు. ఆర్ఆర్ఆర్ పూర్తయితే హైదరాబాద్ రూపురేఖలు మారిపోతాయని చెప్పారు. వాళ్ల మాదిరిగా తమకు రోడ్లు అమ్ముకునే అలవాటు లేదని బిఆర్ఎస్పై విమర్శలు గుప్పించారు. భూసేకరణకు సంబంధించి సహకరించాలని కోరుతున్నానని వెల్లడిరచారు. భూములకు మార్కెట్ ధర ప్రకారం చెల్లింపులు చేస్తామన్నారు. అధికారులపై దాడులు చేయించి అభివృద్ధిని అడ్డుకోవద్దని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హెచ్చరించారు. ఇప్పటికే కేంద్రమంత్రి గడ్కరీని పలుమార్లు కలిసి చర్చించామని, మరో రెండు నెలల్లో అనుమతులు వస్తాయని అన్నారు. మూడు,నాలుగేళ్లలో దీనిని పూర్తి చేస్తామని అన్నారు.

## తాగునీటి సరఫరాలో సంక్షోభం లేదు

### -శాసనమండలిలో మంత్రి సీతక్క వెల్లడి

**హైదరాబాద్, మార్చి18(నినాదం న్యూస్):** ప్రస్తుతం తాగునీటి సరఫరాలో ఎలాంటి సంక్షోభం లేదని మంత్రి సీతక్క తెలిపారు. నీటి సరఫరాకు ఆటంకం ఏర్పడితే ప్రత్యామ్నాయం ఏర్పాట్లు చేశామని స్పష్టం చేశారు. మంగళవారం శాసన మండలిలో ఆమె మాట్లాడారు. భూగర్భ జలవనరులను కూడా సిద్ధంగా ఉంచామని, నీటి సరఫరాను అనునిత్యం పరిశీలిస్తున్నామని, నీటి సమస్యలపై ఫిర్యాదులకు టోల్ఫ్రీ నంబర్ కూడా ఏర్పాటు- చేశామని వివరించారు. వేసవిలో నిరంతరం తాగునీటి కోసం రిజర్వాయర్ల నుంచి నీటిని సరఫరా చేస్తామని, నీటి సరఫరా అవసరాలకు 2024 జనవరి నుంచి ఇప్పటివరకు రూ.298 కోట్లు- మంజూరు చేశామన్నారు. 34 భారీ తాగునీటి సరఫరా పథకాల కోసం రూ.745 కోట్లు- కేటాయించామని, గ్రామాల్లో నీటి అవసరాల కోసం రూ.175 కోట్లతో ప్రతిపాదనలు పంపామని సీతక్క ప్రకటించారు.

## యాదగిరిగుట్టకు ధర్మకర్తల మండలి

**హైదరాబాద్,మార్చి18(నినాదం న్యూస్):** యాదగిరిగుట్ట ఆలయానికి ధర్మకర్తల మండలిని ఏర్పాటు- చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు మంత్రి కొండా సురేఖ తెలిపారు. మంగళవారం అసెంబ్లీలో మంత్రి మాట్లాడుతూ.. 18 మంది సభ్యులతో వైటీ-డీ బోర్డు ఉంటుందని చెప్పారు. బోర్డు పదవీకాలం రెండు సంవత్సరాలుగా నిర్ణయించామని, బోర్డు ఛైర్మన్, సభ్యులకు ఎలాంటి జీత భత్యాలు ఉండవన్నారు. వైటీడీ బోర్డు కూడా విద్యా సంస్థలను స్థాపించవచ్చు, నిర్వహించవచ్చన్నారు. దీనికి ఆ స్వేచ్ఛ ఉంటుందన్నారు. యాదగిరిగుట్టలో ఆధ్యాత్మిక, వేద విద్యా సంస్థలను స్థాపించవచ్చని కూడా అన్నారు. వైటీడీకి బడ్జెట్ ఆమోదం ప్రభుత్వం ద్వారానే జరుగుతుంది. ఐఏఎస్ అధికారి ఈవోగా ఉంటారు. గతంలో యాదగిరిగుట్టలో భక్తులకు సరైన వసతులు లేవు. ఈ ప్రభుత్వం రూ.కోట్లు ఖర్చు చేసి వసతులు కల్పించింది. ఇంకా మెరుగు పరిచేందుకే యాదగిరిగుట్ట పాలక మండలి ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. సమర్థమైన పాలక మండలిని నియమించి యాదగిరిగుట్ట క్షేత్రాన్ని మరింత అభివృద్ధి చేస్తాం. ఏడాదికి రూ.100 కోట్ల ఆదాయం వచ్చే ఆలయాలన్నీ దేవాదాయశాఖ పరిధిలోకి వస్తాయని మంత్రి కొండా సురేఖ తెలిపారు.

## అనుమానాస్పద వ్యక్తులను గోదావరి దాటించవద్దు

### -పలిమెల ఎస్సై రమేష్



**మహాదేవపూర్ మార్చి 17, ( నినాదం న్యూస్ ):** అనుమానాస్పద వ్యక్తులను గోదావరి నది దాటించవద్దని పలిమెల ఎస్సై రమేష్ అన్నారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమేల మండలంలోని బూర్గు గూడెం గ్రామంలో ఏర్పాటుచేసిన కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంలో ఆయన మాట్లాడుతూ కొత్త వారిని అనుమానాస్పద వ్యక్తులను గోదారి నది దాటించవద్దని అలాంటి వారు కనపడితే వెంటనే పోలీసులకు సమాచార అందించాలని సూచించారు. మావోయిస్టుల దుశ్చర్యల గురించి వివరిస్తూ వారికి సహాయం చేయడం ఆశ్రయం ఇవ్వడం చట్టరీత్యా నేరమని, గుడుంబా కు బానిసై జీవితాలను వ్యర్థం చేసుకోవద్దుఅని తెలిపారు. గుడుంబాను తయారుచేసిన సరఫరా చేసిన చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్సై తో పాటు సివిల్ మరియు టీజీ ఎస్పీ పోలీసులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్



**నర్సంపేట, మార్చి 18(నినాదం న్యూస్):** నర్సంపేట నియోజకవర్గం లోని ఖానాపూర్ మండల ఈనాడు సీనియర్ రిపోర్టర్ నర్సంపేటకు చెందిన చలిగంటి కొమురయ్య, అన్నబోయిన వినోద్ మంగళవారం గుండెపోటుతో మరణించడం జరిగింది. మృతదేహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ ,నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, బిట్లు మనోహర్, మెరుగు సాంబయ్య, డిష్ బాబా, పున్నం నరసింహారెడ్డి, గిరగాని రమేష్, రామగోని శ్రీనివాస్, పెద్దపల్లి శ్రీనివాస్, సంగెపు తేజ, తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది



**నర్సంపేట, మార్చి 18(నినాదం ):** నల్లబెల్లి దుగ్గొండి మండలాల ఇంటలిజన్స్ పోలీస్ కానిస్టేబుల్ బానోతు రమేష్ - రజిత గార్ల కుమారుడు యశ్వంత్ నాయక్ - సుప్రియ గార్ల వివాహ రిసెప్షన్ కార్యక్రమం హన్మకొండ శుభం గార్డెన్స్ లో మంగళవారం జరిగింది. ఈ రిసెప్షన్ వేడుకకి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండల పార్టీ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు క్లస్టర్ బాధ్యులు పాల్గోన్నారు.

## బీసీ బిల్లు ఆమోదం బీసీల భవిష్యత్తుకు భరోసా

- 42 శాతం అసెంబ్లీలో బీసీ బిల్లు ఆమోదం
- సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం




**డోర్నకల్/మరిపెడ మార్చ్ 18 (నినాదం న్యూస్):** అసెంబ్లీలో బీసీలకు 42 శాతం బీసీ బిల్లు ఆమోదం పొందడం హర్షించదగ్గ విషయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రఘు వీర్ రెడ్డి అన్నారు.. మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రభుత్వ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ముందు పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్ ఆధ్వరంలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.. ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వంటికొమ్ము యుగంధర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ కామారెడ్డి సభలో రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకుందని సంతోషం వ్యక్తం చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా బీసీ కులగణన చేసి స్థానిక సంస్థల్లో వాటా పెంచుతూ, విద్యా, ఉపాధి పదోన్నతులు బీసీలు ఎదుర్కొంటున్న అసమానతలు రూపుమాపిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుగులోత్ రవి నాయక్, మార్కెట్ వైస్ చైర్మన్ ఐలమల్లు, అలవల ప్రజాపతి, ఎండీ అప్సర్, గంధసిరి బిక్షం, వీరభద్రం, కొండం దశరథ్, ఉప్పలయ్య ముదిరాజ్, తొట్టి గౌతమ్, గుండగాని వేణు, కాంగ్రెస్ కార్యకర్తలు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## నేడు 'వీరనాగు శతకం' పుస్తకావిష్కరణ

**వనపర్తి ప్రతినిధి, మార్చి 18 (నినాదం న్యూస్) :** వనపర్తి జిల్లా గోపాల్ పేట్ మండలం బుద్ధారం గ్రామంలో దామోదర్ రెడ్డి మెమోరియల్ ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం ఉదయం 10 గంటలకు నేలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో 'వీరనాగు శతకం' పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు రామ్మూర్తి, భరద్వాజ అమర్ నాథ్ లు తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వ సిటీ కళాశాల విద్యార్థి, దామోదర్ రెడ్డి మెమోరియల్ ప్రాథమికోన్నత పాఠశాల పూర్వపు విద్యార్థి, బుద్ధారం గ్రామ నివాసి చిక్కొండ్ర శ్రీశైలం కుమారుడు చిక్కొండ్ర రవి రచించిన 'వీరనాగు శతకం' అనే పుస్తకాన్ని ఆవిష్కరించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, విశిష్ట అతిథిగా శాసనమండలి సభ్యులు, సుప్రసిద్ధ కవి గోరటి వెంకన్న, వనపట్ల సుబ్బయ్య, మధిర మల్లమ్మ, డాక్టర్ శిఖామణి, కవులు, రచయితలు, సంపాదకులు సంధ్య, డాక్టర్ కోయి కోటేశ్వరరావు, డాక్టర్ కె.వీరయ్య, విప్లవ్, ఆనంతోజు మోహన్ కృష్ణ, నాగవరం బలరాం, వహీద్ ఖాన్, కందికొండ మోహన్, ముచ్చర్ల దినకర్, ఎదిరేపల్లి కాశన్న, కల్వకోల్ మద్దిలేటి లు హాజరుకానున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామస్తులు, యువకులు, కవులు, కళాకారులు, మేధావులు, విద్యార్థులు హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు

## నూతన గృహ ప్రవేశ వేడుకల్లో మాజీ మంత్రి



**వనపర్తి ప్రతినిధి, మార్చి 18 (నినాదం న్యూస్) :** వనపర్తి జిల్లా రేవల్లి మండలం గాంధీనగర్ గ్రామానికి చెందిన సింగోటం గృహ ప్రవేశ కార్యక్రమానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ మంత్రి వెంట బీఆర్ఎస్ నాయకులు దొడ్ల రాములు, శేషయ్య, రాముడు, చెన్నారం రమేష్, అర్జున్ రావు, విజయ్, మోహన్, జనయ్య, ప్రవీణ్ కుమార్ రెడ్డి, జయప్రకాష్, నరేందర్ రెడ్డి, సుబ్బారెడ్డి, బుడ్డయ, నక్క నాగయ్య, నితీష్ కుమార్, కర్ణకర్, యాదయ్య, చంద్రయ్య, వినోద్ తదితరులు పాల్గొన్నారు

### ఆన్‌లైన్ బెట్టింగ్ గేమింగ్‌లతో

# యువత ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు

### -డివి శ్రీనివాసరావు, జిల్లా ఎస్పీ



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, మార్చి18(నినాదం న్యూస్):** యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్,గేమ్ యాప్‌లకి అలవాటు పడి అప్పులపాలై ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస్ అన్నారు. నేటి సమాజంలో సాంకేతిక పరిజ్ఞానం, సోషల్ మీడియా ప్రభావం బాగా పెరిగిందనీ, ప్రతిఒక్కరికీ ఇంటర్నెట్ అందుబాటులో ఉండడంతో కొన్ని సందర్భాల్లో అవగాహన లోపం వల్ల చాలామంది ప్రజలు, యువత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మోసపూరిత ప్రకటనలు, సందేశాలు చూసి మోసపోతున్నారన్నారు. ఆన్లైన్ బెట్టింగులు పెట్టడం, ఆన్లైన్ లో పెయింగ్ గేమ్స్ ఆడటం, గుర్తింపు లేని అంతర్జాల సంస్థల్లో డబ్బు పెట్టుబడుల వల్ల చాలామంది ఆర్థిక నష్టాల బారిన పడుతున్నారని తద్వారా జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని తెలిపినారు. అవగాహన లేక అత్యాశకు పోయి ఆన్లైన్ లో పెట్టుబడులు పెట్టడం వల్ల కూడా ప్రజలు మోసాలబారిన పడుతున్నారన్నారు. బెట్టింగ్ యాప్ లు చాలా ప్రమాదకరమైనవనీ, వీటిల్లో ఒక్కసారి చిక్కుకుంటే బయటకు రావడం ఇబ్బంది అవుతుందన్నారు. యాప్ నిర్వాహకుల నుండి బెదిరింపులు వస్తాయి అన్నారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చన్న భ్రమలో యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్స్ కి బానిసలుగా మరి అప్పులపాలపై ప్రాణాలకు మీదకు తెచ్చుకొని విలువైన ప్రాణాలు పోగొట్టుకుంటున్నారన్నారు. అక్రమ బెట్టింగ్ యాప్స్ లలో బెట్టింగ్ కి పాల్పడిన ,ఆన్‌లైన్ గేమింగ్ యాప్ లలో గేమ్స్ ఆడినా, ప్రోత్సాహించిన కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. ఈ అక్రమ బెట్టింగ్ యాప్‌లను సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేసే ఎవరిపైనా ఉపేక్షించేది లేదని ప్రజలు,యువత అప్రమత్తంగా ఉండి, ఇటువంటి కార్యకలాపాలపై వెంటనే డయల్ 100 కు, స్థానిక పోలీస్ వారికి సమాచారం అందిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## జీరో మద్యం కేసులో ముగ్గురి అరెస్ట్

- పరారీలో మరొకర ప్రధాన నిందితుడు
- వివరాలు వెల్లడించిన ఎక్సైజ్ పోలీసులు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, మార్చి 17(నినాదం):** జీరో మద్యం కేసులో మరో ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు కాటారం ఎక్సైజ్ ఎస్ఐ కిష్టయ్య ప్రకటించారు. ఈ మేరకు కాటారంలో అరెస్ట్‌కు సంబంధించిన వివరాలు వెల్లడించారు. ఈ నెల 11న ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ కాటారం పరిధిలోని మహాముత్తారం మండలం కనుకునూరు, సింగంపల్లి, నర్సింగాపూర్, మహాముత్తారం గ్రామాలలో సుంకం చెల్లించని మద్యం అమ్ముతున్నారనే సమాచారంతో దాడులు చేయగా జీరో మద్యం పట్టుబడినట్లు తెలిపారు. ఈ దాడులలో కనుకునూరుకు చెందిన . బొచ్చు అనసూర్య, ఇంటిలో సోదాలు నిర్వహించగా కొన్ని సుంకం చెల్లించని మద్యం, అక్రమ మద్యంను స్వాధీనం చేసుకుని, తదుపరి ఆ మహిళను అదుపులోకి తీసుకొని విచారించగ సింగంపల్లి గ్రామానికి చెందిన శ్రీరామ్, నర్సింగాపూర్ గ్రామానికి చెందిన గాదె సారయ్య అనే వ్యక్తులు తనకు సరఫరా చేస్తున్నారని తెలుపడంతో సింగంపల్లి గ్రామంలోని శ్రీరామ్ అనే వ్యక్తి ఇంటిలో సోదాలు చేసినట్లు తెలిపారు. అక్కడ సైతం అక్రమ మద్యం లభించగా స్వాధీనం చేసుకొని అతనిని అదుపులోకి తీసుకొని విచారించగా నర్సింగాపూర్ గ్రామానికి చెందిన సంధి సుధాకర్, మహాముత్తారంకు చెందిన మారగోని బాపు తనకు మద్యంను సరఫరా చేస్తున్నట్లు వెల్లడించాడని తెలిపారు. ఈ క్రమంలో ఐదుగురిపై కేసు నమోదు చేసి ఇద్దరిని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. ఈ కేసు దర్యాప్తులో బాగంగా సోమవారం మిగతా ముగ్గురిని అరెస్ట్ చేసి విచారణ చేయగా ఎండీ మహబూబ్ పాషా అనే వ్యక్తి తమకు సుంకం చెల్లించని మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మద్యాన్ని సరఫరా చేస్తున్నారని తెలిపారని అన్నారు. అయితే మహమ్మద్ పాషా కోసం వెతకగా అతను పరారీలో ఉన్నాడని, తొందరలోనే పట్టుకుంటామని ఆయన తెలిపారు. జీరో మద్యం కేసులో మొత్తం ఆరుగురు నిందితులు నేరానికి పాల్పడగా ఐదుగురిని అరెస్టు చేయడం జరిగిందని, ఆరవ నిందితుడైన ఎండీ మహబూబ్ పాషాను అరెస్ట్ కు ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. కేసు తదుపరి విచారణలో ఉన్నట్లు ఆయన మీడియాకు వెల్లడించారు.

## అత్యాచారం కేసులో నిందితుడికి జైలు శిక్ష



**మహాముత్తారం, మార్చి 18(నినాదం న్యూస్):** మహిళను అత్యాచారం చేసిన కేసులో పదేండ్ల తర్వాత ముద్దాయికి 10 సంవత్సరాల ఆరు నెలల కఠిన కారాగార జైలు శిక్షతో పాటు జరిమానా విధిస్తూ ప్రిన్సిపల్ డిస్టిక్ అండ్ సెషన్ కోర్ట్ న్యాయమూర్తి పి. నారాయణ బాబు మంగళవారం తీర్పు వెలువరించినట్లు మహాముత్తారం ఎస్ఐ పి,మహేందర్‌కుమార్ తెలిపారు. మహాముత్తారం మండలం మహబూబ్ పల్లికి చెందిన అరేనేని నరేష్ అనే వ్యక్తి 2015లో మండలానికి చెందిన ఒక వివాహిత పై అత్యాచారం చేయగా అప్పటి స్టేషన్ హౌస్ ఆఫీసర్ వి. వెంకటేశ్వరరావు సదరు వ్యక్తిపై కేసు నమోదు చేశారు. కాటారం సీఐగా ఉన్న ఏ.మహేష్ దర్యాప్తు పూర్తి చేయగా ఈ కేసులో పిపి ఏ. శ్రీనివాస్ తన వాదనలు వినిపించగా ప్రిన్సిపాల్ డిస్టిక్ అండ్ సెషన్ కోర్ట్ న్యాయమూర్తి పి. నారాయణ బాబు ఈ కేసులో ముద్దాయికి 10 సంవత్సరాల ఆరు నెలల కఠిన కారాగార జైలు శిక్షతో పాటు రూ.1500 జరిమానా విధించగా సదరు వ్యక్తిని చర్లపల్లి జైలుకి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. కాగా అత్యాచారం కేసులో సమర్థవంతంగా దర్యాప్తును నిర్వహించిన అధికారులను, కోర్టులో సాక్షులను సకాలంలో ప్రవేశపెట్టి శిక్ష పడే విధంగా కృషిచేసిన కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి, కాటారం సిఐ నాగార్జున రావు, కోర్టు సిబ్బందిని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అభినందించారు.

## తల్లిదండ్రులకు పాదపూజ



**మహాదేవపూర్ మార్చి 18, ( నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో మంగళవారం 10వ తరగతి విద్యార్థులచే తల్లిదండ్రులకు పాదపూజ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు తల్లిదండ్రుల చేతుల మీదుగా హాల్ టికెట్లను అందజేశారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు సరిత మాట్లాడుతూ సమాజంలో విలువలతో కూడిన విద్యను నేర్చుకొని సామాజిక స్పృహ కలిగి ఉండాలని క్రమశిక్షణతో కష్టపడి ఉన్నత స్థాయికి చేరుకొని తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. సీనియర్ ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు మడక మధు మాట్లాడుతూ విద్యార్థులు కాంపిటీటివ్ స్పిరిట్ తో 10/10 పాయింట్లు సాధిస్తారో వారందరికీ ఒక్కొక్కరికి రూపాయలు 5000 చొప్పున సహాయం అందిస్తామని నాతో పాటుగా మరో కొంతమంది దాతలు ఆర్థిక సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నారని, చదువులో పోటీపడి చదివే విద్యార్థులకు ఆర్థికంగా ఆదుకుంటామని తెలిపారు. బయోలాజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు శ్రీనివాస్ మాట్లాడుతూ పిల్లలు తల్లిదండ్రులు చెప్పినట్టు వినాలని వారిని గౌరవించాలని ఇష్టంగా చదువుకొని తల్లిదండ్రులకు చదువు నేర్పిన గురువులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సుధారాణి,సరితా దేవి, ఒలి పాషా, శ్రీనివాస్, వసుదప్రియ,వీరేశం,లీలారాణి, ఫర్హానా కౌసర్, రజిత, దీపిక, సాహెద బేగం,ప్రసూన,పూర్ణిమ, ఆంజనేయులు,తోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నవభారత నిర్మాణానికి విద్యార్థులే పునాదులు

### -మండల విద్యాధికారి పి. ధారాసింగ్ రాథోడ్



**సూర్యాపేట ప్రతినిధి మార్చి 18 ( నినాదం న్యూస్):** నవభారత నిర్మాణానికి నేటి విద్యార్థులే పునాదులని మండల విద్యాధికారి పాతు లోతు ధారాసింగ్ రాథోడ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఏనుబాముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను ఏర్పరచుకొని వాటి సాధన కోసం కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని సూచించారు. రానున్న రోజుల్లో చదువుతో ఎలాంటి ఉన్నతమైన హోదాను సాధించాలని, ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు, చదువుకున్న పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చేలా చదవాలని అన్నారు. విద్యార్థులు పదవ తరగతి తరువాత సమాజంలో వెళున్నారని అక్కడ పాఠశాలలో ఉన్న క్రమశిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. త్వరలో జరిగే పదవ తరగతి వార్షిక పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మీరా, మిర్యాల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాంకుడోతూ వెంకన్న నాయక్, ఏనుబాముల ఏఏపిసి చెర్మెన్ అరుణ, ఉపాధ్యాయులు భరణి కుమార్, శ్రీనివాస్, ఝాన్సీ, రాజ్యలక్ష్మి, మహాలక్ష్మి, వెంకన్న, నేరెళ్ళ దేవరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలీసు పహరాలో ముగిసిన అంత్యక్రియలు



**నూతనకల్ మార్చి 18(నినాదం న్యూస్):** మాజీ సర్పంచ్ మెంచు చక్రయ్య గౌడ్ సోమవారం దారుణ హత్యకు గురైన విషయం విధితమే సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రి నుండి మండలంలోని ఆయన స్వగ్రామం మిర్యాలకు మంగళవారం తీసుకొచ్చారు. చక్రయ్య అంత్యక్రియలు పోలీసు పహారాలో ముగిశాయి. ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా ఎస్పీ కొత్తపల్లి నర్సింహ గౌడ్, అడిషనల్ ఎస్పీ నాగేశ్వం రావు, నలుగురు డిఎస్పీలు, పదిమంది సీఐ ,30 మంది ఎస్సై ,350 మంది పోలీస్ సిబ్బందులతో భారీ బందోబస్తు చేపట్టారు. తుంగతుర్తి శాసనసభ్యుడు మందుల సామెల్, మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి పలువురు కాంగ్రెస్ నాయకులు మృతదేహం పై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## రేషన్ కార్డు లేని నిరుద్యోగులకు అవకాశం కల్పించండి

### -ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్



**మహాదేవపూర్ మార్చి 18, ( నినాదం న్యూస్ ):** రాజు యువ వికాస పథకంలో రేషన్ కార్డు లేని నిరుద్యోగులకు అవకాశం కల్పించాలని మహాదేవపూర్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాడు. రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథకం అమలు చేస్తున్న తరుణంలో రేషన్ కార్డు లేని నిరుద్యోగులు చాలామంది ఉన్నారని వారిని పరిగణలోనికి తీసుకొని ఉపాధి అవకాశం కల్పించాలని, నానా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఇలాంటి మంచి పథకాలలో నిరుద్యోగులను గుర్తించి ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## 21న వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్


**సూర్యాపేట ప్రతినిధి మార్చి 18 ( నినాదం న్యూస్):** మార్చి 21 న సూర్యాపేట పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ 2025 నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డా. వి. వెంకటేషులు ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ యూత్ పార్లమెంట్ కార్యక్రమం ద్వారా విద్యార్థులు పార్లమెంటు వ్యవస్థ రాజ్యాంగం విషయాల పట్ల విద్యార్థులకు అవగాహన కలుగుతుందని అన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిలో 150 మందిని జిల్లా స్థాయికి రాష్ట్రస్థాయి కి పది మందిని ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. అనంతరం కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మధుసూదన్ మాట్లాడుతూ విద్యార్థులు ఇతర వివరాల కొరకు 8019412914 ,9848 631931 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని అన్నారు.

## విద్యార్థులు ప్రతిభకు పదును పెట్టాలి : రామచందర్ నాయక్



**సూర్యాపేట ప్రతినిధి మార్చి 18 ( నినాదం న్యూస్) :** సైన్స్ ఎగ్జిబిషన్ ద్వారా విద్యార్థులు తమ ప్రతిభకు పదును పెట్టాలని జిల్లా యువజన క్రీడా అధికారి రామచందర్ నాయక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ బాలికల కళాశాలలో ఏర్పాటుచేసిన యువ ఉత్సవ్ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ వసతి గృహాలలో చదువుకున్న విద్యార్థులు అన్ని రంగాలలో రాణిస్తున్నారని అన్నారు. నూతన ప్రయోగాలతో విద్యార్థులలో విజ్ఞానం పెంపొందుతుందని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ రకాల పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సుక్క సుమీల, నెహ్రూ యువ కేంద్రం ఉమ్మడి జిల్లా అధికారి ప్రదీప్ సింగ్, కళాశాల అధ్యాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీఐ శివశంకర్‌కు దేవాలయ కమిటీ సన్మానం



**కోదాడ,మార్చి 18(నినాదం న్యూస్) :** కోదాడ పట్టణంలో వేంచేసియున్న శ్రీరంగాపురం ఆంజనేయస్వామి దేవాలయ పాలకవర్గం కోదాడ పట్టణ నూతన సిఐ ని ఘనంగా సన్మానించారు. మంగళవారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం పట్టణ సీఐ శివశంకర్ ను ఆలయ పాలకవర్గ సభ్యులు పట్టు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయ గౌరవ అధ్యక్షులు ఎర్నేని వెంకటరత్నం బాబు, ఆలయ కమిటీ చైర్మన్ కుర్రి గోపులు మాట్లాడుతూ.. పట్టణంలో శాంతియుత వాతావరణంలో ప్రజల జీవన ప్రమాణాలు కొనసాగేలా చర్యలు తీసుకోవాలని, ఆంజనేయ స్వామి ఆశీస్సులతో అభివృద్ధి పథంలో సాగాలని మనస్పూర్తిగా కోరారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ శివశంకర్ మాట్లాడుతూ... భగవంతుని కృపతో ఈ ప్రాంతం సస్యశ్యామలంగా పాడి పంటలతో తులతూగాలని భగవంతుని ప్రార్థించినట్లు తెలిపారు.

# గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తాం

**జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లేశం....**
**రాజీవ్ యువ వికాసాన్ని సద్వినియోగం చేసుకోండి.**
**కౌశిక్‌రెడ్డి వార్డు మెంబర్‌కు ఎక్కువ ఎమ్మెల్యేకి తక్కువ..**
**సీఎం రేవంత్‌రెడ్డిని విమర్శించే స్థాయి కౌశిక్‌కు లేదు....**
**ఎమ్మెల్యేపై తీవ్రస్థాయిలో మండిపడిన ప్రణవ్.**

**జమ్మికుంట, మార్చి 19 (నినాదం న్యూస్)** రాజీవ్ యువ వికాసం ద్వారా నిరుద్యోగ యువతీ,యువకులకు చేయూత అందిస్తున్నామని అలాగే హుజురాబాద్ పట్టణంలోని గ్రంథాలయాన్ని మరింత అభివృద్ధి చేసి పోటీ పరీక్షలకు ఉపయోగపడే విధంగా తయారుచేస్తామని కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేషం,హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.మంగళవారం నాడు హుజురాబాద్ పట్టణంలోని గ్రంథాలయాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ తో కలిసి సందర్శించారు.వసతులపై ఆరా తీశారు.1994లో మాజీ ఎంపీ స్వర్గీయ వొడితల రాజేశ్వర్ రావు చేతుల మీదుగా ప్రారంభం కాగా మరల ప్రణవ్ చేతుల మీదుగా అభివృద్ధికి శ్రీకారం చుడుతున్నామని,పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఇరువురు పరిశీలించారు.అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ అసెంబ్లీలో మీడియా పాయింట్ వేదికగా ఆరోపణలు చేసిన కౌశిక్ రెడ్డి వార్డు మెంబర్ కి ఎక్కువ ఎమ్మెల్యే కి తక్కువ అని,హుజురాబాద్ అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి పెడితే చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.స్థాయి గురించి మాట్లాడే కౌశిక్ రెడ్డి నీ స్థాయి ఏంటో తెలుసుకోవాలని,సొంత ఇమేజ్ తో ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి అయ్యారని అది గమనించాలని హితవు పలికారు.ఇదే కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు కేసీఆర్ గురించి ఏమన్నాడో సామాజిక మాధ్యమాల్లో ఇంకా ఉన్నాయని వాటిని గుర్తు చేసుకోవాలని,కాంగ్రెస్ పార్టీ,సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఇవ్వకపోతే కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యేవాడా అని,అప్పుడు మీ పరిస్థితి ఎంటో ఆలోచించుకోవాలని అన్నారు.ఇంకోసారి ఇలాంటి చిల్లర మాటలు మాట్లాడితే కమలాపూర్ లో పట్టిన గతే హుజురాబాద్ నియోజకవర్గం మొత్తం పడుతుందని,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.ఎమ్మెల్సీగా ప్రభుత్వ విప్ గా ఉన్న కౌశిక్ రెడ్డి హుజురాబాద్ కు వెయ్యికోట్ల నిధులు ఎందుకు తీసుకురాలేదని ప్రశ్నించారు?ప్రభుత్వంలో ఉన్నప్పుడు పనిచేయడం చేతకాక చేసేవారి మీద నిందలు వేస్తున్నడాని,అసెంబ్లీ సాక్షిగా పచ్చి అబద్ధాలు ఆడుతున్నాడని అన్నారు.

**జర్నలిస్టులపై కౌశిక్ రెడ్డిది కపట ప్రేమ..**

జర్నలిస్టుల గురించి కౌశిక్ రెడ్డి మాట్లాడితే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంటుందని,గతంలో హుజురాబాద్ లో రిపోర్టర్ ను బూతులు తిడుతూ,కొట్టిన వీడియోలు,రైతులను అధికారులను అన్న మాటలు సామాజిక మాధ్యమాల్లో ఇంకా ఉన్నాయని కౌశిక్ రెడ్డి వ్యవహార శైలి జర్నలిస్టు సంఘాలకు తెలుసు అని అన్నారు.




**సిఎంఆర్ఎఫ్,కల్యాణ లక్ష్మి చెక్కులు లాప్స్ అవుతున్నాయి..**

అభివృద్ధిపై సోయిలేని కౌశిక్ రెడ్డి కనీసం హుజురాబాద్ నియోజకవర్గ ప్రజల గురించి కూడా ఆలోచించడంలేదని సకాలంలో పంచాల్సిన సీఎంఆర్ఎఫ్,కళ్యాణ లక్ష్మి చెక్కులను ఒక్క రోజు ముందు పంచితే లబ్ధిదారులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు.పేద ప్రజల కోసం ప్రభుత్వం,మేము ఆలోచిస్తే తన రాజకీయ లబ్ధికోసం పేద ప్రజలను ఇబ్బంది పెడుతున్నాడని ఇది ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.ప్రజలను ఇబ్బంది పెట్టే పనులు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.

## మాసుల శశివర్ధన్‌కు హాస్టల్ వెల్ఫేర్ ఉద్యోగం

### - ఘనంగా సన్మానించిన ప్రభుత్వ ఉపాధ్యాయులు



**కొడంగల్ మార్చి 18 (నినాదం న్యూస్)** దుద్యాల మండల కేంద్రానికి చెందిన మాసుల శశివర్ధన్ హాస్టల్ వెల్ఫేర్ ప్రభుత్వ ఉద్యోగానికి ఎంపిక అయినట్లు ఆయన తెలిపారు. ఉన్నత విద్యలు అభ్యసించిన తాను గత 11 ఏళ్ళుగా విద్యాశాఖ లో సిఆర్పి గా విధులు నిర్వహిస్తున్నారు. కాగా హాస్టల్ వెల్ఫేర్ ఉద్యోగానికి ఎంపిక అవ్వడం సంతోషంగా ఉందని, ఆయన అన్నారు. ఈసందర్భంగా మంగళవారం దుద్యాల మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు ఆయనను ఘనంగా సన్మానించారు. ప్రభుత్వ ఉద్యోగానికి ఎంపిక అయ్యిన శశివర్ధన్ ను పలువురు విద్యావంతులు, తోటి మిత్రులు అభినందిస్తున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే



**అల్వాల్, మార్చి18 (నినాదం న్యూస్)** నూతన వధూవరులను ఆశీర్వదించిన మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మాజీ కౌన్సిలర్ సూర్య కిరణ్ కుమార్తె ధనశ్రీ అల్లుడు సాయి కిరణ్ లను ఆశీర్వదించారు. కుటుంబ సభ్యులు దేవేందర్, లక్ష్మీ కాంత్ రెడ్డి, నాగేశ్వరరావు,పాండు పాల్గొన్నారు.

## విద్యతోనే విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు: ఎం ఈ ఓ చాంప్ల




**మహేశ్వరం, మార్చి 18 ( నినాదం న్యూస్)** విద్యార్థులకు విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు కోసం సమాజంలో అభివృద్ధి పాటు అన్ని రంగాల్లో రాణించాలని ( జడ్పీహెచ్ఎస్) జిల్లా పరిషత్ హైస్కూల్ వెల్జాల్ తలకొండపల్లి మండలం ఎం ఈ ఓ చాంప్ల అన్నారు. మంగళవారం వార్షికోత్సవంలో ఈ సందర్భంగా ఎం ఈ ఓ మాట్లాడుతూ.. ఏ ఒక్కరి కైనా మొదటి ఒడి అమ్మ ఒడిమొదటి గుడి చదువులమ్మ బడి అని ఇన్నాళ్లు మా ఉపాధ్యాయుల నుండి ఎంతో జ్ఞానం పొంది నేడు మా ఉజ్వల భవిష్యత్తు కొరకు బడిని వదిలి పోవాలంటే ఒక వైపు బాధ ఒకవైపు ఆనందంగా ఉందన్నారు.జిల్లా పరిషత్ హై స్కూల్ వెల్జాల్‌లో జరిగిన పదవ తరగతి వీడ్కోలు సమావేశంలో అన్నారు. ఉన్నత శిఖరాల నదిరోహించాలంటే ఒక్కో మెట్టు ఎక్కి వెళ్లాల్సిందే అని దానికి హర్షించాలన్నారు. విద్యార్థుల ఉన్నతే మా లక్ష్యం అని ప్రతి ఒక్కరు తాము కన్నా కలను నిజం చేసుకోవాలని కోరారు. నర్సరీ మొదలు పదవ తరగతి వరకు మా పిల్లల వలె ఉండి నేడు పై చదువుల కోసం వెళుతున్న విద్యార్థులకు అభినందనల శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిబ్బంది పెద్దలు విద్యార్థులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కరించాలి

### మంత్రికి వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే



**అల్వాల్, మార్చి 18 (నినాదం న్యూస్)** తెలంగాణ శాసనసభ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారిని కలిసి మచ్చ బొల్లారం స్మశానవాటికలో అక్రమంగా ఏర్పాటయిన డంప్ యార్డను తొలగించాలని వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మచ్చ బొల్లారం ప్రజల పాలిట గుదిబండలా, మారి ప్రశ్నార్థకంగా మారిన మచ్చ బొల్లారం స్మశాన వాటికలో అక్రమంగా ఏర్పాటు చేసిన డంప్ యార్డును తొలగించాలని కోరుతూ మంత్రికి వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డివివరాల్లోకి వెళితే చాలా రోజుల నుండి స్థానిక ప్రజలు సదరు డంప్ యార్డును తొలగించాలని జే.ఏ.సి. గా ఏర్పడి బల్దియాతో పోరాటం చేస్తున్నారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కి కూడా తమ సమస్యను తెలియజేయగా డంప్ యార్డును సందర్శించిన ఎమ్మెల్యే పరిస్థితి తీవ్రతను గమనించి, బల్దియా రాంకీ అధికారులతో సమావేశమై వీలయినంత త్వరగా హిందూ స్మశాన వాటిక నుండి డంప్ యార్డు తొలగించాలని కోరారు.అయినా కూడా పరిస్థితిలో మార్పు రాకపోవడంతో తానే స్వయంగా ప్రజలతో కలిసి డంప్ యార్డు చెత్తలో కూర్చొని ధర్నా నిర్వహించడంతో పాటు ఈరోజు సంబంధిత మంత్రి గారికి కూడా వినతిపత్రం ఇస్తూ డంప్ యార్డు ద్వార వస్తున్న కాలుష్యం నుండి ప్రజలను పర్యావరణాన్ని కాపాడాలని అదేవిధంగా తుర్కపల్లి లో ఆర్.యు.బి.నిర్మాణం కోసం అయిదు గుంటల ప్రభుత్వ స్థలాన్ని రైల్వే శాఖకు కేటాయించాలని కోరారు

## సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ అందజేసిన ఎమ్మెల్యే



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి,మార్చి18,(నినాదం న్యూస్):** ఉప్పల్ నియోజక వర్గం హబ్సిగూడ డివిజన్ పరిధి రాంరెడ్డి నగర్ కి చెందిన దొడ్డి వెంకటయ్య అనారోగ్యంతో బాధపడుతున్న విషయం స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ప్రభుత్వం నుండి 2 లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసీ మంజూరు చేయించారు. మంళవారం వారి చేతుల మీదుగా బాధితుడికి అందజేయడం జరిగింది. ఈ సందర్భగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి ని సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ చేతన హరీష్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి సీనియర్ నాయకులు సోమి రెడ్డి, కైలాష్ పతి గౌడ్ ,చెట్టుకూరి దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో 25న సుంకిరెడ్డి మెగా జాబ్ మేళా



**మహేశ్వరం మార్చి 18 (నినాదం న్యూస్):** కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మండల నిరుద్యోగ యువతీ,యువకులతో జాబ్ మేళా హాజరుకావాలని టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా అమనగల్ పట్టణ కేంద్రంలోనీ ఐక్యత ఫౌండేషన్ కార్యాల యంలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆమనగల్ మండల నిరుద్యోగ యువతి, యువకులతో జాబ్ మేళాకి సంబంధించిన అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది, ఈ సంధర్భంగా, సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ నియోజక వర్గంలోని నిరుద్యోగ యువతీ, యువకులను దృష్టిలో ఉంచుకొని ఈనెల 25 వ తారీఖు కల్వకుర్తి పట్టణ కేంద్రంలో సి.కె.ఆర్ ఫంక్షన్ హాల్లో నిర్వహిస్తున్న సుంకిరెడ్డి మెగా జాబ్ మేళని ప్రతి ఒక్క నిరుద్యోగి సద్వినియోగం చేసుకోవాలని, 50కి పైగా కంపెనీలతో ఏర్పాటు చేస్తున్న జాబ్ మేళ ద్వారా 5,000 మందికి పైగా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాల అందించడమే లక్ష్యంగా జాబ్ మేళ నిర్వహిస్తున్నామని, జాబ్ మేళా యొక్క వివరాలను ప్రతి నిరుద్యోగికి తెలియపరచి,వారిని చైతన్య పరిచి ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకునే విధంగా వారికి అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఈ అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందనీ, ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,ఉద్యోగ అవకాశాలు పొంది ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఈ సంధర్భంగా తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు, శ్రీనివాస్ రెడ్డి,అభినవ్ రెడ్డి, అండేకర్ రాజశేఖర్,మల్లేష్ నాయక్,దుడ్డు కృష్ణ శాంతి లాల్ లతో పాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు సిబ్బంది పెద్దలు అభిమానులు పాల్గొన్నారు.

## పార్టీలకతీతంగా మా సమస్య పరిష్కరించాలి

### డంపింగ్ యార్డ్ వాసుల విన్నపం



**అల్వాల్, మార్చి 18( నినాదం న్యూస్)** మచ్చ బొల్లారం డివిజన్ 50 కాలనీల ముఖ్య ప్రతినిధులతో డంపింగ్ యార్డ్ దగ్గరమీడియా విలేకరుల సమావేశం నిర్వహించారు.ముఖ్యంగా పార్టీలకతీతంగా తమ గోడు ను వినిపిస్తున్నామన్నారు. ఈ డంపింగ్ యార్డ్ వలన పరిసర ప్రాంతాలు నీటి కాలుష్యము వాయు కాలుష్యము భరించలేని దుర్గంధంతో కూడుకపోయాయి డంపింగ్ యార్డ్ తొలగించి హిందూ స్మశాన వాటికకు సహకరించాలని అన్ని పార్టీల నాయకులకు అధికారులకు వేడుకుంటున్నామన్నారు. అల్వాల్ ప్రాంతం లోని డంపింగ్ కాకుండా వేరే ప్రాంతాల నుండి కూడా ఆటోలు వస్తున్నాయని మొత్తం వాతావరణం కాలుష్యంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మురికి కూపము నుండి రక్షించి మా ప్రాణాలను కాపాడాలని వారికి ఎల్లవేళలా కృతజ్ఞతా భావంగా ఉంటామని పత్రికా ముఖంగా విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ జనరల్ సెక్రెటరీ సుధాకర్, పడాల రాజశేఖర్ రెడ్డి, కనకయ్య ,శ్రీనివాస్ రావు, నరేష్ రెడ్డి ,నీలిమ జయలక్ష్మి, పుష్ప, అరుణ ,పద్మ ,భవాని ,సుమతి, అనిత, నర్మదా, మోసిన్ కాలిన వాసులు పాల్గొన్నారు.

## ఉన్నస్థితి నుంచి ఉన్నత స్థితికి చేరుకోవడానికి మూడు అంశాలు

### - మనస్తత్వ శాస్త్రవేత్త లక్ష్మణ్




**కొడంగల్, మార్చి 18(నినాదం న్యూస్)** విలువ, నిర్ణయం, భవిష్యత్ అనే మూడు అంశాలతోనే మనిషి ఉన్నత స్థితికి చేరుకుంటాడని ప్రముఖ మనస్తత్వ శాస్త్రవేత్త డాక్టర్ పి. లక్ష్మణ్ తెలిపాడు. మంగళ వారం బొంరాస్ పేట్ మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రదానోపాధ్యాయుడు హరిలాల్ అధ్యక్షతన జరిగిన పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ద్దేశించి ప్రసంగిస్తూ ప్రధానంగా మూడు అంశాలే ప్రతి మనిషిని ఉన్నత స్థితికి చేరుస్థాయిని వివరించాడు. అందులో మొదటిది విలువలతో కూడిన జీవితం గడపాలని ,రెండవది సరెట్కున సమయానికి సముచిత నిర్ణయం తీసుకోవాలని, ప్రాణాంతకమైన కష్టాలూ ఎదురై ప్రపంచం మొత్తం ఏకమై తనను ఒంటరి చేసినా భవిష్యత్ పై ఆశ తో ప్రతి మనిషి జీవించాలని విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశాన్ని ఉదాహరణ లతో వివరించాడు. సింహం, ఏనుగు తదితర క్రూర జంతువులకు ఎలాంటి పేర్లుండవని కానీ వాటికి ఎలా శిక్షణ ఇస్తే అలా మసలుకుంటాయని అలాగే ప్రతి మనిషి కూడా తన జీవితం ను ఆదర్శంగా మలచు కోవాలని సూచించాడు. పెన్ను,ఫోను, వేసుకునే బట్టలు ఇలాప్రాణం లేని ప్రతి వస్తువు కు ఎంతో కొంత వాటి విలువ వాటికి ఉంటుందనీ అలాంటప్పుడు ప్రాణమున్న మనిషి ఇంకెంత విలువ తో జీవించాలో గ్రహించి జీవించాలని ఆయన తెలిపాడు. గత నిర్ణయాల ఫలితమే ప్రస్తుత జీవితమని అలాగే ప్రస్తుత నిర్ణయాలే ఫలితమే భవిష్యత్ జీవితమని అందుకు విద్యార్థులు సరైన సముచిత నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.ఇక జీవితం లో కష్టాలూ చుట్టూ ముట్టి అయిన వారు దూరమై అందరూ వెలేసి ప్రపంచమొత్తం ఏకమైన భవిష్యత్తు ఉందన్న భరోసా తో మనిషి దృఢ సంకల్పం తో జీవించాలని ఆత్మ హత్యలకు పాల్పడకుండా విద్యార్థులకు ప్రేరణ కల్గించాడు. అందుకు తన జీవితంతో పాటు పవన్ కళ్యాణ్, సచిన్ టెండూల్కర్ జీవితాలను ఉదాహరించాడు.ఈ సందర్భంగా హాజరైనా ముఖ్య అతిథులు మాట్లాడుతూ మార్చి 21న జరగనున్న పరీక్షల్లో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. పాఠశాల బృందం 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు పలికారు.కార్యక్రమానికి ముందుగా అతిథితులు జ్యోతి ప్రజ్వలన కావించారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను అలరించాయి.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు నర్సింలు గౌడ్, జయకృష్ణ, రాంచంద్రా రెడ్డి, మల్లేశ్, వెంకట్ రాములు గౌడ్, బీజేపీ నాయుడుజగదీష్ సాగర్, మేము సైతం సంస్థ వ్యవస్థాపకుడు పెంటయ్య, మోటివేటర్ సేవా కుమార్ ఉపాధ్యాయులు బాకరం మల్లయ్య, చంద్రశేఖర్, అనిల్ కుమార్, కాశప్ప, శ్రీకాంత్ , పాండు, భవాని, రిజ్వాన విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్కూళ్లల్లో సదుపాయాలు కల్పించండి



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి,మార్చి18,(నినాదం న్యూస్):** ఉప్పల్ నియోజకవర్గ పరిధి రామంత పూర్ ప్రగతి నగర్ గల ఎంపీపీఎస్ ఇంద్ర నగర్ లో అదనపు తరగతి గదులు ప్రహరీ గోడ నిర్మాణం కోసం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఈ వి నర్సింహ రెడ్డి తన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి వినతపత్రం సమర్పించారు. ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ల గల ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని నర్సింహా రెడ్డి పేర్కొన్నారు.

## డ్యూటీకి వెళ్ళిన మహిళ అదృశ్యం

### పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన భర్త




**జవహర్ నగర్ మార్చి 18 (నినాదం న్యూస్):** సూపర్ మార్కెట్లో పనిచేసే మహిళ అదృశ్యమైన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్హెచ్ఓ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని యాప్రాల్ లో ఆలుకాపతి మరియమ్మ, నితీష్ దంపతులు నివసిస్తున్నారు. మరియమ్మ స్థానిక సూపర్ మార్కెట్లో పనిచేస్తూ ఉంది. సోమవారం ఉదయం పదిన్నర గంటలకు ఎప్పటిలాగే డ్యూటీ కోసమని సూపర్ మార్కెట్ కు వెళుతున్నాను అని చెప్పి ఇంట్లో నుంచి బయలుదేరింది. సాయంత్రం ఆమె ఇంటికి తిరిగి రాలేదు. దీంతో ఆమె భర్త సూపర్ మార్కెట్లో ఆరా తీయగా ఈరోజు మరియమ్మ పనికి రాలేదని సమాచారం అందింది. ఈ మేరకు మరియమ్మ భర్త ఆమె గురించి బంధువుల వద్ద వెతికినా స్నేహితుల వద్ద వెతికినా సమాచారం లభించలేదు. ఈ మేరకు కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఆసుపత్రిని ఉన్నతీకరించాలని బిజెపి నాయకుల ధర్నా



**భీమదేవరపల్లి మార్చి 18 (నినాదం న్యూస్):** హుస్నాబాద్ నియోజకవర్గంలోని భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని బిజెపి మండల అధ్యక్షుడు శ్రీరామోజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా నాయకుడు పృథ్వీరాజ్ గౌడ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం కూడా ఈ హాస్పిటల్ ను పట్టించుకోలేదని భీమ దేవరపల్లి అక్కన్నపేట్ ఎల్కతుర్తి మండలాలకు అందుబాటులో ఉన్న ముల్కనూర్ లో ఉన్నత శ్రేణి హాస్పిటల్ ఏర్పాటు చేస్తే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. దొంగల కొమురయ్య రెండు సారయ్య గుండెలు సదా నందం తీగల రాజు దొంగల వేణు లక్కిరెడ్డి మల్లారెడ్డి ,రానా ప్రతా ప్ బొజ్జపురి పృథ్వీరాజ్ సదానందం సిద్ధమళ్లా రమేష్ పొడేటి బిక్షపతి ప్రదీప్ రెడ్డి శ్రీకాంత్ సాయి యాదవ్ నవీన్ భాస్కర్ రమేష్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వంశీకృష్ణను పరామర్శించిన భట్టి



**మహేశ్వరం మార్చి 18 (నినాదం న్యూస్)** అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అనారోగ్యానికి గురై బంజారాహిల్స్ ఓ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న డిప్యూ టీ సీఎం భట్టి విక్రమార్క మంగళవారం ఆస్పత్రికి వెళ్లి వంశీకృష్ణను పరామర్శించారు. అనారోగ్యానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్లకు సూచించారు.

## ముల్కనూర్లో ఎమ్మార్పీఎస్ నాయకుల సంబరాలు

**భీమదేవరపల్లి మార్చ్ 18 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ ఇంచార్జ్ మాట్ల వెంకటస్వామి ఆధ్వర్యంలో అంబేద్కర్ గ్రహానికి పూలమాలవేసి అనంతరం నాయకులు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి గెలుపు సంబరాలు జరుపుకున్నారు. మందకృష్ణ మాదిగ అలుపెరుగని పోరాటంకి ఈరోజు తెలంగాణ రాష్ట్ర శాసనసభ చారిత్రాత్మక చట్టం చేయడంపై దళిత నాయకులు ముల్కనూర్‌లోని అంబేద్కర్ కూడలి వద్ద బాణసంచా పేల్చి స్వీట్ల పంపిణీ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట్ల బిక్షపతి, చెప్యాల ప్రకాష్, హుస్నాబాద్ జేఏసీ చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి ద్యాగల సారయ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్టంపల్లి ఐలయ్య, మాజీ మండల అధ్యక్షుడు ప్రకాష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జక్కుల అనిల్ కండే రమేష్, కండే సుధాకర్, సంజీవ్ అంబాల చక్రపాణి, కండి చక్రపాణి, ఎమ్మార్పీఎస్ నాయకులు దళిత నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంటర్వ్యూకు వెళ్ళిన మహిళ అదృశ్యం



**జవహర్ నగర్ మార్చి 18 (నినాదం న్యూస్):** ఉద్యోగం కోసమని ఇంటర్వ్యూకు వెళ్ళిన మహిళ అదృశ్యమైంది. ఈ సంఘట జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధి దమ్మాయిగూడలో చోటుచేసుకుంది. దమ్మా యిగూడ ప్రాంతంలో పోట్ల వెంకటేష్, భర్య తన్మయితో కలిసి నివస్తున్నాడు. ఈ నెల 17న తన్మయి ఓ కంపెనీలో ఇంటర్వ్యూకు వెలుతు న్నానని ఇంట్లో చెప్పి బయటకు వెళ్ళి ఇంత వరకు తిరిగిరాలేదు.దీంతో తన్మయి(25ఆచూకి కోసం చుట్టుప్రక్కల, బంధువుల వద్ద వెతికిన సమాచారం లభించలేదు. ఈ మేరకు కుటుంబసభ్యులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి వెయ్యి కోట్లు మంజూరు చేయండి

- **సాగునీరు లేక రైతులు ఆందోళన చెందుతున్నారు**
- **అసెంబ్లీలో నీటి కోసం దండం పెట్టి విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



ఆయకట్టు గ్రామాలకు సాగునీరు అందాలని తాను దండం పెట్టి అడుగుతున్నానని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**జమ్మికుంట, మార్చి 18 (నినాదం న్యూస్):** హుజురాబాద్ నియోజకవర్గం అభివృద్ధి కొరకు వెయ్యి కోట్లు మంజూరు చేయాలని సాగునీరు లేక రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే నీరు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని అసెంబ్లీ లో దండం పెట్టి విజ్ఞప్తి చేసిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి. అనంతరం అసెంబ్లీలో నియోజకవర్గంలోని చివరి ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ, కమలాపూర్ మండలంలోని శ్రీరాముల పల్లి, అంబాల, శనిగరం, గూనిపర్తి, మాదన్నపేట్, లక్ష్మీపూర్, గోపాల్పూర్, బద్వాన్పల్లి గ్రామాల్లో నీటి సమస్య కారణంగా వేలాది ఎకరాలు ఎండిపోతున్నాయని పేర్కొన్నారు. ఇరిగేషన్ అధికారులతో అనేకసార్లు మాట్లాడినప్పటికీ ప్రయోజనం లేకపోయిందని, వెంటనే డిబిఎం 20,21, 22, 23, 24 ద్వారా నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా, జమ్మికుంట మండలంలోని వావిలాల, నగురం, నాగారం, ఇల్లంతకుంట మండలంలోని బూజునూరు, సీతంపేట, పాతర్లపల్లి, మరువను, పెల్లి భోగం గ్రామాలకు 29 ఎల్ ద్వారా నీటిని అందించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.

**కల్వల ప్రాజెక్టు అమలుపై ఆందోళన..**

కల్వల ప్రాజెక్టు ద్వారా వీణవంక మండలంలో6,000-7,000 ఎకరాల ఆయకట్టు లబ్ధి పొందుతుందని, దీని కోసం డీపీఆర్ సిద్దంగా ఉన్నప్పటికీ ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభం కాకపోవడం బాధాకరమని ఎమ్మెల్యే అన్నారు. గత అసెంబ్లీ సమావేశాల్లో ఈ విషయాన్ని ప్రస్తావించినా ఇప్పటి వరకు ప్రభుత్వం స్పందించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**హుజురాబాద్ అభివృద్ధికి 1000 కోట్లు కేటాయించాలి..**

స్టేషన్ ఘన్పూర్ అభివృద్ధికి ముఖ్యమంత్రి ?800 కోట్లు కేటాయించినట్టు గుర్తు చేస్తూ, హుజురాబాద్ నియోజకవర్గానికి కూడా ?1000 కోట్లు కేటాయించాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. ఇది ప్రతి ఎమ్మెల్యే అభిలాషనని, రాష్ట్రంలోని అన్ని నియోజక వర్గాలకు ఈ తరహా నిధులను కేటాయించాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు.

**రుణమాఫీపై సవాల్ హుజురాబాద్ నియోజకవర్గంలో 100శాతం రుణమాఫీ..**

అమలవుతుందనే తప్పుడు ప్రచారం జరుగుతోందని, నియోజకవర్గంలోని 107 గ్రామాల్లో ఏ ఒక్క గ్రామానికైనా పూర్తి స్థాయిలో రుణమాఫీ జరిగితే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధమని కౌశిక్ రెడ్డి స్పష్టం

## ఎస్సీ వర్గీకరణతో ఉద్యోగాలు భర్తీ చేస్తేనే వర్గీకరణకు సార్థకత


- **రుద్రారపు రామచంద్రం డిమాండ్**



**జమ్మికుంట, మార్చి 18 (నినాదం న్యూస్) :** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం ప్రస్తుతం తెలంగాణలో భర్తీ చేస్తున్న గ్రూప్ 1,2,3, హాస్టల్ వెల్ఫేర్ ఉద్యోగాలలో ఎస్సీ వర్గీకరణ తప్పకుండా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ హుజురాబాద్ తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన దీక్షలు జరుగుతున్నాయి. ఈ దీక్షలో కూర్చున్న రుద్రారపు రామచంద్రం మాట్లాడుతూ ఉమ్మడి ఎస్సీ రిజర్వేషన్ల ఫలాలు అన్ని ఉప కులాలకు సమానంగా దక్కినప్పుడే రిజర్వేషన్ల సార్థకత చేకూరుతుందని దాని కొనసాగింపుగానే మందకృష్ణ మాదిగ నాయకత్వంలో 30 ఏళ్ళుగా ఎస్సి వర్గీకరణ న్యాయమైన పోరాటం జరిగిందని పోరాట ఫలితంగా సుప్రీంకోర్టు వర్గీకరణను సమర్థిస్తూ ఇచ్చిన తీర్పులో రాష్ట్రాలకు అధికారాన్ని కట్టబెట్టింది. ఈ తీర్పు ఆధారంగా నేడు తెలుగు రాష్ట్రాల్లో వర్గీకరణ ఫలాలు అందించుటకు చట్టాలు ఏర్పడుతున్నాయి అని అన్నారు. అయితే ఒకపక్క చట్టాలు చేస్తూనే మరో ప్రక్క తెలంగాణ లో ఉద్యోగాలు భర్తీ చేయడం అనేది కుట్ర తో కూడిన అంశమని దీనివల్ల ఉమ్మడి రిజర్వేషన్లలో లబ్ధి పొందిన కులాలే మళ్లీ లబ్ధి పొందే ప్రమాదం ఉందని వివరించారు. ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వర్గీకరణ వచ్చేంతవరకు ఎటువంటి నోటిఫికేషన్లు ప్రకటించమని చెప్పటం పట్ల హర్ష వ్యక్తం చేశారు. కావున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్గీకరణ చట్టం వచ్చిన తర్వాతనే ఉద్యోగ నియామకాలు చేపడితే షెడ్యూల్ కులాల అభ్యర్థులకు ఎవరి వాటా ప్రకారం వారికి అవకాశాలు వస్తాయని గుర్తు చేశారు. దీక్షలో ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు తునికి వసంత్ , బొరగాల సారయ్య, దేవునూరి రవీందర్, మిడిదొడ్డి సమ్మయ్య కూర్చున్నారు. ఈ దీక్షకు సంఘీభావం ప్రకటించిన వారు యునైటెడ్ ఆర్టిఐ జిల్లా కన్వీనర్ గూడూరు స్వామి రెడ్డి,కంకణాల జనార్దన్ రెడ్డి, బండ లక్ష్మారెడ్డి, బొక్కల కృష్ణారెడ్డి ఉన్నారు.

## ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం చారిత్రాత్మకం

- **ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టుదల గొప్పది**
- **కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వెలిచాల రాజేందర్ రావు**



**కరీంనగర్, మార్చి 18(నినాదం న్యూస్) :** తెలంగాణ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందడం చారిత్రాత్మకమని, దేశంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఆదర్శంగా నిలిచిందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శాసనసభలో వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టిన వైద్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఇతర మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు రాజేందర్ రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందడంలో ముఖ్యమంత్రి పాత్ర చాలా గొప్పదని, దళిత జాతిలో దేవుడిలాగా నిలిచారని పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లుకు అన్ని రాజకీయ పార్టీల ఎమ్మెల్యేలు మద్దతు తెలపడం అభినందనీయమని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ కోసం దాదాపు 30 ఏళ్లుగా దళితులు పోరాటం చేస్తున్నారని, ఈ పోరాటంలో అనేక కుటుంబాలు త్యాగాలు చేశాయని పేర్కొన్నారు. కొందరు ప్రాణాలు సైతం లెక్క చేయకుండా పోరాటంలో కీలకంగా వ్యవహరించారని గుర్తు చేశారు. దశాబ్దాలుగా వర్గీకరణ కోసం జరుగుతున్న పోరాటానికి తెలంగాణ ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపించిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ చారిత్రాత్మక బిల్లుతో దళితులు మరింత ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని రాజేందర్ రావు వ్యాఖ్యానించా రు.తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం దళితుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, దేశానికి మొదటి దళిత ముఖ్యమంత్రిని అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదని పేర్కొన్నారు 1960లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దామోదరం సంజీవయ్యను సీఎంగా నియమించడం దళితుల అభ్యున్నతికి కాంగ్రెస్ చిత్తశుద్ధికి నిదర్శనమని చెప్పారు.

## ప్రభుత్వం వడ్డీ మాఫీ పథకాన్ని ప్రకటించాలి

- **రాష్ట్రవ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలో ఆస్తిపన్నులపై వడ్డీ మాఫీ పథకాన్ని ప్రకటించాలి**
- **బీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్**



**కరీంనగర్, మర్చి 18(నినాదం న్యూస్) :** తెలంగాణలో ఉన్న అన్నిమున్సిపాలిటీలకు కార్పొరేషన్ ల లో ఆస్తి పన్ను లో వడ్డీ మాపి చేయాలనీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని మున్సిపాలిటీలో ఆస్తిపన్నులపై ఉన్న వడ్డీ మాపి పథకాన్ని ప్రకటించాలని బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ డిమాండ్ చేశారు.మంగళవారం రోజున నగరంలోని 37వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నగర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఈ ఆర్థిక సంవత్సరానికి జిహెచ్ఎంసి పరిధిలోని ఇళ్లకు మాత్రమే వడ్డీ మాఫీ పథకాన్ని ప్రకటించిందని పేర్కొన్నారు. మిగిలిన మున్సిపాలిటీలు కార్పొరేషన్ లో కూడా ఈ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత ఆర్థిక సంక్షేమ పరిస్థితుల్లో మధ్యతరగతి సామాన్య ప్రజలు ఇంటి పన్నులు కట్టేందుకు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వడ్డీ మాఫీ పథకాన్ని ప్రకటించాలని కోరారు. వెంటనే ప్రభుత్వ కార్యాలయం రావలసిన ఆస్తి పన్నులను వసూలు చేసేందుకు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు పన్నులు చెల్లించాల్సి ఉన్న సామాన్య మధ్యతరగతి యజమాన్యాలపై వడ్డీ మాఫీ పథకం వచ్చేవరకు ఒత్తిడి తీసుకురావద్దని కోరారు పకడ్బందీగా వసూలు చేసేందుకు ఆసక్తి చెబుతున్న అధికారులు ఆయా ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు నగరంలో వీధి దీపాలు సరిగా వెలగడం లేదని పారిశుధ్యం కూడా అంతంత మాత్రాగానే ఉందన్నారు వేసవికాలం ప్రారంభానికి ముందే పలుకానిలల్లో రోజు తప్పించే రోజు నీటి సరఫరా సాగుతుందని రానున్న రోజుల్లో మరింత సమస్యలు వచ్చే అవకాశం ఉందన్నారు. నగరపాలక సంస్థ చెందిన అధికారులు ఇంటి పన్ను వసూళ్ల విషయంలో పెట్టిన దృష్టి మౌలిక సదుపాయాల కల్పించడం విషయంలో కూడా దృష్టి సారించాలని కోరారు. ఇట్టి ప్రెస్మీట్లో బిఆర్ఎస్ పార్టీ నగర యూత్ ప్రధాన కార్యదర్శి బోనకుర్తి సాయి కృష్ణ కరీంనగర్ నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు ఆరె రవి గౌడ్, చేతి చంద్రశేఖర్, జెల్లోజి శ్రీనివాస్, ఇర్ఫాన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుండెల్లి రాజకుమార్,ఒడ్నాల రాజు సత్తినేని శ్రీనివాస్, నయీమ్, నర్సింగా రావు పాల్గొన్నారు.

## మద్దుట్లలో ఎన్నికల సంస్కరణల కార్యశాల సమావేశం



**మల్యాల ,మార్చి 18 (నినాదం న్యూస్):** భారతదేశంలో ఏక కాలిక ఎన్నికల సంస్కరణల కార్యశాల సమావేశం మండలంలోని మద్దుట్ల గ్రామంలో మంగళవారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు వాసాల రమేష్ మాట్లాడుతూ ఒకే దేశం ఒకే ఎన్నిక దృష్టి కోణం లో ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం ద్వారా దేశానికి రాష్ట్రానికి మండలానికి అలాగే వార్డుల వారిగా ఎంతో మేలు జరిగే అవకాశాల గురించి వివరించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బింగి వేణు, బిజెపి మండల శాఖ అధ్యక్షుడు గాజుల మల్లేశం ,నాయకులు బొబ్బిలి వెంకటస్వామి, కేలేటి రమేష్, బూత్ కమిటీ అధ్యక్షుడు బొమ్మన పరమేష్, సంకుర్తి తిరుపతి ,మల్లేశం, సాయికుమార్, అనిల్, గంగారెడ్డి, నక్క ఆనంద్ పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనర్‌ను ఘనంగా సన్మానించిన టీఎన్జీవోల సంఘం



**కరీంనగర్, మార్చి 18(నినాదం న్యూస్) :** కరీంనగర్ జిల్లా పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు తీసుకున్న గౌస్ ఆలం ని ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ టిఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా సిపి చాంబర్లో కలిసి శాలువా పూల గుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేసి హృదయపూర్వక ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఉద్యోగుల జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి టీఎన్జీవో కార్యవర్గ సభ్యులను పరిచయం చేసి మాట్లాడుతూ, ఉద్యోగులకు మీ ఆశీస్సులు ఉండాలి అన్నారు ఈ సందర్భంగా కమిషనర్ ఆఫ్ పోలీస్ గౌస్ ఆలం సానుకూలంగా స్పందిస్తూ పోలీస్ రిలేటెడ్ న్యాయబద్ధమైన ఉద్యోగుల సమస్యలు నా దృష్టికి తీసుకురండి పరిష్కరిస్తానన్నారు సానుకూలంగా స్పందించిన సిపి కి టీఎన్జీవోల సంఘం హృదయపూర్వక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి తో పాటు, జిల్లా కార్యదర్శి సంఘం లక్ష్మణరావు, కోశాధికారి ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి,కేంద్ర సంఘ నాయకులు గూడ ప్రభాకర్ రెడ్డి, మహేష్ పట్టణ అధ్యక్షులు రాజేష్ భరద్వాజ్ కర్ణాకర్, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం కార్యదర్శి శంకరయ్య పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి అండగా గండ్రపల్లి సేవా ఫౌండేషన్



**జమ్మికుంట, మార్చి 18 ( నినాదం న్యూస్):** మరోసారి మానవత్వం చాటుకున్న గండ్రపల్లి సేవ సమితి సభ్యులు గాదె ప్రభాకర్ పటేల్. జమ్మికుంట మండలం గండ్రపల్లి గ్రామంలో గండ్రపల్లి సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల మాదారపు రాజేశ్వరరావు తల్లి రాధమ్మ అనారోగ్యంతో మృతి చెందగా గాదె ప్రభాకర్ పటేల్ మృతురాలి చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించి వారి కుటుంబానిక మనోధైర్యాన్ని కల్పించారు.. అనంతరం 50కిలో బియ్యం అందజేశారు..గండ్రపల్లి శాశ్వత ఫౌండర్ పుల్లయ్యగారి లింగారావు 2,000 రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ పటేల్ మాట్లాడుతూ, సమాజ సేవ చేయాలనే సంకల్పంతో తనకు ఉన్నదానిలో కొంచెం నిరుపేదలకు సహాయం చేయడం తృప్తిగా ఉందని గతంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు చాలా చేశానని భవిష్యత్తులో కూడా ఇలాంటి సహాయ సహకారాలు అందిస్తూ ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు.

## ఆటల పోటీల్లో గెలుపోటములు సహజం

- **హుజురాబాద్ వేదికగా మరిన్ని టోర్నమెంట్‌లు జరగాలి**
- **గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన ప్రణవ్**
- **ముగిసిన హాకీ టోర్నమెంట్**




**జమ్మికుంట, మార్చి 18 (నినాదం న్యూస్):** హుజురాబాద్ పట్టణంలోని హైస్కూల్ మైదానంలో మూడు రోజులుగా జరుగుతున్న హాకీ టోర్నమెంట్ ముగిసింది. చివరి రోజున జరిగిన మ్యాచ్ లో మెదక్, నిజామాబాద్ జట్లు తలపడగా మెదక్ జట్టు విజేతగా నిలవగా, నిజామాబాద్ జట్టు రన్నరప్ గా నిలిచింది, హైదరాబాద్ జట్టు మూడో స్థానంలో నిలిచింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ హాజరయ్యారు. గెలిచిన విజేతలకు ప్రణవ్ బహుమతులు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ హుజురాబాద్ వేదికగా అనేకరకమైన క్రీడా టోర్నమెంట్ లు జరగాలని,రానున్న రోజుల్లో ఈ ప్రాంతంలో విద్యా,వైద్యంతో పాటు క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తామని, మైదానాలకు సరిపడా నిధులు కేటాయిస్తామని తెలిపారు. హాకీ టోర్నమెంట్ నిర్వహించిన నిర్వాహకులను ప్రణవ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,నిర్వాహకులు పాల్గొన్నారు.

## మానవ మనుగడకు ప్రకృతే ఆధారం

- **ఎస్సార్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. రామకృష్ణ**
- **జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముగిసిన సెమినార్**






**జమ్మికుంట, మార్చి 18 (నినాదం న్యూస్):** ప్రకృతి, పర్యావరణం పైనే మానవ మనుగడ ఆధారపడి ఉందని కరీంనగర్ ఎస్సార్ఆర్ కళాశాల పిన్సిపాల్ డా.కె. రామకృష్ణ అన్నారు. జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ పీజి కళాశాలలో తెలుగు, ఆంగ్లం విభాగం ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.బి. రమేష్ అధ్యక్షతన "భారతీయ సాహిత్యంలో పర్యావరణ పరికల్పన " అనే అంశంపై మంగళవారం ఏర్పాటు చేసిన రెండు రోజుల జాతీయ స్థాయి సెమివార్ కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం సావనీర్ పుస్తకం ను ఆవిష్కరించారు. ఈ సెమినార్ కు వివిధ జిల్లాలకు చెందిన 82 మంది అధ్యాపకులు, ప్రొఫెసర్లు తమ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి లేకుండా మానవ మనుగడ కష్టమన్నారు. ప్రకృతి పర్యావరణం పై వందల సంఖ్యలో కవులు, రచయితలు రచనలు చేశారన్నారు. పర్యావరణ విధ్వంసానికి వ్యతిరేకంగా చిప్కో, నర్మదా బచావో వంటి ప్రజా ఉద్యమాలు పుట్టుకొచ్చాయన్నారు. పర్యావరణ విధ్వంసం ఎలా జరిగిందో కవులు, రచయితలు తమ రచనలలో ప్రతిభింబించారన్నారు. పర్యావరణ సమతౌల్యం లోపిస్తే సమస్త జీవుల మనుగడకు ప్రమాదమన్నారు. ప్రకృతి వల్లే వర్షాలు కురిసి, పచ్చదనం ఏర్పడి, పంటలు పండుతున్నాయన్నారు. ప్రకృతిని ఆరాధించే సంస్కృతి గల గొప్పదేశం భారతదేశమన్నారు. పర్యావరణ లోపం వల్లనే అకస్మాత్తుగా ప్రకృతి వైపరీత్యాలు వస్తున్నాయని పేర్కొన్నారు. వాతావరణ కాలుష్యం వల్ల క్యాన్సర్ వంటి అనేక రోగాలు వస్తున్నాయన్నారు. పచ్చదనం, పర్యావరణం పెంపొందించడానికి ప్రతి విద్యార్థి మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వరంగల్ నిట్ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ ఎం.రాజా విశ్వనాథం, హుజురాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పి. ఇందిరాదేవి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.ఎస్. ఓదెలు కుమార్, డా. శ్యామల, ఉమాకిరణ్, శ్రీనివాస్, అధ్యాపకులు డా.గణేష్, డా.రాజేంద్రం, కిరణ్ కుమార్, డా.రవి, పి.శ్రీనివాస్ రెడ్డి, డా. ఉమాదేవి, రాజకుమార్, అరుణ్ రాజ్, సాయికుమార్, ప్రశాంత్, వివిధ కళాశాలల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## మంత్రి పొన్నం కృషి ఫలితమే బీసీ రిజర్వేషన్ బిల్లు

- **పులి ఆంజనేయులు గౌడ్ జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్**



**కరీంనగర్,మార్చ్ 18(నినాదం న్యూస్) :** రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బీసీ లకు స్థానిక సంస్థల్లో, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ ప్రవేశపెట్టిన రెండు బిల్లులకు శాసన సభ ఆమోదం తెలపడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, నేడు జిల్లా కాంగ్రెస్ నగర కాంగ్రెస్ బీసీ సెల్ ఆధ్వర్యంలో నగరంలోని ఇందిరా చౌక్ వద్ద బాణాసంచా కాల్చి, స్థానిక ప్రజలకు, వాహనదారులకు మిఠాయిలు పంచి సంబరాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్, పిసిసి కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, రహ్మత్ హుస్సేన్ తో పాటు పలువురు నాయకులు హాజరైనారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్, నగర కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ బోనాల శ్రీనివాస్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర శాసనసభలో ఆమోదం పొందిన బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారి కృషి ఫలితమే అని పులి ఆంజనేయులు గౌడ్ పేర్కొన్నారు జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ ఆధ్వర్యంలో చేపట్టిన సంబరాల్లో భాగంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట కట్టుబడి ఉండే పార్టీఅని రాహుల్ గాంధీ గారి జోడయాత్రలో భాగంగా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో పేర్కొన్న విధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఒక సంవత్సరంలోపే కుల గణన చేపట్టి బీసీ బిల్లుకి శాసనసభలో అసెంబ్లీ సాక్షిగా ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని దాని కృషి వెనక బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆలోచన విధానం అమోఘమని ప్రశంసించారు.. ఇక మిగిలింది పార్లమెంటు బిల్లులో బిజెపి దాగుడు మూతలు మాని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బీసీ రిజర్వేషన్ బిల్లుకి తక్షణమే ఈ సమావేశాల్లోనే అమలు చేయాలని లేకపోతే చరిత్ర హీనులుగా మిగిలిపోతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ హౌస్ ఫెడ్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, జిల్లా కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రావణ్ నాయక్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు శ్రీమతి చర్ల పద్మ, డిసిసి ఉపాధ్యక్షులు మల్యాల సుజిత్ కుమార్, మంద నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## వన్ నేషన్, వన్ ఎలక్షన్‌తో దేశానికి ఎంతో మేలు

- **బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ సెన్సార్ బోర్డు మెంబర్ బొంతల కళ్యాణ్ చంద్ర**



**కరీంనగర్, మార్చి 18(నినాదం న్యూస్) :** వన్ నేషన్ , వన్ ఎలక్షన్ (జమిలి ఎన్నికల) ఎన్నికల నిర్వహణ తో సమూల మార్పులు వస్తాయని , లోక్ సభ, అసెంబ్లీలకు కలిపి దేశం మొత్తం ఒకేసారి ఎన్నికలు చేపట్టడం వల్ల దేశానికి లాభమే తప్ప నష్టం లేదని, పైగా ఎంతో మేలు జరిగే అవకాశం ఉందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ సెన్సార్ బోర్డు మెంబర్ కళ్యాణ్ చంద్ర అన్నారు. బిజెపి తిమ్మాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజున వన్ నేషన్ , వన్ ఎలక్షన్ వర్క్ షాప్ కార్యక్రమం మహాత్మా నగర్ లోని శ్రీ తపాల లక్ష్మీనరసింహస్వామి దేవాలయ ప్రాంగణంలోజరిగింది ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ, కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికలు ఒకేసారి నిర్వహిస్తే సమయం ఆదాతో పాటు రెండుసార్లు ఎన్నికలు జరగకుండా వారంతా పరిపాలనపై దృష్టి పెట్టడానికి అవకాశం ఉంటుందన్నారు. అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలకు తరుచూ ఎన్నికల కోడ్ అడ్డంగా మారడం కూడా తగ్గుతుందన్నారు. ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల ఓటర్ల పోలింగ్ శాతం కూడా గణనీయంగా పెరుగుతుందన్నారు. ముఖ్యంగా స్వాతంత్రం వచ్చిన తర్వాత 1967 వరకు దేశంలోని అన్ని రాష్ట్రాలకు, లోక్ సభకు ఒకేసారి ఎన్నికలు జరిగేవని, ఆ తర్వాత కొన్ని రాష్ట్రాల అసెంబ్లీలు రద్దు కావడం, 1970 లో ఏడాది ముందే లోక్ సభ రద్దు చేయడంతో ఈ విధానం మారిపోయిందన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, చింతం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, బీజేవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్, ఓబీసి మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్రోజు లక్ష్మణ్,కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు బోనాల మోహన్,అధికార ప్రతినిధి వేల్పుల రవీందర్ యాదవ్,బుర్ర శ్రీనివాస్ గౌడ్,కానుగంటి మధుకర్ రెడ్డి,జంగ సునీల్ రెడ్డి,అన్నాడి రమణారెడ్డి,సిరిసిల్ల నర్సయ్య,గొల్లపెల్లి మల్లేశం గౌడ్, జాడి రాజు,వర్ణ దేవేందర్ రెడ్డి,బండి అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## తాటిముంజలు.. ఆడవాళ్లు తింటే ఏమవుతుందో తెలుసా?



ఎండాకాలంలో మాత్రమే అందుబాటులో ఉండే తాటి ముంజలు తినడం వల్ల జీర్ణ సంబంధిత వ్యాధులు దరి చేరకుండా ఉంటాయి. ముంజల్లో ఐరన్, కాల్షియం, పొటాషియం, జింక్, విటమిన్ బి లాంటి పోషకాలు చాలా ఉన్నాయి.ఇది ఎండాకాలంలో వరం లాంటిది. ఎసిడిటీ వంటి సమస్యలు తగ్గిపోతాయి. చిన్నపిల్లలు, వృద్ధులకు సైతం తాటి ముంజలు ఎంతో మేలు చేస్తాయి. పొటాషియం, గుండె సంబంధిత వ్యాధులు రాకుండా దోహదపడుతుంది. రక్తపోటు అదుపులో ఉంటుందని వైద్యులు చెప్తున్నారు.హిమోగ్లోబిన్ శాతం తక్కువగా ఉన్నవారికి తాటి ముంజలు మందులా పనిచేసత్ఉంది. రక్తహీనత సమస్య తగ్గుతుంది. ఎండాకాలంలో వచ్చే చర్మ వ్యాధులను నివారించడానికి తాటిముంజలు చాలా ఉపయోగపడతాయి. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ ను కరిగించి, బరువు తగ్గించే శక్తి తాటిముంజలకు ఉంటుంది. కడుపు సంబంధిత సమస్యలను నయం చేస్తాయి. మలబద్ధకం, విరేచనాల సమస్యలు ఉన్నవాళ్లకు ఇవి చాలా మంచిది.ముంజలు తినటం వల్ల పేగుల్లోని పుండ్లను కూడా నయం చేస్తాయి. నాలుకపై తరచుగా పుండ్లు వస్తుంటే, రెండు ముంజలను గుజ్జు తీసి మిక్సీలో వేసి రుబ్బుకుని, అందులో కొబ్బరి పాలు కలిపి ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో తాగితే అల్సర్ సమస్య తగ్గుతుంది. షుగర్ పేషెంట్లు ముంజలు తింటే రక్తంలో చక్కెర స్థాయి స్థిరంగా ఉంటుందని చెబుతారు. అజీర్తి సమస్య, కాలేయ సమస్య ఉన్నవాళ్లకు ముంజలు తినడం చాలా మంచిది.ఎండాకాలంలో జుట్టు, చర్మ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి మొటిమలు రాకుండా ఉండటానికి తాటిముంజలు తినవచ్చు. మండే ఎండల వల్ల వచ్చే చెమటకాయలు, బొబ్బలు, ఇతర చర్మ సమస్యల నుంచి బయటపడటానికి ముంజలు సహాయపడుతాయి. ఎండాకాలంలో ఎక్కువగా వేధించే చెమటకాయల సమస్యకు సైతం తాటి ముంజలు మంచిది. తాటిముంజల నీటిని చర్మానికి రాస్తే చెమటకాయలు త్వరగా తగ్గిపోతాయి.గర్భిణీలు ముంజలు తింటే త్వరగా జీర్ణం అవుతుంది. అలాగే తరచుగా ఎసిడిటీ, మలబద్ధకంతో బాధపడుతుంటే దాని నుంచి బయటపడటానికి ముంజలు సహాయపడతాయి. బాలింతల్లో తల్లిపాలు బాగా వస్తా యి. అంతేకాకుండా బిడ్డకు పోషకాలు బాగా అందుతాయి. ఆడ వారిలో వైట్ డిశ్చార్జ్ తగ్గుతుంది.



అవని



### తల స్నానం చేసేముందు
# ఈ తప్పులు చేస్తున్నారా?

తల స్నానం చేసే ముందు జుట్టును సరిగా దువ్వాలి. జుట్టు బాగా దువ్వితే స్నానం తర్వాత వచ్చే చికాకును తగ్గించుకోవచ్చు. జుట్టు తడి ఉండగా దువ్వడం వల్ల కుదుళ్లు నొప్పిపెట్టే అవకాశం ఉంటుంది.అంతేకాకుండా స్నానం తర్వాత దువ్వకుండా వదిలేస్తే జుట్టు ఎక్కువగా రాలడమో, చిక్కుకుపోవడమో జరగవచ్చు. కాబట్టి ముందుగా దువ్వడం సౌకర్యవంతంగా ఉంటుంది.వేడి నీటితో స్నానం చేసే వారు పాదాల నుంచి నీటిని పోసి చివరలో మాత్రమే తలపై వేడి నీటిని పోసుకోవడం మంచిది. ఎందుకంటే శరీరంలో మొత్తం వేడి తల మీదికి పెరగడం వల్ల తలనొప్పి, అలసట లాంటి సమస్యలు ఎదురవుతాయి. పాదాల నుంచి నీటిని పోసి చివరగా తలపై పోసుకుంటే శరీరానికి బాగుంటుంది.స్నానం సమయంలో జుట్టు మొత్తం కూడా షాంపూ సమానంగా చేరేలా చూడాలి. కేవలం జుట్టు చివరల్లో మాత్రమే షాంపూ వేయకుండా మూలాల వరకు చేరేలా చేయాలి. ఈ విధంగా చేస్తే జుట్టుకు అవసరమైన పోషకాలు లభిస్తాయి. ముఖ్యంగా జుట్టు వేర్లకు నాణ్యమైన విటమిన్లు అందడం వల్ల జుట్టు ఆరోగ్యకరంగా, పటిష్టంగా మారుతుంది.తల స్నానం తర్వాత జుట్టును మెలికలు వేయడం లేదా గట్టిగా పిండడం మంచిది కాదు. జుట్టు తడి ఉన్నప్పుడు అలా చేయడం వల్ల జుట్టు బలహీనంగా మారి రాలిపోతుంది. కాబట్టి మెలికలు వేయకుండా నేరుగా నీటిని నిదానంగా పిండడం ఉత్తమం. ఈ విధంగా చేయడం వల్ల జుట్టు కుదుళ్లుబలహీనపడకుండా ఉంటాయి.జుట్టును తుడవడానికి చాలా గట్టి టవల్ ఉపయోగించడం మంచిది కాదు. సన్నని టవల్ ఉపయోగించడం వల్ల జుట్టు సురక్షితంగా ఉంటుంది. అలాగే తల చుట్టూ టవల్‌ను ఎక్కువసేపు చుట్టుకోకూడదు. దీనివల్ల జుట్టు మరింత చిక్కుకు పోతుంది. అలాగే జుట్టు విరిగిపోవడం కూడా ఎక్కువగా ఉంటుంది.తల స్నానం తర్వాత జుట్టులో ఉన్న చిక్కులు తొలగించేందుకు చక్కటి దంతాలు ఉన్న దువ్వెనతో నెమ్మదిగా దువ్వాలి. సురక్షితమైన మార్గం అంటే దిగువ నుండి పైకి దువ్వడం. ఇలా చేయడం వల్ల జుట్టు సులభంగా చిక్కులను కోల్పోకుండా మృదువుగా ఉంటుంది. తల స్నానం చేసే పద్ధతులను అనుసరించడం ద్వారా జుట్టు ఆరోగ్యకరంగా, బలంగా ఉంటుంది.




## పల్లీలు తిన్నాక నీళ్లు తాగుతున్నారా..?

వేరుశనగలు తిన్న వెంటనే నీళ్లు తాగడం ఆరోగ్యానికి మంచిది కాదని వైద్య ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. వేరుశనగ తిన్న వెంటనే నీళ్లు తాగితే అవి సరిగ్గా జీర్ణం కావు. వేరుశెనగలు గట్టిగా ఉండటం వల్ల, అవి కడుపులో జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది.వేరుశనగలు తిన్నవెంటనే నీళ్లు తాగడం వల్ల జీర్ణక్రియ మందగిస్తుంది. దీనివల్ల ఆహారం సరిగ్గా జీర్ణం కాకుండా పోతుంది. వేరుశెనగ తిన్న వెంటనే నీరు త్రాగడం వల్ల జీర్ణవ్యవస్థలోని ఎంజైమ్‌ల పనితీరుకు



అంతరాయం కలుగుతుంది.వేరుశెనగ తినడం వల్ల శరీర ఉష్ణోగ్రత కొద్దిగా పెరుగుతుంది. కానీ మీరు వెంటనే చల్లటి నీరు తాగితే, ఈ ఉష్ణోగ్రత అకస్మాత్తుగా పడిపోతుంది. దీనివల్ల శరీర ఉష్ణోగ్రత మారినప్పుడు జలుబు, దగ్గు, జ్వరం వంటి సమస్యలు వస్తాయి.వేరుశనగలు కొద్దిగా జిడ్డుగా ఉంటాయి. వీటిని తిన్న వెంటనే నీరు త్రాగడం వల్ల మీ గొంతులోని తేమ తగ్గి గొంతు నొప్పి వస్తుంది. వేరుశెనగ తిన్న తర్వాత కనీసం 30 నుండి 45 నిమిషాలు వేచి ఉండి నీరు త్రాగడం మంచిది.అంతేకాదు.. వేరుశనగలు తిన్న తర్వాత తినకూడనివి మరికొన్ని ఉన్నాయి. పల్లీలు తిన్న వెంటనే నీళ్లు తాగటం ఎంత ప్రమాదమో..అలాగే, చాక్లెట్స్, ఐస్‌క్రీమ్, సిట్రస్ పండ్లు, పాలు వంటివి కూడా తీసుకోరాదని నిపుణులు చెబుతున్నారు. వేరుశనగ తిన్న వెంటనే పాలు తాగకూడదు.



వేరుశనగలో నూనె ఉంటుంది. కాబట్టి దాన్ని తిన్న వెంటనే పాలు తాగితే జీర్ణం కావడం కష్టం. గొంతు, జీర్ణ సమస్యలు వస్తాయి.

మార్కెట్

## కోతల సీజన్ మళ్లీ వచ్చేసింది.. అమెజాన్‌లో మళ్లీ 14 వేల మంది ఇంటికే..!





ప్రముఖ ఈ-కామర్స్ సంస్థ అమెజాన్.. ఉద్యో గులపై వేటు వేసేందుకు సిద్ధమైంది. ఖర్చులను ఆదా చేయడంతో పాటు ఉద్యోగుల సంఖ్యను తగ్గించే క్రమంలో ఈ లే-ఆఫ్స్ ఉంటాయని తెలుస్తోంది. 2025లో సుమారు 14 వేల మంది ఉద్యోగులకు లే-ఆఫ్స్ ఇవ్వనుందట అమెజాన్. అంటే.. సంస్థలోని 13 శాతం ఉద్యోగులను తొలగించనుంది. ఈ ఏడాది ప్రముఖ టెక్ దిగ్గజ సంస్థలన్నీ కూడా ఏఐ సవాళ్లను ఎదుర్కుంటున్నాయి. అలాగే లాభాలను గరిష్టీకరణపై కూడా దృష్టి పెట్టడంతో.. చాలామంది ఉద్యోగులకు లే-ఆఫ్స్ ఇచ్చి పంపిస్తున్నాయ్.జాతీయ మీడియా కథనం ప్రకారం.. లేఆఫ్స్‌తో అమెజాన్‌కు ప్రతీ ఏటా 2.1 బిలియన్ డాలర్ల నుంచి 3.6 బిలియన్ డాలర్ల వరకు ఆదా అవుతుందని సమాచారం. ఈ ఏడాది తొలి క్వార్టర్‌లో అమెజాన్ లేఆఫ్స్ ప్రకటన చేయనుందట. 1,05,770 మంది ఉద్యోగుల సంఖ్యను.. ఈ లేఆఫ్స్ 91,936కి తగ్గించనుంది. సంస్థ సామర్థ్యాన్ని పెంచడానికి, డెసిషన్ మేకింగ్‌ను మరింత సులభతరం చేయడానికే ఈ లేఆఫ్స్ అని అమెజాన్ సీఈఓ ఆండీ జాస్సీ తెలిపారు. 2025 మొదటి త్రైమాసికంలో మేనేజర్లకు వ్యక్తిగత సహకారాన్ని 15 శాతం మేరకు పెంచేలా ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామన్నారు. కంపెనీ బ్యూరోక్రసీని తగ్గించడానికి, కార్యకలాపాలను వేగవంతం చేయడానికి ఈ లేఆఫ్స్ సహాయపడతాయని అమెజాన్ సీఈఓ అన్నారు.ఈ ఏడాదిలో దాదాపు 13,843 మంది అమెజాన్ ఉద్యోగులపై వేటు పడే అవకాశం ఉందని మోర్గాన్ స్టాన్లీ ఓ నివేదిక ఇచ్చింది. ఈ నిర్ణయంతో కంపెనీ గణనీయంగా ఖర్చులను తగ్గించుకుని.. డబ్బును ఆదా చేయగలదని పేర్కొంది. ఈ లేఆఫ్స్‌తో అమెజాన్‌కు ఎక్కువగానే లాభాలు చేకూరు తాయని.. వేతనాల సమీక్ష, డైరెక్ట్ రిపోర్ట్స్ పెరగడం, సీనియర్ రోల్స్ నియామకాన్ని పరిమితం చేయడం లాంటివి ఈ లిస్టులో ఉన్నాయి. కాగా, కోవిడ్ మహ మ్మారి సమయంలో తమ పరిధిని పెంచుకునే దిశగా అమెజాన్ అనేక మంది కొత్త ఉద్యోగులను నియమించు కుంది. 2019లో, ఈ-కామర్స్ దిగ్గజం 7,98,000 మంది ఉద్యోగులను నియమించుకుంది. 2021 చివరి నాటికి, ఈ సంఖ్య 1.6 మిలియన్లకు పెరిగింది.

# చాలా రోజులకు బుల్ రన్

- కళకళలాడిన దేశీయ స్టాక్ మార్కెట్లు..!
- తగ్గేదిలే అంటున్న గోల్డ్!

బుల్ పరుగు పెడితే.. గోల్డ్ మెరుపు కంటిన్యూ అయింది. చాలా రోజుల తర్వాత.. దేశీయ స్టాక్ మార్కెట్లు కళకళలాడాయి. సెన్సెక్స్ 1131.. నిఫ్టీ 325 పాయింట్లు లాభపడ్డాయి.గ్లోబల్ మార్కెట్‌లో సానుకూల పవనాలతో పాటు ఫైనాన్స్, హెల్త్ కేర్, ఆటోమొబైల్ షేర్లు రాణించడంతో మార్కెట్లు లాభాల్లో పయనించాయి. మరోవైపు బులియన్ మార్కెట్‌లో బంగారం ధర రన్ రాజా రన్ అంటూ ఎగబాకడం సామాన్యుడిని కలవరపెడుతోంది.చాలా రోజుల తర్వాత దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ట్రేడ్ అయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లలో సానుకూల సంకేతాల నడుమ ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు ఎండ్ వరకు అదే బాటలో పయనించాయి. వరుసగా నష్టాలు చవిచూసిన మార్కెట్ సూచీలు కనిష్టాల దగ్గర ఇన్వెస్టర్లు కొనుగోలుకి దిగడంతో వరుసగా రెండో రోజు సూచీలు పరుగు పెట్టాయి. సెన్సెక్స్ 1,131 పాయింట్లు పెరిగి.. 75 వేల 301 దగ్గర ముగిసింది. నిఫ్టీ 325 పాయింట్లు పెరిగి 22,834 దగ్గర క్లోజ్ అయింది. బ్యాంక్ నిఫ్టీ 960 పాయింట్లు పెరిగి 49,314 దగ్గర లాభాలతో ముగిసింది. సూచీలో జొమాటో, ఐసీఐసీఐ బ్యాంక్, ఎల్ అండ్ టీ, ఎన్టీపీసీ షేర్లు లాభాల్లో ట్రేడ్ అయ్యాయి. ఉత్తమ్ షుగర్ మిల్స్, వన్ మొబిక్విక్ సిస్టమ్, టీటీ , సింధు ట్రేడ్స్ లింక్స్, మెడికో రెమెడిస్ లాంటి కంపెనీలు



నష్టాలు చవిచూశాయి.ఆసియా మార్కెట్లలో ర్యాలీ కారణంగా స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ట్రేడయ్యాయి. వాణిజ్య యుద్ధ భయాలతో చాలా కాలంగా మార్కెట్లు నష్టాల్లోనే ట్రేడ్ అయ్యాయి. వరుస నష్టాల క్రమంలో చాలా కంపెనీల స్టాక్స్ ఆకర్షణీయంగా ఉన్నాయన్న మార్కెట్ ఎనలిస్ట్‌ల అభిప్రాయాలు మార్కెట్‌కు కలిసొచ్చింది. భారత వాణిజ్యలోటు మూడున్నర ఏళ్ల కనిష్ఠానికి దిగడం మార్కెట్‌కు సెంటిమెంట్‌ను బలపరిచింది. 2025 ఆర్థిక సంవత్సరం క్యూ3లో జీడీపీ వృద్ధి 6.2 శాతంగా నమోదు కావడం.. పారిశ్రామిక ఉత్పత్తిలో 5.1 శాతం పెరుగుదల.. స్థూల పన్ను వసూళ్లలో 16శాతం పెరుగుదల.. రిటైల్ ద్రవ్యోల్బణం 3.6 శాతానికి తగ్గడం కూడా మార్కెట్ ర్యాలీకి కారణమైంది. నిన్న అమెరికా మార్కెట్‌లు పాజిటివ్‌గా క్లోజ్ కావడం మరో కారణంగా కనిపించింది. ఇక అమెరికాతో కొనసాగుతున్న వాణిజ్య యుద్ధాల నేపథ్యంలో చైనా ప్రోత్సాహక చర్యలు చేపట్టింది. దీంతో ఆ దేశం నుంచి మెటల్‌కు డిమాండ్ పెరుగుతుందనే అంచనాలతో ఆ రంగం స్టాక్స్ లాభపడ్డాయి.ఈక్విటీ మార్కెట్ ఐదు రోజుల నష్టాలకు తెరదించింది. ప్రపంచ మార్కెట్లలో ఏర్పడిన ర్యాలీకి తోడు బ్యాంకింగ్ షేర్లలో కొనుగోళ్ల మద్దతు లభించడం మార్కెట్‌ను లాభాల్లో నిలిపింది. బ్యాంక్ నిఫ్టీ ఏకంగా 49వేల మార్క్‌ను దాటింది. దేశీయ మార్కెట్లు కళకళలాడినా.. స్టాక్స్ కొనేందుకు విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు పెద్దగా ఆసక్తి చూపలేదు. దీంతో మార్కెట్ మళ్లీ ఒడిదుడుకులకు లోనయ్యే అవకాశాలు లేకపోలేదన్న వాదనలు వినిపిస్తున్నాయి.మరోవైపు.. పసిడి ధర ఆగనంటూ పరుగు పెడుతూనే ఉంది. దాని స్పీడ్‌కి కొనాలంటే భయపడే పరిస్థితి. ఇది కేవలం లోహం మాత్రమే కాదూ.. సంపదకు చిహ్నం.. శుభానికి సూచిక.. అన్నింటికీ మించి పెట్టుబడికి భరోసా. అందుకే బంగారం ధరల్లో చిన్న మార్పు వచ్చినా సామాన్యుల గుండెల్లో దడ పుడుతుంది. ఇవాళ కూడా ఇంచుమించు అదే పని చేసింది. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర 93 వేల 906 రూపాయలకు చేరింది. నిన్నటితో పోలిస్తే 435 రూపాయలు పెరిగింది.ద్రవ్యోల్బణం, అంతర్జాతీయంగా బంగారం ధరల్లో మార్పులు, సెంట్రల్ బ్యాంక్ గోల్డ్ రిజర్వ్, వడ్డీ రేట్ల హెచ్చుతగ్గులు, జువెల్లరీ మార్కెట్ ట్రెండ్స్ లాంటి అంశాలు గోల్డ్ ధరలను ప్రభావితం చేస్తున్నాయంటున్నారు మార్కెట్ నిపుణులు. అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ధరలు పెరిగితే.. సహజంగానే దేశీయ మార్కెట్‌లోనూ పెరుగుతాయి. పండుగలు, శుభకార్యాలు దగ్గర పడుతున్న వేళ గోల్డ్ ధరలు పెరుగుతూ పోవడంతో కలవరపెడుతోంది. కనకం రేట్ స్పీడ్ చూస్తుంటే.. త్వరలోనే లక్షమార్క్‌ను టచ్ చేయడం ఖాయంగా కనిపిస్తోంది.

## తక్కువ ధరకే మంచి స్మార్ట్ ఫోన్ కావాలా..?

మొబైల్ లో గేమ్ లు ఆడుకునే వారికి ఇన్ఫినిక్స్ జీటీ 20 ప్రో స్మార్ట్ ఫోన్ చాలా బాగుంటుంది. దీనిలో 6.78 అంగుళాల ఎఫ్ హెచ్డీ ప్లస్ అమోలెడ్ డిస్ ప్లే, 12 జీబీ ర్యామ్, 256 జీబీ స్టోరేజ్ ఆకట్టుకుంటున్నాయి.డైమెన్సిటీ 8200 అల్టిమేట్ చిప్‌సెట్ తో పనితీరు చాలా బాగుంటుంది.లావా బ్లేజ్ డుయో స్మార్ట్ ఫోన్ లో 6.7 అంగుళాల అమోలెడ్ డిస్ ప్లే అమర్చారు. 64 ఎంపీ ప్రైమరీ సెన్సార్, 8 ఎంపీ అల్ట్రా వైడ్ లెన్స్ తో కూడిన డ్యూయల్ కెమెరా సెటప్ తో స్పష్టమైన ఫొటోలు తీసుకోవచ్చు. మీడియాటెక్ హెలియో జీ99 చిప్ సెట్ ద్వారా పనితీరు చ్చాలా బాగుంటుంది. ఈ ఫోన్ రూ.16,999 ధరకు అందుబాటులో ఉంది. మోటరోలా ఎడ్జ్ 50 నియోలోని 6.55 అంగుళాల పిఓలెడ్ డిస్ ప్లేతో విజువల్స్ చాలా స్పష్టంగా ఉంటాయి. స్నాప్ డ్రాగన్ 695 చిప్ సెట్ ద్వారా మల్టీ టాస్కింగ్ సమర్థవంతంగా చేసుకోవచ్చు. 50 ఎంపీ ప్రైమరీ సెన్సార్, 13 ఎంపీ అల్ట్రా వైడ్ లెన్స్



తో కూడిన డ్యూయల్ కెమెరా సిస్టమ్, 68 డబ్ల్యూ ఫాస్ట్ ఛార్జింగ్ కు మద్దతు ఇచ్చే 5000 ఎంఏహెచ్ బ్యాటరీతో చార్జింగ్ సమస్య ఉండదు.అత్యుత్తమ గేమింగ్ ఫోన్లలో రియల్ మీ నార్జో 70 టర్బో ఒకటిగా నిలుస్తుంది. గేమింగ్ ప్రియుల కోసం దీన్ని ప్రత్యేకంగా రూపొం దించారు. దీనిలోని 120 హెచ్ జెడ్ రిఫ్రెష్ రేట్‌తో కూడిన 6.6 అంగుళాల ఎఫ్ హెచ్ డీ ప్లస్ డిస్‌ప్లే, 64 ఎంపీ ఏఐ ప్రధాన కెమెరా, 33 డబ్లూ ఫాస్ట్ ఛార్జింగ్ కు మద్దతు ఇచ్చే 5000 ఎంఏహెచ్ బ్యాటరీ ఆకట్టుకుంటున్నా యి.బెస్ట్ కెమెరా, బ్యాటరీ కావాలనుకునేవారికి టెక్నో పోవా 6ప్రో స్మార్ట్ ఫోన్ చక్కగా సరిపోతుంది. మినీ ఎల్ఈడీ లైటింగ్, డైమెన్సిటీ 6080 చిప్ సెట్, 108 ఎంపీ ప్రైమరీ కెమెరా, 6000 ఎంఏహెచ్ బ్యాటరీ తదితర ప్రత్యేకతలు ఉన్నాయి. 70 డబ్ల్యూ పాస్ట్ చార్జర్ .. బ్యాటరీకి మద్దతు ఇస్తుంది.

### మ్యూచువల్ ఫండ్స్ ద్వారా
# లోన్ సౌకర్యం




ఇటీవల కాలంలో మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టడం ద్వారా చాలా మంది అధిక రాబడిని ఆర్జిస్తున్నారు. అయితే మ్యూచువల్ పండ్స్‌లో పెట్టుబడితో ఇతర ప్రయోజనాలు కూడా ఉన్నాయని నిపుణులు వివరిస్తున్నారు.పెట్టుబడిదారులు అనుకోని సందర్భంలో సొమ్ము అవసరం పడినప్పుడు ఎస్ఐపీను రీడీమ్ చేసుకుంటారు. అయితే మ్యూచువల్ ఫండ్స్ పెట్టుబడిదారులు వాటిని అమ్మకుండా తనఖా పెట్టడం ద్వారా రుణం పొందవచ్చని పేర్కొంటున్నారు. దీనిని క్లుప్తంగా ఎల్ఏఎంఎఫ్ (ఎంఎఫ్ పై రుణం) అంటారు. ఇలా రుణం పొందితే పెట్టుబడి కూడా చెక్కుచెదరకుండా ఉంటుంది. మ్యూచువల్ ఫండ్ల ద్వారా రుణం ఎలా పొందాలో? ఏ ముఖ్యమైన విషయాలను గుర్తుంచుకోవాలో? వడ్డీ రేటు ఎలా ఉంటుంది? వంటి వివరాలను తెలుసుకుందాం. భారతీయ మ్యూచువల్ ఫండ్ యూనిట్లలో పెట్టుబడి పెట్టిన ఏ భారతీయ నివాసి అయినా మ్యూచువల్ ఫండ్‌పై రుణం పొందవచ్చు. మ్యూచువల్ ఫండ్లను తనఖా పెట్టి రుణం తీసుకోవడం సురక్షితమైనదిగా పరిగణిస్తారు. మ్యూచువల్ ఫండ్స్ తనఖా పెట్టి తీసుకునే రుణాలపై వడ్డీ రేట్లు ఇతర రుణ ఉత్పత్తుల కంటే చౌకగా ఉంటాయి. అయితే రుణం తీసుకునే ముందు మీ పెట్టుబడి లక్ష్యం, కాలపరిమితిని అర్థం చేసుకోవాలని సూచిస్తున్నారు. అలాగే మీ ఆదాయం నుంచి ప్రతి నెలా ఈఎంఐ లేదా వడ్డీ మొత్తాన్ని చెల్లించగలరా? అనే విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలని పేర్కొంటున్నారు. మీ మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులు ఇప్పటివరకు ఎలా ఉన్నాయి? భవిష్యత్తులో రాబడి ఎంత? వంటి విషయాలను పాటు మీరు తీసుకునే రుణం మీ స్వల్ప లేదా మధ్యకాలిక ఆర్థిక అవసరాలను తీర్చడంలో సహాయపడుతుందా? అనే విషయాన్ని పరిశీలించాలని పేర్కొంటున్నారు. మ్యూచువల్ ఫండ్స్ ద్వారా రుణం తీసుకునే ముందు వడ్డీ రేటు, రుణ కాలపరిమితి, పునరుద్ధరణ ఎంపిక, షార్ట్‌ఫాల్ మార్జిన్ వంటి విషయాలను పరిశీలించాలని నిపుణులు చెబుతున్నారు. మ్యూచువల్ ఫండ్స్ ద్వారా తీసుకునే రుణాలపై వడ్డీ తక్కువగా ఉంటుంది. సాధారణంగా వ్యక్తిగత రుణాలపై వడ్డీ రేటు 14 నుంచి 22 శాతం మధ్య ఉంటుంది. కానీ మ్యూచువల్ ఫండ్ల పేరుతో పొందిన రుణాలపై వడ్డీ రేటు 10.5 శాతం నుంచి 12 శాతం వరకు ఉంటుంది. అయితే ఇలా తీసుకున్న రుణాన్ని ముందుగా చెల్లిస్తే ప్రీ క్లోజర్ జరిమానా ఉండదు. అలాగే కస్టమర్ డబ్బు అందుకున్న తర్వాత, అతను ఎప్పుడైనా రుణాన్ని తిరిగి చెల్లించవచ్చు. ఈ కాలంలో మ్యూచువల్ ఫండ్ యూనిట్ల విలువ కూడా పెరుగుతూనే ఉంటుంది. ఈ రుణాలు లోన్-టు-వాల్యూ (ఎల్‌టీవీ) నిష్పత్తి ఆధారంగా ఇస్తారు. ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్ అయితే ఎన్ఏవీలో 50 శాతం నుంచి 70 శాతం వరకు రుణం పొందవచ్చు. డెట్ మ్యూచువల్ ఫండ్ అయితే ఎన్ఏవీలో 80 శాతం వరకు రుణం పొందవచ్చు.

## డివిజన్ ప్రజల కరెంటు కష్టాలు తీర్చిన పొన్నం

### -మాజి కార్పొరేటర్ పొన్నం విద్యా లక్ష్మణ్ గౌడ్



మంగళవారం మార్చి 18 (నినాదం న్యూస్): రామ గుండం పారిశ్రామిక ప్రాంత 48 వ డివిజన్‌లో నూత నంగా 100 కె.వి కరెంటు ట్రాన్స్ఫార్మ్ ను ప్రారంభించడం జరిగింది, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశానుసారంగా 48 వ డివిజన్ ప్రజల కరెంటు కష్టాలను తీర్చిన కార్పొరేటర్ పొన్నం విద్యా లక్ష్మణ్ గౌడ్ ఈ కార్యక్రమంలో కరెంటు ఏడి వెంకటేశ్వర్లు, ఏ ఈ జమీల్, పాషా, లైన్ ఇన్స్పెక్టర్ ఉప్పు శ్రీనివాస్, లైన్ మెన్ రచకట్ల శ్రీను, కాలీం, కరెంటు సిబ్బంది కాంట్రాక్టర్ కృష్ణ, మరియు కాంగ్రెస్ కార్యకర్తలు నారాయణ, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## తొందరలోనే ఆర్‌అండ్‌ఆర్ సమస్య తీరుస్తా

### -రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్



గోదావరిఖని మార్చి 18 ( న్యూస్ ): మంగళవారం హైదరాబాద్ అసెంబ్లీలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ని అంతర్గం మండలం ముంపు గ్రామాల భూ నిర్వాసితులు ఎమ్మెల్యే ని మర్యాదపూర్వకంగా కలిసి పది సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న ఆర్ అండ్ ఆర్ పెండింగ్ బిల్లును ఇప్పించవలసిందిగా ఎమ్మెల్యేను కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే తొందర్లోనే ఈ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ ని ఇప్పించే దిశగా ఆలోచన చేస్తానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మడ్డి తిరుపతి గౌడ్, పొట్యాల తాజా మాజీ సర్పంచ్ ఎదులాపురం నీరజ వెంకటేష్, అంతర్గాం బిసి సెల్ అధ్యక్షులు బరుపటి శ్రీనివాస్, అట్టల్ రమేష్, చేల్లోజు స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## చివరి ఆయకట్టుకు సాగునీరు అందిస్తున్న మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు

### -కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ముస్కుల సురేందర్ రెడ్డి



మంథని టౌన్ మార్చి 18 (నినాదం న్యూస్): మంథని ప్రాంతంలో చివరి ఆయకట్టు రైతులకు సాగునీరు అందిస్తున్న మంత్రి శ్రీధర్ బాబు కు కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ముస్కుల సురేందర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వేసవి కాలంలో చివరి ఆయకట్టు ప్రాంతమైన మంథని నియోజకవర్గంలోని మంథని, ముత్తారం, కమాన్ పూర్, రామగిరి మండలంలోని చివరి ఆయకట్టు రైతులకు వారి పొలాలు ఎండిపోకుండా మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేకచొరవతీసుకొని అధికారులతో ఎప్పటికప్పుడుమాట్లాడుతూ సాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నారని, దీంతో మంథని ప్రాంతానికి ఈ వేసవికాలంలో సాగునీరు ఇచ్చి రైతులను ఆదుకున్న మంత్రి శ్రీధర్ బాబుకు అధికారులకు రైతుల పక్షాన సురేందర్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రైతులు కూడా పెద్ద మనసుతో వారి పొలాల్లో సాగునీరు పారాక, చివరి ఆయకట్టు రైతులకు కూడా నీళ్లు వెళ్లేలా సహకరించాలని కోరారు.

## అన్న నెలకు 2 వేల5 వందలు ఇస్తామంటే ఓటు వేసినం

- మహిళల ఆవేదన
- బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్
- కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పే సమయం ఆసన్నమైంది
- గోదావరి తల్లి కన్నీటి గోస అనే నినాదంతో పాదయాత్ర 2వ రోజు సుల్తానాబాద్‌లో



సుల్తానాబాద్, మార్చి 18 (నినాదం న్యూస్): అన్న నెలకు 2 వేల 5 వంద లు ఇస్తామని అసెంబ్లీ ఎన్ని కలలో హామీ ఇస్తే ఓటు వేసమని మహిళలు మాజీ ఎమ్మె ల్యే, పెద్దపల్లి బిఆర్ఎస్ జిల్లా అధ్య క్షులు కోరుకంటి చందర్ తో చెప్పుకుంటూ తమ ఆవేదన వ్యక్తం చేశారు.రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పే సమయం ఆసన్న మైందని ప్రజలకు జిల్లా అధ్యక్షులు కోరకంటి పి లుపునిచ్చారు. ఎండిన గోదావరి తల్లి కన్నీటి గోస అనే నినాదంతో 2 వ రోజు పాదయాత్ర మంగళ వారం సుల్తానాబాద్ కు విచ్చేసిన జిల్లా అధ్యక్షు నికి మాజీ ఎంపీపీ పోన్నమనేని బాలాజీ రావు, బి ఆ ర్ఎస్ శ్రేణులు శాలువాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భం గా సుల్తానాబా ద్ మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళుల ర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు గడు స్తున్న ఎ న్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫల మైందని జిల్లా అధ్యక్షుడు అన్నారు. ఎండి న కా ళేశ్వరం గోదావరి కన్నీటి గోస రైతులకు తెలి య డానికి ఈ పాదయాత్ర నిర్వహిస్తున్నానని అన్నా రు. ఈ కార్యక్రమంలో గర్రెపల్లి సింగిల్ విం డో చైర్మన్ జూపల్లి సందీప్ రావు, పట్టణ అధ్య క్షుడు పారుపల్లి గుణపతి, బుర్ర శ్రీనివాస్ గౌడ్, యువ నాయకుడు సుర శ్యామ్, కూకట్ల గోపి, ఉల్లంగుల శ్రీనివాస్, తో పాటు బి ఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


## ఘనంగా భవాని రామలింగేశ్వర స్వామి వారి రథోత్సవం



చింతపల్లి, మార్చి18(నినాదం న్యూస్): మండలంలోని తీదేడు గ్రామంలో భక్తుల పాలిట కొంగుబంగారంగా కొలువుతీరిన శ్రీ శ్రీ శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి వారి రథోత్సవం వేడుకలను మంగళ ´వారం అత్యంత ఘనంగా నిర్వహించారు. రథోత్సవ వేడుకలకు వివిధ గ్రామాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించి, మొక్కులు చెల్లించారు. ఎస్సై భీమనమోని యాదయ్య పర్యవేక్షణలో బందోబస్తు ఏర్పాటు చేశారు. మాజీ సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలలో మాజీ సర్పంచ్ దాసరి శ్రీనివాస్ యాదవ్, కొరివి యాదగిరి,కలగొని యాదగిరి, కాయితి బుచ్చి రెడ్డి,మర్రు పాండురంగారావు,గొడుగు సత్తయ్య,సోనాగంటి కృష్ణామా చారి,మునగాల గురువా చారి,సోనాగంటి గోవర్ధనా చారి,గొడుగు సత్తయ్య,ఐతమోని మల్లయ్య,గునమోని శ్రీనివాస్, దాసరి ముత్తయ్య,తిరుమని పాపయ్య,మోర కిరణ్ బాబు,గునమోని శ్రీనివాస్, కొండల్ ,స్థిరములు,కేశవ చారి,లక్ష్మీపతి,బృంగి వెంకటయ్య,తిరుమని చంద్రశేఖర్,మర్ల శేఖర్,శంకర్,భారత్ ,ఆంజనేయులు, ధరణిపతి రమణ రావు,అశోక్,రాజు,గునమోని రాములు,బల్దూరి వెంకట్ వర్మ,శివర్ల అంజయ్య,గురువా చారి,శ్రీనివాస్,కాయితి వెంకట్ రెడ్డి,శివర్ల శంకర్ యాదవ్ ,పూజారి సురభి కృష్ణమూర్తి,విశ్వనాథం,పరిపూర్ణ చారి,మరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ప్రజాపాలన కాదు..రాష్ట్ర ప్రజల దోపిడీ పాలన

- కాంగ్రెస్ సర్కార్ పై తిరుగుబాటు మొదలైంది
- గోదావరి గోసతో కాంగ్రెస్ పతనం ఖాయం
- మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్



పెద్దపల్లి, మార్చి18(నినాదం న్యూస్): రాష్ట్రంలో ప్రజాపాలన కాదు..రాష్ట్ర ప్రజల దోపిడీ పాలన.. కొనసాగుతోందని, గోదావరి గోస మహాపాదయాత్రతో పాలక కాంగ్రెస్ ప్రభుత్వంలో వణుకు మొదలైందని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్, పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్ ఆరోపించారు. మహా పాదయాత్ర రెండవరోజు సందర్భంగా మంగళవారం బందంపల్లి స్వరూప గార్డెన్ నుండి కొనసాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అమలు సాధ్యంకాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఉత్తర తెలంగాణ సాగునీటి వరప్రదాయిని అయిన కాళేశ్వరం ప్రాజెక్టును ఎండబెట్టి రైతులను అరిగోస పెడుతోందని ఆరోపించారు.మహా పాదయాత్ర అన్నదాతల కష్టాలను, కన్నీళ్లను ప్రజలకు వివరించుకుంటూ ముందుకు సాగుతుందని చందర్ తెలిపారు. ఎండిపోయి నెర్రెలువారిన గోదావరి నదితో రైతన్నల కన్నీళ్లు, కష్టాలను చూసి చలించిన ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును కట్టి రైతుల కన్నీళ్లను తుడిచారని గుర్తు చేశారు.అయితే కేసీఆర్‌పై అక్కసుతో కాళేశ్వరం ప్రాజెక్టుపై అపవాదులు వేస్తూ, ప్రపంచం ముందు దోషిగా నిలబెట్టాలని చూసే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. కాళేశ్వరమంటే మూడు భ్యారేజ్‌లు, 15 రిజర్వాయర్లు, 19సబ్ స్టేషన్లు, 21పంపు హౌజులు, 200 కిలోమీటర్ల సొరంగాలు, 1,530 కిలోమీటర్ల గ్రావిటీ కెనాళ్లు, 98 కిలోమీటర్ల ప్రెజర్ మెంట్స్, 141 టీఎంసీల కెపాసిటీ గల 530 మీటర్ల ఎత్తుకు ఎత్తిపోయడం, 240 టీఎంసీల ఉపయోగంతో కాళేశ్వరం ప్రాజెక్టును గొప్పగా నిర్మించారని చందర్ వివరించారు. కాళేశ్వరం ఎండబెట్టడం వల్లే తెలంగాణలో రైతులు పంట పొలాలు ఎండుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి రేవంతరెడ్డికి పాలన చేతకాకనే తమ పార్టీపై విమర్శలు చేస్తున్నారని చందర్ ఆరోపించారు. కాంగ్రెస్ సర్కార్ పై ప్రజలు తిరుగుబాటు చేస్తున్నారని, ప్రజల చేతిలో కాంగ్రెస్ ఓటమి ఖాయమని జోస్యం చెప్పారు.కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ కుట్రలు, ఎడారిగా మారిన విధానాన్ని ప్రజలకు వివరించే విధంగా 180 కిలోమీటర్ల యాత్ర సాగుతుందన్నారు. గోదావరి నుండి ఎర్రబెల్లి వరకు ఈనెల 22వరకు కొనసాగే పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్న ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. పెద్దపల్లి బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్, నాయకులు గంట రాములు, రఘువీర్ సింగ్, బొడ్డు రవీందర్, పెంట రాజేష్, దాసరి ఉష, బొడ్డుపల్లి శ్రీనివాస్, శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ నూనెటి సంపత్, నాయకులు తానిపర్తి మోహన్రావు, సలేంద్ర రాములు మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు పూదరి చంద్రశేఖర్, లైసెట్టి బిక్షపతి, ఖదీర్ ఖాన్, కనుకుర్తి కార్తీక్ నాయకులు కొంతం సురేష్, వైద శ్రీనివాస్, పల్లె మధు, బొంకూరి అఖిల్, ముత్యం లక్ష్మణ్ గౌడ్ నాయకులు పందిళ్ళ లక్ష్మణ్,ఫహీమ్,వాహిద్గా జుల అరుణ్,బాలసాని నరేష్ గౌడ్,ప్రేమ్ కుమార్,ఆకుల శ్రీనివాస్, వేణుగోపాలరావు,లవన్ కుమార్, తీగల సదయ్య,పాక్స్ డైరెక్టర్లు మెట్టు సమ్మయ్య కూడా గౌడ్,మేకల కుమార్‌యాదవ్, పాల్గొన్నారు.

## గోదారి గోసకు కారణం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- కాలం తెచ్చిన కరువు కాదు కాంగ్రెస్ తెచ్చిన కరవు
- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్



గోదావరిఖని మార్చి 17 (నినాదం న్యూస్) : వృధాగా సముద్రంలో కలుస్తున్న గోదావరి జలాలను ఒడిసి పట్టి తెలంగాణ బీళ్లకు మళ్లించిన అపర భగీరథుడు కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును కడితే కడుపు మంటతో మేడిగడ్డ పేరుతో కాళేశ్వరాన్ని ఎండబెట్టి గోదావరి కన్నీటి గోసకు కారణం కాంగ్రెస్ ప్రభుత్వమని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. కాంగ్రెస్ దుర్మార్గాలను ఎండగట్టేందుకోసం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ చేపట్టిన 'గోదావరి తల్లి కన్నీటి గోస' మహాపాదయాత్ర ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... గోదావరి తల్లి కన్నీటి గోసను వివరిస్తూ, కాళేశ్వరం ప్రాజెక్టు విశిష్టత, కాంగ్రెస్ సర్కారు నిర్లక్ష్య వైఖరిని ఎండగడుతూ ఈ నెల 22వరకు ఉద్యమాల పురిటి గడ్డ నుంచి గోదావరిఖని నుంచి ఎర్రవెల్లికి 180కిలో మీటర్ల మహా పాదయాత్ర కొనసాగనుందని తెలిపారు. రామగుండంలో అగ్గి రాచుకుంటుందని, ఈ ఉద్యమం రాష్ట్రవ్యాప్తంగా సాగుతుందన్నారు.ఈ మహా పాదయాత్ర అన్నదాతల కష్టాలను, కన్నీళ్లను ప్రజలకు వివరించుకుంటూ ముందుకు సాగుతుందన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఎండిన గోదావరితో రైతన్నల కన్నీళు ,, కష్టాలను చూసి చలించిపోయిన కేసీఆర్, కాళేశ్వరం ప్రాజెక్టులో కన్నీళ్లను తుడిస్తే.. అలవి కాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్‌పై అక్కసుతో కాళేశ్వరం కూలిందని నెపం మోపి నీటిని దిగువకు వదిలి తెలంగాణను ఎండబెట్టిందని విమర్శించారు. కాళేశ్వరం అంటే ఏదో ఒక చిన్న ఆనకట్ట కాదని, కాళేశ్వరం ప్రాజెక్టు అంటే మూడు బరాజ్‌లు, 15రిజర్వాయర్లు, 19సబ్ స్టేషన్లు, 21పంపు హౌస్లు, 200 కిలో మీటర్ల సొరంగాలు, 1530కిలో మీటర్ల గ్రావిటీ కెనాళ్లు, 98కిలో మీటర్ల ప్రెజర్ మెంట్స్??, 141టీఎంసీల కెపాసిటీ ఉన్న 530మీటర్ల ఎత్తుకు ఎత్తిపోయడం, 240టీఎంసీల ఉపయోగంతో కాళేశ్వరం ప్రాజెక్టును గొప్పగా నిర్మించారని అన్నారు. కాళేశ్వరం ఎండబెట్టడం వల్లే తెలంగాణలో రైతన్నల పంట పొలాలు ఎండుతున్నాయని ప్రజలకు వివరించే విధంగా ఈ 180కిలో మీటర్ల యాత్ర సాగుతుందన్నారు.పాదయాత్ర కు రూపకల్పన చేసిన రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, తెలంగాణ ఉద్యమకారుడు బొడ్డు రవీందర్ లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు




8ఇంక్లైన్ కాలనీ, మార్చి 18, నినాదం న్యూస్.: ఆర్జీ2 ఏరియాలోని ఎస్సీఓఏ క్లబ్ నందు ఆర్జీ 1,2,3 మరియు ఏఎల్పీ నాలుగు ఏరియాల లేడీస్ క్లబ్ ల ఆద్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా సంస్థ డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి. సూర్యనారాయణ సతీమణి మాలతీ సూర్యనారాయణ మరియు డైరెక్టర్ ప్రాజెక్ట్స్ ప్లానింగ్ మరియు పా. కె.వెంకటేశ్వర్లు సతీమణి విజయలక్ష్మి వెంకటేశ్వర్లు హాజరైనారు. గౌరవ అతిధులుగా వనజా వెంకటయ్య , అనిత లలిత్ కుమార్, అలివేణి సుధాకర రావ్ , లక్ష్మి నాగేశ్వర రావ్, లలితా గుప్తా, వాణి శ్రీనివాస్ రెడ్డి హాజరై మాట్లాడారు.ఈ సంధర్భంగా నాలుగు ఏరియాల లేడీస్ క్లబ్ ల సభ్యులు మాలతీ సూర్యనారాయణని మరియు విజయలక్ష్మి వెంకటేశ్వర్లు ని ఘనంగా సన్మానించారు. సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ ఎన్నో విజయాలను సాధిస్తున్నారని, సింగరేణి సంస్థలో ఉద్యోగుల భార్యలుగా మన పాత్ర ఎంతో కీలకమైనదని విజయలక్ష్మి వెంకటేశ్వర్లు అన్నారు. మహిళలు అన్నీ రంగాలల్లో రాణిస్తు ముందుకు వెళ్లుతున్నారని తల్లిగా, చెల్లిగా, భార్యగా, స్నేహితురాలిగా, కష్టాల సమయంలో ఆత్మీయ నేస్తంగా, ఉద్యోగ, వ్యాపారాలలో తమకు తామే సాటిగా దూసుకుపోతున్న మహిళ యొక్క గొప్పతనం ఎంత చెప్పినా తక్కువే. అటువంటి మహిళల గొప్పతనాన్ని చెప్పుకోవటానికి మహిళా దినోత్సవం ఒక వేదిక అని శ్రీమతి మాలతీ సూర్యనారాయణ గారు అన్నారు. జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన కార్యక్రమము అతిథుల ప్రసంగాలతో, అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా నిర్వహించిన మహిళలచే సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఇంకా ఈ కార్యక్రమములో ఆర్జీ 1,2,3 మరియు ఏఎల్పీ నాలుగు ఏరియాల లేడీస్ క్లబ్ ల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయుని ఆదర్శంగా హిందూ సంఘటన జరపాలి



పెద్దపల్లి,మార్చి18(నినాదం న్యూస్) : ఆంజనేయుని అపార శక్తిని ఆదర్శంగా తీసుకొని బజరంగి పేరుతో హిందూధర్మ రక్షణ కొరకు బజరంగదళ్ కొనసాగుతోందని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ స్వరూప్ కిరణ్ గౌడ్,జిల్లా కార్యదర్శి నాగులమల్యాల సత్యం అన్నారు. హనుమాన్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 1న జిల్లాకేంద్రంలో నిర్వహించబోయే హనుమాన్ విజయయాత్ర కార్యక్రమ ఏర్పాట్లలో భాగంగా ముఖ్యకార్యకర్తల సమావేశం,గోడప్రతులను మంగళవారం విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, సనాతన హిందూధర్మం తిరిగి పునర్వైభవ స్థితిని పొందడంలో భాగంగా విశ్వవ్యాప్తంగా వేగంగా విస్తరిస్తోందన్నారు.ఇతర దేశాల్లో హిందువుల వేడుకలు ఘనంగా జరగడం,కుంబమేళాలో అనేక దేశాలకు చెందిన ప్రముఖులు పుణ్యస్నానాలు ఆచరించడం ఇందులో భాగమేనన్నారు.అనేక యేళ్ళుగా ప్రాణాలకు తెగించి విశ్వహిందూ పరిషత్,బజరంగదళ్ వంటి సంస్థల్లో పనిచేస్తున్న యువకుల త్యాగఫలితమే నేటి సనాతనధర్మమని అభిప్రాయం వ్యక్తం చేశారు. హనుమాన్ విజయయాత్రలో భాగంగా పెద్దపల్లి పట్టణాన్ని కాషాయమయం చేసేలా హిందువులు శోభయాత్రలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నగర కార్యదర్శి కొట్టె మహేందర్,బజరంగదళ్ జిల్లా కన్వీనర్ సంపత్ యాదవ్,బజరంగదళ్ పెద్దపల్లి నగర కన్వీనర్ బోలవేన మణిదీప్ యాదవ్,వేల్పుల రమేష్,సత్సంగ ప్రముఖ్ బొమ్మకంటి రవికుమార్,పెరిక శ్రీను,పొలం మహేష్,రైతు రాకేష్, గాండ్ల అభిరామ్,గుమ్మడి వంశీ, అఖిల్,గుమ్మడి సిద్ధు,సాయి తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం



ధర్మారం మార్చి 18 (నినాదం న్యూస్): లయన్స్ క్లబ్ ఆఫ్ దొంగతుర్తి అధ్యక్షులు లయన్ దాడి సదయ్య ఆధ్వర్యంలో రేకుర్తి కంటి ఆసుపత్రి చైర్మన్ లయన్ కొండ వేణుమూర్తి నిర్వహణలో... వైస్ చైర్మన్ లయన్ చిదుర సురేష్ సహకారంతో .. రీజినల్ చైర్మన్ తన్నీరు రాజేందర్, పర్యవేక్షణలో ఈరోజు దొంగతుర్తి రైతు వేదికలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహిం చారు చారు. ఈ శిబిరానికి 70 మంది హాజరు కాగా 21 మంది కంటి ఆపరేషన్లకు ఎంపిక యారు.. వారిని రేకుర్తి కంటి ఆసుపత్రి బస్సులో ఆపరేషన్ల నిమిత్తం పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి లయన్ కాల్వ రమేష్, వైస్ ప్రెసిడెంట్ లయన్ ముత్యాల చంద్రశేఖర్, కోశాధికారి లయన్ ఆకుల తిరుపతి, ధర్మారం లయన్స్ క్లబ్ సభ్యులు లయన్ కొత్త మోహన్ తో పాటు దొంగతుర్తి లయన్స్ క్లబ్ సభ్యులు వేల్పుల చంద్రశేఖర్, సంకరి చిన్న ఓదెలు, ఆనుమండ్ల శ్రీనివాస్, టెక్నీషియన్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు మెరుగైన వైద్యం



మంచిర్యాల ప్రతినిధి, మార్చి 18(నినాదం న్యూస్): సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు సింగరేణి ఆసుపత్రులలో మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకుంటామని ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి భాజీ సైదా పేర్కొన్నారు. మంగళవారం శ్రీరాంపూర్ లోని ఆర్కే-8 డిస్పెన్సరీ పరిశీలించి ఉద్యోగుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిస్పెన్సరీలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ కొట్టే కిషన్ రావు, మీడియా ఇంచార్జ్ రాజ్ కుమార్, నాయకులు గణేష్, ప్రణయ్ పాల్గొన్నారు.

## ఘనంగా వార్షికోత్సవం




మంచిర్యాల ప్రతినిధి, మార్చి 18(నినాదం న్యూస్): మంచిర్యాల జిల్లా తీగల్ పహాడ్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీఈవో యాదయ్య పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి వార్షిక పరీక్షలో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలని పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి మంచి విజయాలు సాధించాలని పేర్కొన్నారు. విద్యార్థి దశ నుంచి లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు పలు సాంస్కృతిగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ రామన్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 24 నుంచి వాలీబాల్ టోర్నమెంట్

ప్రతినిధి,మార్చి18(నినాదం న్యూస్): కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ను ఈ నెల 24 నుండి మూడు రోజుల పాటు కౌటాల పోలీస్ స్టేషన్ వేదిక గా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఐపిఎస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు తమ తమ గ్రామాల నుండి ఒక్క టీం ని ఏర్పరచుకొని, టీం కి సంబంధించిన వివరాలను ఈ నెల 22 శనివారం లోపు , 84669 43511 (కౌటాల పోలీస్ స్టేషన్ ) నెంబర్ కి కాల్ చేసి తెలపాలని అన్నారు. గెలుపొందిన మొదటి మూడు టీమ్స్ కి ప్రైజ్ మనీ, ప్రశంస పత్రాలు అందజేయనున్నట్లు ఎస్పీ తెలిపారు. కౌటాల పోలీస్ వేదికగామార్చి 24,25,26 లలో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఒక్క గ్రామం నుండి ఒక్క టీమ్ కి మాత్రమే అవకాశం ఉందని తెలిపారు.మార్చి 22 శనివారం లోపు టీమ్స్ లిస్ట్ వివరాలు 84669 43511 ( కౌటాల పోలీస్ స్టేషన్ ) నెంబర్ కి కాల్ చేసి తెలుపాలని ఆయన తెలిపారు.

## నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి



చౌటుప్పల్ మార్చి 18(నినాదం న్యూస్) చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో గత పది రోజుల క్రితం జరిగిన గ్రామంలో ఉన్న శ్రీ శనగల గుట్ట లక్ష్మీనం ´సింహస్వామి వారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా గ్రామంలో, శనగల గుట్ట వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు పెట్టిన ఫ్లెక్సీలను కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు రాత్రి సమయంలో చించి వేయడం జరిగింది. ఈ విషయాన్ని చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి కి దృష్టికి తీసుకెళ్లి విషయాన్ని తెలియజేసి ఫ్లెక్సీలు చించివేసిన గుర్తుతెలియని వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది .

# అచ్చీరాని వైద్యం.. కొత్తరోగానికి ప్రాణం

- తెలియనివ్యాధికి, అడ్డగోలు మాత్రలు
- అవసరపు మందులతో కొత్త సమస్యలు
- దోపిడే లక్ష్యంగా గ్రామీణ ప్రాంత వైద్యులు
- పలు ఫిర్యాధులు, మెడికల్ కౌన్సిల్ దాడులు



**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, మార్చి18 (నినాదం):** రోగుల ప్రాణ ప్రీతి నకిలీ వైద్యులకు వరమవుతోంది. అసలు రోగమేంటో తెలియకుండానే అడ్డగోలు గోళీలు రాయటం, అచ్చీరాని వైద్యం చేయటం వీరికి అలవాటుగా మారింది. మోతాదుకు మించి ఆంటీబయోటిక్స్, ఫ్లూయిడ్స్ వాడటం వల్ల కిడ్నీ, గుండె సంబంధిత అనారోగ్యసమస్యలకు దారితీస్తోంది. ఈ అనవరపు ట్యాబ్లెట్లు, స్కానింగులతో రోగులకు కొత్తరోగం, ఆర్థిక భారం పెరుగుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో ఈ పరిస్థితి మరీ ఎక్కువగా ఉంది. దూరభారం వల్ల పట్టణానికి వెళ్లి నాన్యమైన వైద్యం చేయించుకోలేక స్థానికులపై ఆధార పడితే కొత్త సమస్య కొనితెచ్చుకోవటమే కాకుండా జేబులు సైతం గుల్లవుతున్నాయి. తాజాగా మంచిర్యాల జిల్లా జన్నారం ప్రాంతంలో స్టేట్ మెడికల్ కౌన్సిల్ బృందం ప్రత్యేక దాడులు జరిపి కొందరి గుట్టురట్టు చేయటం ప్రాధాన్యత సంతరించుకుంది.త

### నాణ్యమైన వైద్యం అందేలా చూడటమే లక్ష్యం..

- డా.యెగ్గెన శ్రీనివాస్, టిజిఎస్ఎమ్ కౌన్సిల్ మెంబర్



తెలంగాణ వ్యాప్తంగా ప్రతి దవాఖానలో తనిఖీలు నిర్వహిస్తాం. ప్రజలకు అందించే వైద్యంలో నాణ్యత లోపిస్తే సహించేది లేదు.నాణ్యమైన వైద్యం అందరికి అందేలా చూడడమే లక్ష్యం గా తెలంగాణ మెడికల్ కౌన్సిల్ పనిచేస్తుంది. ధన దాహం తోఅమాయకుల ఆరోగ్యాలతో చెలగాటమాడేవారిపట్ల కఠినంగా ఉంటాం. పల్లె ప్రాంతాల్లో ఆసుపత్రులు పెడుతూ సరైన విద్యార్హత లేకున్నా స్థాయికి మించి వైద్యం చేస్తూ నకిలీ వైద్యులు లేని పోని రోగాలకు ప్రాణం పోస్తున్నారు.ఇలా చలామణి అయినా, వైద్యం లో నాణ్యత లోపించినా, టెస్టుల పేరు తో అధిక డబ్బులు వసూలు చేసినా కఠినమైన చర్యలు తీసుకుంటాం.

## టీజీఎంసీ దాడులు, పలువురిపై చర్యలు

తెలంగాణ మెడికల్ కౌన్సిల్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ టాస్క్ ఫోర్స్ బృందం సంయుక్తంగా ఇటీవల మంచిర్యాల జిల్లాలో ఆకస్మిక దాడులు నిర్వహించారు.ఇందులో భాగంగా మారు మూల ప్రాంతాలైన జన్నారం గ్రామంలోని పలు ఆసుపత్రులను తనిఖీచేసారు. ఈ క్రమంలో టాకిని శ్రీనివాస్ కు చెందిన ఎముకల ఆసుపత్రి , చేటుపల్లి సత్తన్నకు చెందిన మణికంఠ ఆసుపత్రులను పరిశీలించగా, రోగులకు మోతాదుకు మించి ఆంటిబయోటిక్, నొప్పి మందులు , ఐవీ ఫ్లూయిడ్స్ మొదలగు హై షెడ్యూల్ ఇస్తున్నట్లు తేల్చారు. పైన తెలిపిన వైద్యులు అవసరంలేని ఎక్స్ రేలు, ల్యాబ్ పరీక్షలు చేస్తూ, విరిగిన ఎముకలకు వచ్చీ రాని వైద్యం చేస్తూ రోగుల అంగవైకల్యానికి కారణం అవుతున్నారని తెలిపారు.వీరి బారిన పడి ప్రజలు మోసపోవద్దని అనారోగ్య సమస్యలు ఉంటే దగ్గరలోని ప్రభుత్వ వైద్యశాలకు వెళ్ళాలని సూచించారు.

# టీబీ వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలి

- వ్యాధిగ్రస్తులు క్రమం తప్పకుండా మందులు వాడాలి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




**కరీంనగర్, మార్చి 18(నినాదం న్యూస్) :** టీబీ వ్యాధి పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని, అనుమానం ఉన్న వారంతా టీవీ పరీక్ష చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.జాతీయ టీబీ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మెట్రోసెమ్ సంస్థ ఆధ్వర్యంలో టీవీ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్ల పంపిణీ కార్యక్రమం మొహతాజ్ ఖానాలోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి టీబీ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రాథమిక దశలోనే టీబీని గుర్తించి మందులు వాడితే సులభంగా నయమవుతుందని అన్నారు. అన్ని ప్రభుత్వాసుపత్రిలోనూ టీబీ పరీక్ష అందుబాటులో ఉందని తెలిపారు. రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్న వారికి టీబీ తొందరగా వ్యాపిస్తుందని, అందువల్ల సమతుల పోషకాహారం తీసుకోవాలని సూచించారు. టీబీ వ్యాధి పరీక్షలకు ప్రైవేట్ ఆసుపత్రిలో రూ. 15 వేల వరకు ఖర్చు అవుతుందని, ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ పరీక్ష ఉచితంగా చేయడంతో పాటు మందులు అందిస్తారని తెలిపారు. ప్రభుత్వం తరఫున ప్రతి నెలా టీబీ వ్యాధిగ్రస్తులకు అందిస్తున్న రూ.1000 పోషకాహారానికి వినియోగించు కోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, టీబి ప్రోగ్రామ్ ఆఫీసర్ రవీందర్, ఇమినైజేషన్ ఆఫీసర్ సాజిద, పాల్గొన్నారు.

# పోతిరెడ్డిపల్లి జడ్పీహెచ్ఎస్ స్కూల్ విద్యార్థిని ప్రశంసించిన కలెక్టర్



**జమ్మికుంట, మార్చి 18 (నినాదం న్యూస్) :** అంతర్జాతీయ పిచ్చుకల దినోత్సవం (మార్చ్ 20) సందర్భంగా జీవ వైవిధ్యంలో భాగంగా పిచ్చుకల సంరక్షణ కోసం విద్యార్థులకు చిత్రలేఖనం పిచ్చుక గూడు నిర్మాణం వివిధ అంశాలలో సృజనాత్మక పోటీలు జిల్లా కేంద్రంలో నిర్వహించారు.. ఈ సందర్భంగా వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న.. విద్యార్థి దుర్గం ప్రహర్ష తన సైన్స్ ఉపాధ్యాయులు నాత రాజేష్ మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమంలో.. పాల్గొన్నారు.. నెస్ట్ మేకింగ్ లో విద్యార్థి ప్రతిభను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి ఆర్ నివేదిత ఉపాధ్యాయులు విద్యార్థి దుర్గం ప్రహర్ష ను అభినందించారు..


NINADAM CINEMA

## మహేష్‌బాబు సినిమాలో ప్రియాంకచోప్రా క్యారెక్టర్ లీక్..?

దర్శకధీరుడు రాజమౌళి, మహేష్ బాబు కాంబోలో ప్రస్తుతం ఎస్‌-ఎస్ఎంబీ29 అనే చిత్రం స్లో అండ్ స్టడీగా చిత్రీకరణ జరుపుకుంటుంది. ఒడిశాలో ఈ మూవీ షూటింగ్ జరుపుకుంటున్నట్టు తెలుస్తుండగా, అక్కడ షూట్ ప్రారంభించిన మొదటి రోజే ఓ వీడియో లీక్ అయింది. జక్కన్న తీసిన సీన్స్ అన్ని లీక్ కావడంతో ఆయన షూటింగ్‌లో ఇప్పుడు చాలా స్ట్రిక్ట్ యాక్షన్ అమలు చేస్తున్నట్టు తెలుస్తుంది. అయితే తాజాగా ఈ చిత్రానికి సంబంధించి ఓ వార్త నెట్టింట హల్‌చల్ చేస్తుంది. ఇందులో ప్రియాంక చోప్రా ముఖ్య పాత్ర పోషిస్తుండగా, ఆమెని నెగెటివ్‌గా జక్కన్న చూపించబోతున్నట్టు సమాచారం. ఇక ఈ సినిమాలో హీరోయిన్ ఎవరనేది ఇంకా అధికారిక ప్రకటన రాని నేపథ్యంలో ఇప్పుడు ఈ వార్త సోషల్ మీడియాని షేక్ చేస్తుంది. రాజమౌళి సినిమా అంటే ట్విస్ట్‌లు మామూలుగా ఉండవు. ఏది చేసిన కూడా అది సంచలనమే అవుతుంది. ప్రస్తుతం నెట్టింట చక్కర్లు కొడుతున్న ఈ వార్తలలో నిజమెంత ఉందనేది తెలియాల్సి ఉంది. ఇక రాజమౌళి తన సినిమా షూటింగ్ జరుగుతున్నప్పుడు కేవలం నటన, టెక్నికల్ అంశాల్లోనే కాకుండా సెట్ లో క్రమశిక్షణ పర్యావరణంపై కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారనే విషయం మనకు తెలిసిందే. ఇది మరో సారి వెల్లడైంది. మహేష్ తో షూటింగ్ చేస్తున్న ఆ లోకేషన్ లో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేదించారు. కఠిన నిబంధనలతో షూటింగ్ ఈ మూవీ సెట్ లో రాజమౌళి అమలు చేస్తున్నట్లు తెలుస్తుంది. హీరో మహేష్ బాబుకు ఇద్దరూ ప్రియాంక చోప్రా కు ఇద్దరు అసిస్టెంట్లకు మాత్రమే లొకేషన్లో పర్మిషన్ ఇవ్వగ మిగతా ఆర్టిస్టులకు ఒక్కొక్కరికి ఒక అసిస్టెంట్ మాత్రమే అనుమతిచ్చారట జక్కన్న. నిజానికి ప్రియాంక చోప్రా కు మేకప్ మరియు వ్యక్తిగత సహాయకులగా దాదాపు 13 మంది ఉంటారు కానీ ఈ సెట్లో కేవలం ఇద్దరికీ మాత్రమే అనుమతి ఇవ్వడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ ఒడిశా లోని కోరాపూట్ జిల్లాలో జరుగుతుంది.



### అత్యధికంగా పన్ను చెల్లించిన బిగ్‌బీ



బాలీవుడ్ స్టార్ అమితాబ్ బచ్చన్ కొత్త రికార్డు క్రియేట్ చేశాడు. అత్యధిక పన్ను చెల్లిస్తున్న సెలబ్రిటీగా చరిత్రకెక్కాడు. 2024-2025 సంవత్సరానికి బిగ్ బీ అమితాబ్.. సుమారు 120 కోట్ల ఆదాయ పన్ను చెల్లించారు. పన్ను చెల్లింపుల్లో ఆయన షారూక్ ఖాన్, విజయ్‌లను దాటేశారు. గత ఏడాది షారూక్ ఖాన్ 92 కోట్ల ట్యాక్స్ చెల్లించారు. అయితే ఇప్పుడు ఆ రికార్డును బాలీవుడ్ నటుడు అమితాబ్ చెరిపేశారు. 82 ఏళ్ల ఆ స్టార్ నటుడు 2024-25 సంవత్సరానికి 120 కోట్ల పన్ను కట్టారు. కల్కి 2898 ఏడీ, వెట్టియాన్ చిత్రాల్లో అమితాబ్ నటనపై ప్రశంసలు కురిశాయి. బ్రాండ్ ఎండోర్స్‌మెంట్లతోనూ బిగ్ బీ ఆర్జన రెట్టింపు అయ్యింది. కౌన్ బనేగా కరోడ్‌పతి సీజన్ 16 ద్వారా కూడా ఆయన ఆదాయం పెరిగింది. రియల్ ఎస్టేట్ వ్యాపారం ద్వార కూడా అమితాబ్ తన ఆదాయాన్ని పెంచుకున్నది. చిత్రాలు, టాప్ బ్రాండ్లకు ప్రమోటర్‌గా అమితాబ్ అత్యధిక స్థాయిలో ఆర్జిస్తున్నారు. అయితే 2024-25 సంవత్సరానికి ఆయన సుమారు 350 కోట్లు ఆర్జించినట్లు రికార్డులు చెబుతున్నాయి. ఫిల్మ్ ఇండస్ట్రీకి చెందిన వ్యక్తుల్లో అత్యధికంగా ఆర్జిస్తున్న ఆర్టిస్టుగా అమితాబ్ నిలిచారు. పన్ను చెల్లింపుల్లో దేశ ప్రజలకు అమితాబ్ రోల్‌మోడల్‌గా ఉంటాడని ఓ వ్యక్తి తెలిపారు. సెక్షన్ 84, కల్కి 2898 ఏడీ సీక్వెల్‌లో కూడా అమితాబ్ నటిస్తున్నాడు.

## విష్ణుప్రియ, టేస్టీతేజకు నోటీసులు

బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో పంజాగుట్ట పోలీసులు విచారణను వేగవంతం చేశారు. యువత జీవితాలతో చెలగాటం ఆడుతున్న బెట్టింగ్ యాప్స్‌ని ప్రమోటు చేస్తున్న టీవీ నటులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు సహా మంది పోలీసులు సోమవారం కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో పోలీసులు యాంకర్, బిగ్‌బాస్ ఫేమ్ విష్ణుప్రియ, యూట్యూబర్, కమెడియన్ టేస్టీ తేజకు పోలీసులు నోటీసులు జారీ చేశారు. మంగళవారం సాయంత్రం 4 గంటలకు విచారణకు రావాలని నోటీసుల్లో ఆదేశించారు. విచారణ తర్వాత మరికొందరికి సైతం విచారణకు రావాలని నోటీసులు ఇచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. ఇప్పటికే బెట్టింగ్ యాప్స్‌ని ప్రమోట్ చేసిన ఇతర వ్యక్తులపై సైతం పోలీసులు ప్రత్యేకంగా దృష్టి సారించారు. బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేసిన ఇన్‌ఫ్లుయెన్సర్లు, యూట్యూబర్స్, టీవీ నటుల్లో పలువురిపై కేసులు నమోదైన విషయం తెలిసిందే. యాంకర్లు విష్ణుప్రియ, శ్యామల, హర్షసాయి, ఇమ్రాన్ ఖాన్, టేస్టీ తేజ, కిరణ్ గౌడ్, రీతూ చౌదరి, సుప్రీత, సుధీర్, అజయ్, సన్నీ యాదవ్ పలువురిపై పలు సెక్షన్లతో పాటు యాక్టుల కింద కేసులు నమోదు చేశారు. ఇప్పటికే సేకరించిన యాప్స్ లింక్స్ ఆధారంగా పోలీసులు నోటీసులు జారీ చేస్తున్నట్లు సమాచారం.



## వరుస సినిమాలతో స్పీడ్‌పెంచిన రితికాసింగ్




చిన్నప్పటి నుంచి కిక్ బాక్సింగ్ లో శిక్షణ తీసుకున్న రితికా సింగ్ బాక్సింగ్ నేపథ్య కథతో తీసిన 'సాలా ఖదూస్' మూవీతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. ఈ మూవీ బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఇదే సినిమా తమిళంలో ఇరుడి సుట్రు పేరుతో రీమేక్ అయ్యింది. ఇది కూడా మంచి విజయం సాధించింది. విక్టరీ వెంకటేశ్ నటించిన గురు సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది హీరోయిన్ రితికా సింగ్. ఈ మూవీ తర్వాత అంతగా ఆఫర్స్ రాలేదు.. తెలుగులో పెద్దగా కనిపించక పోయినా తమిళ్ లో సినిమాలు చేస్తుంది. చిన్నప్పటి నుంచి కిక్ బాక్సింగ్ లో శిక్షణ తీసుకున్న రితికా సింగ్ బాక్సింగ్ నేపథ్య కథతో తీసిన 'సాలా ఖదూస్' మూవీతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. ఈ మూవీ బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఇదే సినిమా తమిళంలో ఇరుడి సుట్రు పేరుతో రీమేక్ అయ్యింది. ఇది కూడా మంచి విజయం సాధించింది. ఇప్పుడు తెలుగుతోపాటు తమిళం, మలయాళం చిత్రాల్లో నటిస్తూ తనకంటూ ఓ గుర్తింపు సంపాదించుకుం టుంది. గురు సినిమా తర్వాత తర్వాత విజయ్ సేతుపతితో కలిసి ఆండవన్ కట్టలై, అలాగే రాఘవ లారెన్స్ సరసన శివలింగ సినిమాల్లో నటించింది రితిక. ఈ రెండు చిత్రాలు కూడా హిట్ గా నిలిచాయి. గురు తర్వాత నేరుగా మరే తెలుగు సినిమాలోనూ నటించలేదు రితిక. కేవలం నీవెవ్వరో అనే సినిమాలో కనిపించింది. ఇక ఈ ముద్దుగుమ్మ చివరిగా రజనీకాంత్ వెట్టయాన్ సినిమాలో నటించింది. వెట్టయాన్ చిత్రంలో కీలకపాత్ర పోషించింది. ఇందులో పవర్ ఫుల్ పోలీసాఫీసర్ గా ఆకట్టుకుందీ అందాల తార. సినిమాల సంగతి పక్కన పెడితే.. రితిక సోషల్ మీడియలో ఫుల్ యాక్టివ్ గా ఉంటుంది. ఈ ముద్దుగుమ్మ చేసే వర్కౌట్లకు అభిమానులు, నెటిజన్లు ఆశ్చర్యపోతుంటారు. అలాగే కొన్ని క్రేజీ ఫోటోలను కూడా సోషల్ మీడియాలో పంచుకుంటూ ఉంటుంది ఈ వయ్యారి భామ. తాజాగా రితిక షేర్ చేసిన ఫోటోలు నెట్టింట వైరల్ గా మారాయి.

## కోర్టు మూవీలో అందరినీ ఆకట్టుకున్న ముద్దుగుమ్మ శ్రీదేవి



కోర్టు మూవీలో జాబిలి పాత్రలో తన నటనతో అందరినీ మాయ చేస్తున్న ముద్దుగుమ్మ శ్రీదేవి. ఈ అమ్మడుగు గురించి ఎంత చెప్పినా తక్కువే. తళుక్కుమనే అందం ఈ బ్యూటీ సొంతం. కోర్టు మూవీ రిలీజైన తర్వాత ఈ బ్యూటీ గురించి నెటిజన్స్ తెగ వెతికేస్తున్నారు. ఈ క్రమంలోనే ఈ బ్యూటీ కొన్ని ఫొటోస్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. అందాల ముద్దుగుమ్మ శ్రీదేవి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. నాని నిర్మాతగా ప్రియదర్శి ప్రధాన పాత్రలో తెరకెక్కిన కోర్టు మూవీతో మంచి ఫేమ్ సంపాదించుకుంది. ఇందులో పేదింటి అమ్మాయిగా శ్రీదేవి జాబిలి పాత్రలో నటించి తన పాత్రకు ప్రాణం పోసిందనే చెప్పాలి. దీంతో శ్రీదేవి నటనకు ప్రతి ఒక్కరూ ఫిదా అయితుండటంతో చాలా మంది ఎవరు ఈ బ్యూటీ అంటూ నెట్టింట తెగ సెర్చ్ చేస్తున్నారు. అయితే కోర్టు మూవీలో జాబిల్లి పాత్రలో మెరిసిన చిన్నది ఏపీలోని కాకినాడకు చెందిన తెలుగు అమ్మాయినే ఈ ముద్దుగుమ్మనంట. దీంతో ఈ బ్యూటీ గురించి నెట్టింట్లో తెగ సెర్చ్ చేయగా జాబిలి పాత ఫొటోలు తెగ వైరల్ అవుతున్నాయి. దీంతో బ్యూటీ అందానికి ప్రతి ఒక్కరూ ఫ్యాన్ అయిపోతున్నారు. ఈ మూవీతోనే ఈ చిన్నది కుర్రకారు క్రష్ అయ్యిపోయింది. శ్రీదేవి పాత ఫొటోస్ చూసిన నెటిజన్స్ తన అందానికి మంత్ర ముగ్ధులు అవుతున్నారు. ఈ అమ్మడు తప్పకుండా స్టార్ హీరోయిన్ అవ్వడం కావడం పక్కా అంటూ కామెంట్స్ చేస్తున్నారు. మరి ఇంకెందుకు ఆలస్యం కోర్టు మూవీలో జాబిలిగా కుర్రకారు మనసు దోచేసిన ఈ ముద్దుగుమ్మ ఫొటోలపై మీరు కూడా ఓ లుక్ వేయండి.

## షారుఖ్‌ఖాన్‌తో సుకుమార్ సినిమా



పుష్ప ది రూల్ సినిమాతో నేషన్ వైడ్ బ్లాక్ బస్టర్ అందుకున్నాడు దర్శకుడు సుకుమార్. అయితే ఈ ప్రాజెక్ట్ అనంతరం సుకుమార్ ఎవరితో సినిమా చేయబోతున్నాడా అని మూవీ లవర్స్ ఆసక్తికరంగా ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. టాలీవుడ్ సినీ వర్గాల ప్రకారం సుకుమార్ తన నెక్ట్స్ ప్రాజెక్ట్ రామ్ చరణ్‌తో '17' చేస్తాడని అంటుండగా.. మరోవైపు 'పుష్ప 3' కథ రాసే పనిలో ఉన్నడని టాక్ వినిపిస్తుంది. ఇదిలావుంటే.. ఈ రెండు కాకుండా మరో క్రేజీ పాన్ ఇండియా కాంబో తెరమీదకు వచ్చింది. బాలీవుడ్ సూపర్‌స్టార్ షారుఖ్ ఖాన్, దర్శకుడు సుకుమార్ కలిసి ఒక ప్రాజెక్ట్ చేయబోతున్నారని ప్రస్తుతం వార్తలు వైరల్ అవుతున్నాయి. వీరిద్దరు కలిసి ఒక పాన్ ఇండియా ప్రాజెక్ట్ కోసం చేతులు కలపబోతున్నట్లు సోషల్ మీడియాలో టాక్ వినిపిస్తుంది. ఒకవేళ ఇదే నిజమైతే సుకుమార్ పేరు బాలీవుడ్‌లో మారుమోగడం ఖాయం. రూరల్ విలేజ్ బ్యాక్‌డ్రాప్ కథతో ఈ సినిమా రాబోతుండగా.. భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను తెరకెక్కించబోతున్నట్లు తెలుస్తుంది. మరోవైపు ఈ సినిమాలో షారుఖ్ ఖాన్‌ను విలన్ పాత్రలో చూపించే ఆలోచనలో సుకుమార్ ఉన్నట్లు సమాచారం. కాగా ఈ ప్రాజెక్ట్‌పై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741